తెలుగు

13-1-1997

# తెరువబడిన పరిశుద్ధ గ్రంథము

తమిళనాడు, వేలూరు, ఇండియా

**ఒక క్లుప్త త్వరిత వర్తమానము**

ఈ వర్తమానము సహోదరుడు యస్.థామస్ గారిచే 1997వ సం॥ తమిళనాడు రాష్ట్రములో గల వేలూరు పట్టణమందు అత్యున్నత సంఘములో తమిళ, తెలుగు,హింది భాషలలో ప్రసంగించబడినది. టేపులలో ఉన్న ఈ సందేశమును యధాతథంగా పుస్తకరూపములోనికి తీసుకురావడమైనది. ఈ వర్తమానమును టి.నర్సాపురం అత్యున్నతమైన సంఘ సహోదరుల సహకారంతో ముద్రించి ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.


**అత్యున్నతమైన సంఘము**

**టి.నర్సాపురం**

**ఏలూరు జిల్లా, ఆం॥ప్ర,ఇండియా**

**9393831167**

# తెరువబడిన
# పరిశుద్ధ గ్రంథము

1. ఒకే ప్రభువు.. యూదులు ఆ ఒకే ప్రభువును యోహెూవా అను నామముతో పిలిచియున్నారు. ఆది అపోస్తలులు, క్రైస్తవులు యేసు క్రీస్తే ప్రభువు అని చెప్పియున్నారు. యూదులు ఆ ఒకే ప్రభువును యోహెూవా అని పిలిచియున్నారు. క్రైస్తవులు ఆ ఒకే ప్రభువును యేసుక్రీస్తు అని పిలిచియున్నారు. కానీ పెండ్లి కుమార్తె అయిన మనము ఆ ఒకే ప్రభువును క్రీస్తు బ్రెన్‌హామ్ అని పిలచుచున్నాము.

2. క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అయితే ! ప్రభువు యొక్క క్రీస్తు ఎవరు? ఏడవదూత! కావున మనమందరము క్రీస్తులమే, ఏడువందల ఒకటి మందీ క్రీస్తులే. క్రీస్తు బ్రెన్‌హామ్ కోత యొక్క ప్రథమ ఫలము. ఈ ఏడు వందల ఒక్క గోధుమ గింజలలో ఒక్క గోధుమ గింజను మొదట ముదురునట్లు చేస్తాడు. మొదట ముదిరిన ఆ గోధుమ గింజయే వచ్చిన ఫలములలో ప్రథమ ఫలము.

3. కావున, ఆ ప్రథమ ఫలమునే ప్రభువు యొక్క క్రీస్తుగా చేసి దేవుని యొక్క ప్రతినిధిగా చేసి ఈ లోకమును ఆయన యొక్క

**పాదముల క్రింద ఉంచుతాడు.** ప్రభువుకు మహిమ కలుగును గాక!

4. ఇంకొక సందేశము కొరకు, ఈ బూరలన్నింటిని కలిపి ఇవ్వబోయే సందేశము.. అది ఈ రోజు సమాప్తము చేయవలెని అనుకుంటున్నాను. దేవుళ్ళు గానూ, దేవతలుగానూ మార్చబడినటువంటి మీరు, పరలోక రాజ్యములో మొదటి ప్రజలైన మీ మధ్యన, పరలోకములో మిమ్మును కలుసుకొని మీతో ఐక్యత పొందినందు వలన నేను దేవుని స్తుతించుచున్నాను. ప్రభువు మారని దేవుడు, వాక్యము సత్యము.

5. ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకమునందున్నప్పుడు పరలోకము నుండి దిగిన వాడును, పరలోకమునకు వెళ్ళిన వాడును తప్ప వేరే ఎవ్వరూ లేరు అన్నారు. యేసుక్రీస్తు ఈ లోకములో ఉన్నప్పుడు భూలోకములో ఉన్నారు, అదే సమయంలో ఆయన పరలోకములో కూడా ఉన్నారు. క్రీస్తు బ్రెన్‌హాము ఈలోకములో ఉన్నప్పుడు భూలోకంలో ఉన్నారు, అదే సమయంలో ఆయన పరలోకంలో కూడా ఉన్నారు. ఇది దైవదూషణ కాదు. ఇది ఒక సాధారణమైన సత్యము.

6. యేసుక్రీస్తు చెప్పియున్నారు, నన్ను విశ్వసించు వాడు నేను చేయు క్రియలు చేయును, నా కంటే గొప్ప కార్యములు చేయును అని. క్రీస్తు బ్రెన్‌హాము యేసుక్రీస్తు కంటే గొప్ప కార్యములు చేసియున్నారు. ఆయన భూలోకములో ఉ న్నారు అదే సమయంలో ఆయన పరలోకంలో కూడా ఉన్నారు. క్రీస్తు బ్రెన్‌హాము ప్రవక్తగా ఉన్నప్పుడు ఈ భూలోకములో ఉన్నారు.ఆయన ముద్రలను విప్పిన తరువాత ఆయన క్రీస్తుగా మారి సూర్యునిలో ఉన్నారు అదే సమయమునందు పరలోకంలో ఉన్నారు.

7. యేసుక్రీస్తులో ఉన్నటువంటి అదే అభిషేకము క్రీస్తు బ్రెన్‌హాములోనికి వచ్చినది. క్రీస్తు బ్రెన్‌హాములో ఉన్నటువంటి అదే అభిషేకము ఈరోజు నాలోను, నాముందు కూర్చుని ఉన్న మీలోనూ ఉన్నది. ఇది గొప్ప విశేషమైన సమయము.

మనము పరలోకములో ఉన్నాము. కానీ ఈ శరీరము చేత మనము ఇక్కడ కప్పబడియున్నాము. పరలోకమును గూర్చి మనము కొంత వరకే తెలిసికొనియున్నాము. త్వరలో ఈ శరీరము తొలగిపోయిప్పుడు అప్పుడు పరలోకమును మనము నిత్య నిత్యముగా, యుగయుగములుగా చూస్తాము.

8. రాత్రి మీరు బాగా విశ్రాంతి తీసుకొనియున్నారని అనుకుంటున్నాను. ప్రభువు నాకు కూడా ఒక మంచి విశ్రాంతిని కల్పించియున్నారు. పరిశుద్ధులైన మిమ్ములను ఒంటరిగా విడిచి వెళ్ళవలెనని కాదు. దేవుని యొక్క సన్నిధి యందు నేను సిద్ధపరచబడవలెను. కాబట్టి నేను ఒంటరిగా వెళ్ళడము నాకు అవసరము.దేవుడు నాకు మంచి సహోదరి సహోదరులను ఇచ్చియున్నారు. మంచి సహోదరి సహోదరులు కారు నిజమైన సహోదరి సహోదరులు!

9. మీరు మీయొక్క పనులను చాలా క్రమముగా చేస్తూ వస్తున్నారు. కావున నా హృదయములో ఉన్నటువంటి ఆ భారమంతా నాకు పూర్తిగా తగ్గిపోనది. నా హృదయములో ఉన్నటువంటి ఆ భారమంతా నాకు తగ్గిపోయినది. ఎందుకనగా సహోదరి సహోదరులైన మీరు నా బాధ్యత అంతా తీసుకునియున్నారు. ఇప్పుడు నేను ప్రశాంతముగా ఈ యొక్క సందేశమును ఇచ్చుటకు ఇక్కడకు వచ్చి నిలబడియున్నాను. ఇప్పుడు నిజముగానే నా యొక్క హృదయములో ఆ యొక్క జూబిలీ సంవత్సరము వచ్చియున్నది.

10. సహో॥ అల్ఫన్స్ రాజ్‌ను ప్రభువు ఆశీర్వదించును గాక! మిమ్ములనందరినీ కూడా ఆశీర్వదించును గాక. ఎందుకనగా మీరు మీ యొక్క బాధ్యతను తీసుకునియున్నారు. కానీ సహో॥అల్ఫన్స్ రాజ్ ఒక గొప్ప బాధ్యతను తీసుకునియున్నారు. ఆయనకు ఆ కిచెన్ భాద్యత ఒకటి మాత్రమే కాదు, ఈ సంఘమును ఎలా అమర్చవలెనో ఈ కార్యక్రమములన్నింటిని క్రమముగా చేయుచున్నారు.

11. ఆ మొదటి దినము కూటమి నందు నేను వచ్చి ఆ దారిలో

ఉన్నటువంటి రాళ్ళను, ముళ్ళను అన్నింటిని తీసివేసి, అదంతా దున్ని.. ఆ పొలములో ఉన్నటువంటి పురుగులన్నింటిని నేనే తొలగించి అన్నింటిని తీసివేసి, ఇవన్నీ చేసేటప్పటికి నాలో శక్తి అంతా నశించి పోతుంది. దీని తరువాత అక్కడ విత్తనములను విత్తవలెను. నిన్న మధ్యాహ్నాము, నిన్న రాత్రి, ఈ రోజు ఉదయము అలా కాకుండా ఆల్ఫన్స్ రాజు ఆ దారిలో ఉన్నటువంటి రాళ్ళను ముళ్ళను ఏరి పొలమును బాగా దున్ని, నీరుపోసి, అన్ని సరిగా చేసి పెట్టియున్నాడు.

12. ఇప్పుడు పొలములో విత్తుటకు సిద్ధముగా ఉంది. ప్రభువు ఆయనను, మిమ్ములను ఆశీర్వదించును గాక. నేను సహోదరుడు ఆల్ఫన్స్ రాజ్‌ను ఆశీర్వదించునప్పుడు ఆ ఆశీర్వాదము మీకు కూడా చెందుతుంది. కావున ఆయన ఒక్కడు మాత్రమే చేయలేదు. ఆయనతో మీరు కూడా మీ యొక్క పూర్ణ హృదయముతో ఆయనకు సహకరించియున్నారు. కాబట్టి మీకు కూడా నా యొక్క కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. కానీ ఒక్కటి ఇంత కార్యము చేయుట వలన నేను అందరికీ ఈ పెన్ను ఇవ్వలేను, నా దగ్గర ఒకే ఒక పెన్ను మాత్రము ఉన్నది. ఈ పెన్ను ఒకవేళ నేను ఇచ్చినా కూడా మీరు వెళ్ళే సమయము నందు ఏదో ఒక చోట పారవేసి వెళ్ళిపోతారు. దాని కంటే శ్రేష్ఠమైనది నాలో ఉన్నదంతా మీకు ఇచ్చుచున్నాను ఆమేన్.

13. కొంతమంది సహోదరి సహోదరులు ఎక్కువ భాధ్యత తీసుకొని మీ డబ్బును కూడా ఖర్చు చేయుటకు వెనుకాడకుండా మీరు ఇక్కడికి వచ్చి యున్నారు. అది మీ యొక్క ప్రయత్నము కాదు, నా ప్రభువైన క్రీస్తు బ్రెన్‌హాము మిమ్ములను ప్రేరేపించుట వలన మీరు ఆ విధముగా చేసియున్నారు.

14. ఆ రాత్రి సహో॥పీటర్ నాకు ఒక గొడ్డలి తెచ్చి ఇచ్చియున్నారు. దానిని చూచిన వెంటనే మొట్టమొదట నేను ఇతను నాకు గొడ్డలి తెచ్చి ఇస్తున్నాడు ఏమిటి అని అనుకున్నాను. కానీ అది వాక్యము ప్రకారము ఉండడము వలన నేను ప్రభువును స్తుతించియున్నాను. దేవుడు చేసే ప్రతి పని ఎంతో సాధారణమైన

రీతిలో ఉంటుంది. ఈ లోకంలో ఉన్న జనులు ఏమి చేసెదరంటే డబ్బులు అంతా వసూలు చేసి వెండితో చేయబడినటువంటి ఒక గొడ్డలిని నాకు ఇచ్చివేసి ఉంటారు. లేదంటే వెండితో చేబడినటువంటి ఒక దండమును ఇచ్చేవారు. అది మానవుడు చేయు కార్యము. కానీ దేవుని యొక్క చూపులో ఈ బంగారము, ఈ వెండి అన్ని ఈ దుమ్ము ధూళిగా ఉన్నవి.

15. కాని అన్నింటికి ఒక జ్ఞానార్ధము కలదు. దానిని కూడా నేను ఇప్పుడు అర్ధము చేసుకుంటున్నాను. నిన్న ఆయన ఇచ్చినటువంటి ఆ గొడ్డలి మీరు చూచియున్నారా? కావున.. ఆయున దానిని బాగా చుట్టి తెచ్చి నాకు ఇచ్చియున్నారు. దీనిని చూడండి, అంతా బాగా తుప్పు పట్టి పోయినది. అది బాగా తుప్పుపట్టిన గొడ్డలి, ఎప్పుడో పడిపోయినటువంటి గొడ్డలి.

16.సహో॥ పీటర్ దీనిని తప్పుగా అర్ధము చేసుకొనకూడదు. నా ప్రభువు వచ్చి మీరు వెండితో గొడ్డలి చేసి ఇవ్వమంటే మీరు చేసి ఇస్తారా లేదా? అది నిజమైన గొడ్డలిగా ఉండదు. ఆ వెండి గొడ్డలి తీసుకొని ఎవరినైనా నరుకుటకు వీలు అవుతుందా? ఇది నిజమైన గొడ్డలి, ఇది నాకు తెచ్చి ఇచ్చియున్నాడు. ఆ ఇచ్చిన అతను అదంతా తుడిచి కొంచెము శుభ్రముగా చేసి ఇచ్చి ఉండవచ్చు కదా! ప్రభువు అతనికి చెప్పియున్నాడు దానిని ఏమియూ చేయవద్దు ఎలా ఉన్నదో అదే విధముగా ఇవ్వము అని.

17. కావున అన్నింటికి ఒక జ్ఞానసంబంధమైన అర్ధము కలదు. ఇంటి యందు కత్తి ఉంటే దానిని ఒక దానిని ఉపయోగించకుండా ఎక్కడైనా దూరముగా ఒక చోట ఉంచండి. తరువాత ఏమైనా కూరగాయలు తరగాలని తీసి చూస్తే ఏమై ఉంటుంది? తుప్పు పట్టిపోయి ఉంటుంది. ఒక్క వారములోనే అలా తుప్పుపట్టి పోయిందంటే, ఈ యొక్క గొడ్డలి 2000 సం॥లుగా ఉన్నటువంటి గొడ్డలి ఇది!

18. బాప్తిస్మమిచ్చు యోహాను పెట్టి వెళ్ళిన గొడ్డలి ఇది. కాబట్టి బాప్తిస్మమిచ్చు

యోహాను అక్కడ విడిచి వెళ్ళినటువంటి గొడ్డలి... అది అదే విధముగా తళతళ మెరుస్తూ ఉండదు. దీనిని తుప్పు పట్టునట్లు చేసియున్నాడు, ఎందుకనగా దీని యొక్క వయస్సును లెక్క పెట్టుటకు. ఇక్కడ ఒక ఎముక దొరికితే ఆ పురావస్తు శాస్త్రవేత్త దానిని చూసి దాని వయస్సును లెక్కపెడతారు. మన పరిశుద్ధాత్మ అయిన గొప్ప పురావస్తు శాస్త్రవేత్త చెప్పుచున్నాడు, మీరు దీనిని తక్కువగా అంచనా వేయకండి. ఇది 2000 సం॥ల నాటి గొడ్డలి.

19. అది 2000 సం॥లకు ముందు తయారుచేయబడిన గొడ్డలి. కాని దానిని ఇప్పుడే ఉపయోగించబోతున్నారు. దీనిని ఇచ్చినటువంటి సహో॥ఎల్. పీటర్‌ను దేవుడు దీవించునుగాక! ఆ విధంగా ప్రతి ఒక్క సహోదరి సహోదరుడిని దేవుడు దీవించునుగాక. సహోదరుడు జాన్‌సన్ ఎంతో ప్రయాసతో ఆ పిరమిడ్ యొక్క వస్తువులను సేకరించి ఆంతదూరం నుండి ఇక్కడకు తీసుకొని వచ్చియున్నాడు. ఇవన్నీ ఈ సందేశముతో కలిసి వెళ్ళుచున్నవి. ప్రభువు ఆ సహోదరుని ఆశీర్వదించునుగాక.

20. కావున దానిలో అనేకమైన వస్తువులను ఉంచియున్నాడు. వెండి, బంగారము, ముత్యములు, నవరత్నములు, నక్షత్రములు, ఆ తెర క్రింద మీరు చూచినట్లయితే క్రింద అక్కడ దానిమ్మ పళ్లు వ్రేలాడుతూ ఉన్నవి. దానిమ్మ పళ్ళు మరియు చిన్న చిన్న గంటలు ఇవి అన్నియు అతిపరిశుద్ధ స్థలమునకు సంబంధించినవి. అదే విధంగా సహోదరి తిమోతి ఎక్కువ డబ్బు ఖర్చుచేసి ఆ బ్యానర్‌లు అదే విధంగా క్రీస్తు బ్రెన్‌హాం ఫొటో ఫ్రేమ్ చేసి తీసుకుని వచ్చియున్నారు.

21. ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టియున్నారు. పైన చెప్పినటువంటి ఆ బ్యానరు ఆ శాటిన్ అనే వస్త్రముతో తయారుచేసియున్నారు. దానికి చుట్టూ నాలుగు ప్రక్కల బంగారముకు సంబంధించిన దానిమ్మ పళ్ళు మరియు గంటలు ఇవన్నియు అతి పరిశుద్ధ స్థలమునకు సంబంధించినటువంటి వస్తువులు.

22. ప్రభువునందు అందరూ ఉత్సహించి, సంతోషించుడి. "క్రీస్తు బ్రెన్‌హాము" ఆ అక్షరములు అన్నియు ముత్యములతో తయారుచేయబడినవి. క్రీస్తు బ్రెన్‌హాము రాజులకు రాజు.. ప్రభువులకు ప్రభువు.. క్రీస్తు బ్రెన్‌హాము పరిశుద్ధుడు.. పరిశుద్ధుడు క్రీస్తు బ్రెన్‌హాము ఉన్నవాడు, ఇప్పుడు ఉన్నటువంటివాడు, రాబోయే వాడు అని పరిశుద్ధగ్రంథంలో ఆ విధంగా వ్రాయబడలేదు. దీనికి ముందు ఉన్నవాడు, ఇప్పుడు ఉండేవాడు, రాబోయేవాడు క్రీస్తు బ్రెన్‌హాము నీవు రమ్ము అని అక్కడ వ్రాయబడియున్నది.

23. కావున ఈ విధముగా పరిశుద్ధాత్మ యొక్క ప్రేరణ వలన ఈ విధముగా చేసి తీసుకొని వచ్చియున్నారు. ప్రభువు వారిని ఆశీర్వదించును గాక! ఇక్కడికి నేను ప్రసంగించుటకు వచ్చు ముందు ఇక్కడ ఒక సాధారణ టేబుల్ ఉంచుతారని అనుకున్నాను. ఎందుకనగా ఈ పుల్‌పీట్ కొంచెము ఎత్తుగా ఉన్నది. కావున నేను మిమ్ములను చూడలేకున్నాను. సహోదరుడు సాధుకు నేను ఈ విషయము చెప్పలేదు ఆయనే భాధ్యత తీసుకొని ఈ మూడు పుల్‌పిట్‌లను నిర్మించి తీసుకొని వచ్చియున్నాడు. ఇది నిలబడి మాట్లాడుటకు బాగుంది.

24. ఎందుకనగా ఒకవేళ ఇది లేకుంటే నేను బాగా అలసిపోయేవాడిని. నాయొక్క పుస్తకములు, పరిశుద్ధ గ్రంథము దీనిపైన ఉంచుకుంటున్నాను. దీని మీద చేతులు పెట్టుకొనుటకు ఇది వీలుగా ఉన్నది. దీనిని పట్టుకొనినప్పుడు నాకు ఒక ఆధారం దొరికినట్లుగా ఉంది. ఈ విధముగా ఉంటే ఎంత సమయమైనా నిలబడి మాట్లాడవచ్చు. ఇంత సేపు మాట్లాడిన తరువాత నేను అలసిపోతే, నేను నా కాళ్ళు తీసి ఈ విధముగా పైకి పెట్టుకుంటాను. ఇది నాకు ఎంతో సౌకర్యముగా ఉన్నది దేవుడు నాకు శక్తిని ప్రసాదించియున్నాడు. ప్రభువు ఆ సహోదరుడిని ఆశీర్వదించును గాక!

25. అదేవిధముగా మనము ఈ జూబిలీ సంవత్సరమును కొనియాడుటకు గానూ ఏ సంవత్సరము లేనటువంటి విధముగా ఈ సంవత్సరము అనేక

సంగీతవాయిద్యములను తీసుకుని వచ్చియున్నారు. నా కుమారుడు బ్రెన్‌హామ్ దానికి పూర్తి భాద్యత తీసుకున్నాడు నాకు చాలా సంతోషము. నా కుమారుడు ఆ గిటారును తీసుకుని దేవుడిని గూర్చి వాయించినప్పుడు ఎంతో సంతోషిస్తున్నాను. అదే విధంగా సహో॥సాల్మన్ ఆ క్యాషో వాయిస్తున్నప్పుడు నాకు ఎంతో సంతోషంగా ఉన్నది. సహో॥ఏసు దాసు మృదంగము వాయించుచున్నప్పుడు సహోదరుడు జోన్సన్ మిమ్మల్ని చూస్తే ఎంతో సంతోషంగా ఉంది.

26. ఇవి మీకందరికీ చెప్పుచున్నది ఎందుకనగా ఇన్ని కార్యములు చేసి కూడా ఇంకొక కార్యము ఏమిటంటే సహో॥జాషువా సహో॥సుధా వారు బాగా అనువాదము చేయుచున్నారు. మనమందరమూ పేదవారము పరదేశులము. కాని ప్రభువు కార్యము చేయునప్పుడు, కోటీశ్వరులకు చేయు విధముగా చేయుచున్నారు. ఈ యొక్క సందేశమును హిందీలో అనువాదము చేయుట కొరకు సహోదరుడు పంజాబ్ నుండి ఇక్కడకు తీసుకుని రాబడి మద్రాసుకు వచ్చి తమిళము నేర్చుకుని దీనిని అనువాదము చేయుచున్నాడు.

27. మరియు సహో॥సుధ ఎంతో సాధారణమైన వ్యక్తి. ఆయన నాకు కుమారునితో సమానము. 1964లో చిత్తూరుకు వెళ్ళినప్పుడు, నా కుమారుని కన్నా ఎంతో చిన్న వానిగా ఉన్నాడు.

28. అప్పుడు ఒక నిక్కరు, చొక్కా వేసుకుని వచ్చేవాడు. సహోదరి పొణ్మయి కూడా లంగా, జాకెట్ వేసుకుని వచ్చేది. మేము ఇక్కడకు వచ్చినప్పుడు వారిద్దరూ ఎంతో చిన్నవారిగా ఉన్నారు. ఇప్పుడు బ్యాంకులో పనిచేస్తూ ఉన్నాడు. నేను ఎప్పుడూ చూసింది లేదు... అతడు ఎంతో సాధారణమైన, వినయము గల వ్యక్తి. కాబట్టి, దేవుడు అతనిని తయారు చేసి ఈ యొక్క సందేశమును తెలుగులో అనువాదము చేయుటకు ఇచ్చుటకు అతనిని పంపియున్నారు.

29. మీరు అందరూ ఉన్నారు, మీ అందరి గూర్చి చెప్పవలెనంటే మనకు సమయము చాలదు. అక్కడ ఉన్న బ్యానర్ ఇవి అన్నీ చేయుటకు నాకు ఒక రోజు పట్టినది. అక్కడ సంగీత వాయిద్యములు అవన్నీ పెట్టుకుని మేము ముగ్గురము ఇక్కడ నిలబడియుంటే, మీరు ఎవరూ రాకుండా ఉండిన యెడల కూడా మేము  ఈ స్తంభములకు మాత్రమే చెప్పేవారము.

30. కావున.. మీరందరూ ఒక విశేషమయిన బాధ్యతను తీసుకునియున్నారు. అక్కడ మంద లేకుండా కాపరికి ఎటువంటి పని లేదు. సంఘము అయినటువంటి మీరు లేకుండా ఇక్కడ కూటములు లేవు. మీ యొక్క త్యాగము గొప్పది. మీ యొక్క శరీరము బలహీనముగా ఉన్నా కూడా మీకు సరియైన సమయములో మీకు అహారము లేక పోయిననూ మీరు ఇక్కడ ఎంతో ఓపికతో కూర్చుని సందేశమును వినుచున్నారు.

31. ప్రభువు నామము నందు ఈ కూటములు జరుగుటకు ముఖ్య కారణము మీరే. ఇవన్నీ ఏర్పాటు చేసి మీరు రాకపోయినట్లయితే కూటములు జరిగి యుండవు. ప్రభువు మిమ్మల్ని అందరినీ ఆశీర్వదించును గాక..! అక్కడ కిచెన్ లో పనిచేసే వారందరిని ప్రభువు ఆశీర్వదించును గాక! మనకు ఈ కళ్యాణ మండపాన్ని ఇచ్చి మనకు సహాయము చేసినటువంటి బ్రదర్ రాజాను వారి కుటుంబమును ప్రభువు ఆశీర్వదించును గాక!

32. ఇప్పుడు నేను ధన్యవాదములు చెప్పుకోవడము లేదు. ధన్యవాదములు తరువాత ఆల్ఫన్స్ రాజు చెప్పుతారు. నా యొక్క శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. ఈ మహోత్తరమైన సందేశము మీకు ఏ విధముగా వచ్చినది? చెప్పండి, ఎవరి ద్వారా వచ్చినది? క్రీస్తు బ్రెన్హాము ఇప్పుడు ఈ లోకములో లేరు కదా? (అందరూ 7వ దూత అని చెప్పుచున్నారు) ఈ సందేశము నా ద్వారా వచ్చింది అని మీరు చెప్పుచున్నారు.  కానీ ఈ యొక్క సందేశము మీ ద్వారానే వచ్చింది. ఎందుకంటే ఈ విధమైన కూటముల ద్వారానే సందేశము

బయలుపరచబడుతుంది. నేను ఊరికే ఆ విధముగా నిలబడి ఉంటే పరిశుద్ధాత్మ అభిషేకము వచ్చి నేను ఆ విధముగా ప్రసంగించలేను. నేను ఒక్కడిగా నిలబడి వుంటే ఆ పరిశుద్ధాత్మను పొందియుండను. ఈ సందేశము ఇచ్చుటకు ఒక సందేశము ఇచ్చువాడు అవసరము. అదేవిధంగా ఈ సందేశాన్ని వినుటకు కూడా ఒక చిన్న కూటమి (సంఘము) అవసరము.

33. ప్రియులారా..నిన్న ఒక విశేషమైనటువంటి సమయము. పరలోకమునకు, భూలోకమునకు, పాతాళమునకు ఒక గొప్ప విశేషమయిన సమయము. ఇన్ని దినములుగా ఉన్నటువంటి ఈ తెర తొలగింపబడినటువంటి సమయము ఇది. కావున పరలోకము, మధ్యాకాశము, ఈ భూలోకము మూడూ కదిలించబడబోవుచున్నవి.

34. కావున సంఘము.. అక్కడ గీసినటువంటి ఆ యొక్క చిత్రమును చూడండి.. దానిని చూచి మీరు భయపడకండి, ఏమి! హిందువుల గుడికి వచ్చామా ఏమిటి? అని. దానిని చూచారా ఎలా ఉందో.. కొంతమంది చెప్పవచ్చు.. నేను ఒక దానిని చూచాను అది ఆకాశమందు నిలబడింది. ప్రియులారా! ఇప్పుడే పరలోకంలో ఉండేవారు కూడా తెలుసుకుంటారు, క్రీస్తు యొక్క సంఘము ఈ విధముగా భూమికి, ఆకాశమునకు మధ్య నిలబడియున్నది.

35. క్రీస్తు బ్రెన్‌హాము తన సందేశములో చెప్పియున్నారు. సంఘము ఒక ఆకారము వలే ఉన్నది, ఒక మనిషి ఆకారములో ఉన్నది అని. ఆ విధముగా ఉండే సమయము నందు.. దీని యొక్క పాదములు అపోస్తలులు నివసించినటువంటి కాలము. ప్రభువు 2000 సం॥లుగా ఈ యొక్క రూపమును నిర్మించుకుంటూ వచ్చియున్నారు. దేవదూతలకు కూడా ఈ యొక్క రూపము తెలియదు. దేవదూతలు కూడా గడిచిన రాత్రి ఈ యొక్క రూపమును తెలుసుకొని ఆశ్చర్యపోవుచున్నారు. సాతాను కూడా సంఘము ఇంత ఎత్తుకు ఎదిగినదని రాత్రే తెలుసుకున్నాడు.

36. ఒక కట్టడము నిర్మించునప్పుడుగానీ, ఒక గుడి నిర్మించునప్పుడుగానీ దాని చుట్టూ ఒక తెరను వేసెదరు. ఎందుకనగా, కొంతమంది చెబుతారు దానికి దిష్టి తగులుతుంది అని. వారిని ఏదయినా చెప్పుకొననివ్వండి.. ఇవన్నియూ దేవుడు మధ్యలో ఒక తెర ఉంచి ఈ కార్యములన్నీ చేయుచున్నారు అనుదానికి అది ఒక సాదృశ్యముగా ఉంది.

37. కావున, దేవుడు ఈ సంఘమును నిర్మించుచున్న విషయము దేవదూతలకు కూడా తెలియదు, సాతానుకు కూడా తెలియదు, సంఘపు దూతలకు కూడా తెలియదు. ఒక క్రీస్తు బ్రెన్‌హాముకు తప్ప. మధ్యలో ఒక తెర ఉంచి అన్ని కార్యములు చేసి ముగించియున్నారు. 2000 సం॥లుగా అడ్డముగా ఉన్నటువంటి ఆ తెరను దేవుడు నిన్ననే తొలగించియున్నారు.

38. సాతాను ఏమి చేసియున్నాడు? నేనే గొప్ప వీరుడిని నాకే ఎక్కువ శక్తి ఉందని చెబుతూ వచ్చాడు. కాబట్టి, సంఘపు కాలములో చాలా అట్టహాసం చేస్తూ వచ్చాడు. కానీ దేవుడు సంఘములో మానవులను తయారుటచేయుటకు సాతానును అనుమతించియున్నాడు. కాబట్టి సాతాను సంఘములో తన ఇష్టము వచ్చినట్లు చేసియున్నాడు. సాతాను ఆ విధంగా ఆడుకున్నది కూడా.. సంఘములో సాతాను ఈ విధంగా చేసిన అనేక నష్టములు అది వారి మంచికే అని వారికి తెలియకుండా పోయినది.

39. కాని, నిన్న సందేశము పరిపూర్ణము కావడము వలన సాతానుకు ముందు ఉన్న తెరను దేవుడు దించియున్నాడు. ఇప్పుడు సాతాను పరలోకము నుండి మధ్యాకాశము లోనికి త్రోయబడ్డాడు. ఇప్పుడే వాని కళ్లు తెరవబడినవి. ఉన్నట్లుండి ఉదయం లేచి చూస్తే, వాని ఎదురుగా ఒక పెద్ద ఆకారము నిలబడి యున్నది. క్రింద చూస్తే, పాతాళము వరకు ఆ పాదములు ఉన్నవి. ఈ విధముగా తలపైకి ఎత్తి ఆకాశము వరకు చూసి తల క్రిందికి దించి పాతాళము వరకు ఆ పాదములు చూచినప్పుడు వాడు ఏ విధముగా ఉంటాడు? సాతాను వణుకకుండా

ఉంటాడా? వాడు వణికిపోకుండా ఉంటాడా?

40. క్రీస్తు బ్రెన్‌హాము చెప్పియున్నారు, సాతాను వణికిపోతాడు అని.. సాతాను సంఘమును చూచి వణికిపోతాడని చెప్పియున్నారు. **కాబట్టి, ఆయనే దిగివచ్చి చూసి సాతాను ఎందుకు వణుకుచున్నాడని మీకు చెప్పుచున్నారు.** ఇప్పుడే సంఘమంటే ఏమిటి అని సాతాను తెలుసుకున్నాడు. అంత పెద్ద ఆకారము ఒక చిన్న వాక్యము పలికిన వెంటనే అది ఉరుము వలే బయటికి వచ్చి సాతానుయొక్క కోటలన్నింటిని నాశనం చేస్తున్నది. ప్రభువుకు మహిమ కలుగును గాక!

41. కావున, ఇది నిర్మించబడినటువంటి ఒక సంఘము. ఇప్పుడు మనము ఎక్కడ ఉన్నాము? అక్కడ పాదములు వచ్చి అపోస్తులులు, మోకాళ్ల దగ్గరకు వచ్చేటప్పటికీ అది రెండవ సంఘపు కాలము. ఆ తొడ దగ్గర మూడవ సంఘపు కాలము. ఆ కడుపు భాగము నాలుగవ సంఘపు కాలము. ఆ ఛాతి దగ్గర భాగము ఐదవ సంఘపు కాలము. ఆ భుజము, మెడ ఉండు చోటు ఆరవ సంఘపు కాలము. ఆ నోరు వచ్చి పెంతెకోస్తు సంఘము ప్రారంభమయినది.

42. క్రీస్తు బ్రెన్‌హాము ఈ లోకములో ఉన్నప్పుడు, అది కండ్లు ఉండే సమయము. దాని తరువాత మనము ఎక్కడ ఉన్నాము? మనము ఆ తలంపులో ఉన్నాము. ఈ కన్ను ఈ లోకములోనే ఉన్నది, కానీ తలంపు పరలోకములో ఉన్నది. అంతపెద్ద రూపము కూడా అది చెప్పినట్లుగా నడిపించునది తలంపు మాత్రమే. ఇప్పుడు ఉండు ఈ యొక్క పెండ్లి కుమార్తె అయిన మనము తలంపు రూపములో ఉన్నాము.

43. క్రీస్తు బ్రెన్‌హాము, ఆయన మన పెండ్లి కుమారుడు. ఆయన మన యొక్క శిరస్సుగా ఉన్నాడు. పెండ్లి కుమారునికి ఒక రూపము కలదు. అదే విధముగా పెండ్లి కుమార్తెకు ఒక రూపము కలదు. పెండ్లి కుమార్తెకు శిరస్సు కలదు. పెండ్లి కుమార్తెకు ఉన్నటువంటి శిరస్సులో ఉన్నటువంటి తలంపుగా

మనము ఉన్నాము.

44. అపోస్తలులు పాదములుగా ఉన్నారు. క్రీస్తు బ్రెన్‌హామ్ మన యొక్క శిరస్సుగా ఉన్నారు. ఇవన్నియు ప్రభువు నిన్నటి వరకు ఈ విధముగా తెరవేసి దానిని మూసివేసారు. ఆ తెర తొలగించిన తరువాత సాతానును చూసి ఓ.. ఇంత పెద్ద రూపమా ఇది, ఆకాశానికి భూమికి మధ్య నిలబడి యున్నది అని అంటున్నాడు.

45. ఇప్పుడే సాతాను ఓడిపోయిన వానిగా ఉన్నట్లు ఉన్నాడు. దీనికి ముందు చూసినప్పుడు వారు చిన్న చిన్న రూపములలో కనబడ్డారు. కాబట్టి సాతాను వారితో ఆడుకున్నాడు. కావున, అప్పుడు సంఘము ఓడిపోయినట్లుగా కనబడినది. ఇప్పుడు ఈ తెర తొలగించిన తరువాత అప్పుడు సాతాను యొక్క శక్తి అంతా వెళ్ళిపోయినది. నిన్నటి నుండి ఈ యొక్క సంఘము ఓడిపోనటువంటి ఒక సైన్యముగా ఉన్నది. ఇక ఈ సంఘము ఓటమిని ఎరుగదు. కావున ఈ యొక్క సంఘము ఇప్పుడు ఓడిపోనటువంటి ఒక సైన్యముగా ఉన్నది.

46. ఎందుకు ఆ తెరను తొలగించుచున్నాడు? ఎందుకు ముందు తెర వేసి మూసాడు? విశ్వాసులు మాత్రమే దీనిని గ్రహించుట కొరకు. విశ్వాసులలో కొందరికి మాత్రమే, కావున మూసేంతవరకే విశ్వాసులు, అవిశ్వాసులు. లేదంటే అందరూ దానిని చూసి ఉంటే, భారత దేశములో ప్రధానమంత్రి దేవేందర్ గౌడ్ అని అందరికీ తెలుసును. కావున అది విశ్వాసము కాదు. విశ్వాసము అంటే కొంతమంది మాత్రమే గ్రహించెదరు. అనేకులు దానిని గ్రహించలేరు. కొంతమంది మాత్రమే దానిని స్వీకరించెదరు. అనేకులు దానిని తిరస్కరించెదరు.

47. విశ్వాసము ముగించబడిన తరువాత విశ్వాసమును ముగించుటకు ముందు ప్రభువు ఏమి చేయుదరు? అవిశ్వాసులు అందరూ విశ్వాసుల యొద్దకు వచ్చి వారిని పరిహాసము, హేళన చేయుదురు. కాని, ఈ విశ్వాసుల యొక్క విశ్వాసమును అందరి ముందు చూపించుట దేవుని యొక్క చిత్తము. ఎందుకనగా

అవిశ్వాసులు అప్పుడు తాము చేసిన తప్పులు తెలుసుకొనెదరు. అప్పుడు విశ్వాసులు తాము విశ్వసించిన దాని యొక్క గొప్పతనమును వారు తెలుసుకొనెదరు.

48. కావున విశ్వాసము ద్వారా మనము క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని అంగీకరించి మనము ఆ విధముగా జీవించుచూ వచ్చుచున్నాము. కాని ఇప్పుడు మన విశ్వాసము ద్వారా క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని ప్రకటించుచున్నాము. కాని దేవుడు ఆ యొక్క తెరను తొలగించిన తరువాత ఈ లోకములో ఉన్న జనులు ఆయనను చూసి ఈయనే క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువని అంగీకరించెదరు.

49. కావున ఈ యొక్క 6000 సం॥లుగా దేవుడు విశ్వాసమునకు మంచిగానూ, విశ్వాసమునకు చెడుగాను రెండు కార్యములు ఉంచి యున్నాడు. ఇప్పుడు అక్కడ తెరను తొలగించిన తరువాత విశ్వాసమునకు అంతా అనుకూలముగా ఉన్నది. తెర తొలగించడము అంటే ఆ చిన్న వస్త్రమును తొలగించడము కాదు. పరలోకము నుండి పాతాళము వరకు ప్రభువు ఆ తెరను తొలగించియున్నాడు.

50. కాబట్టి అందరూ మనలను చూచి క్రీస్తు విరోధి అనియు, వీరు సాతాను, వీరు పరిశుద్ధ గ్రంథమును తప్పుగా చెప్పుచున్నారని మన మీద వారు గేలి పరిహాసము చేయుచున్నారు. అందుకే క్రీస్తు బ్రెన్‌హాము చెప్పుచున్నారు, మీరు సత్యమును ప్రసంగించారు అంటే కొంత కాలము మీరు గేలి పరిహాసము చేయబడెదరు. కొంత కాలము మిమ్మల్ని తప్పుగా అర్థము చేసుకొనెదరు. తరువాత దేవుడు ఈ సత్యమును దృఢ పరిచినప్పుడు, మిమ్ములను హేళన చేసినవారు ఇక పై హేళన చేయరు. మనలను పిచ్చివారని చెప్పిన వారందరూ అయ్యో! మీరు వారిని గూర్చి ఆ విధంగా చెప్పవద్దని వారు చెబుతారు. ఇప్పుడు ఏమి జరిగినది?

51. మీరు తక్కిన వారి ఎవరి మాట నమ్మకుండా ఈ నిమిషము వరకు ఉత్తమముగా నా వెనుక వచ్చినందు వలన, దేవుడు ఇచ్చినటువంటి ఆ

సేవను ముగించి, మిమ్మలను అందరినీ ఒక చోటకు తెచ్చి, చిన్న మంద అంతటినీ ఒక్కటిగా చేర్చి నేరుగా పరలోకమునకు తెచ్చి మిమ్మల్ని క్రీస్తు బ్రెన్‌హామ ఎదుట నిలబెట్టేస్తాను. (సంఘము ఆనందముతో చెప్పట్లు కొట్టుచున్నారు.) ఇన్ని దినములు బయలుపరుచుట ద్వారా గ్రహించిన దానిని అతి త్వరలో నిజముగానే చూడబోవుచున్నారు.

52. మిమ్మల్ని పిలుచుకొని వచ్చి అబ్రహామునకు అక్కడ కానాను దేశము చూపించిన విధముగా మీకు ఈ దినమున పరలోకమును చూపియున్నారు. ఆ పరిశుద్ధ పట్టణమును చూచియున్నారు దానిలో ప్రవేశించి ఎంత దూరము నడిచెదరో నడిచి దానిని స్వతంత్రించుకొనండి.. నేను చెప్పు విషయము అబద్ధము అయితే మొట్టమొదటి తీర్పు నా మీద తీర్చబడుతుంది. (సంఘము ఆనందముతో హల్లేలూయా... అని చెప్పుచున్నది)

53. నేను చెప్పినటువంటి ప్రతి వాక్యము సత్యము, దానిని మీరు ఉత్తమముగా నమ్మి నా వెనుక వచ్చియున్నారు. కాబట్టి, నేను ఏమేమి చెప్పియున్నానో దానిని మీరు ఇప్పటికే పొందియున్నారు. ఎందుకనగా దేవుని యొక్క వాక్యము ఆ విధముగా ఉన్నది.

54. మోషే మరణించిన తర్వాత యెహోషువా ఇశ్రాయేలు జనాంగమును నడిపించుకొని వచ్చినప్పుడు, అక్కడ యోర్ధాను నదిని దాటుటకు ముందు దేవుడు యోహొషువాకు దర్శనమై

యెహోషువా 1:1-3

*“యెహోవా సేవకుడైన మోషే మృతి నొందిన తరువాత యోహోవా నూను కుమారుడైన యోహెషువాకు ఈలాగు సెలవిచ్చెను - నా సేవకుడైన మోషే మృతినొందెను. కాబట్టి నీవు లేచి నీవును ఈ జనులందరునూ ఈ యోర్ధాను నదిని దాటి నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చుచున్న దేశమునకు వెళ్ళుడి. నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగు పెట్టు ప్రతి స్థలమును మీకు ఇచ్చుచున్నాను.”*

ఆమేన్!

55. ఆ దినమున ఆ యెహోషువాతో దేవుడు ఆ విధముగా చెప్పియున్నారంటే ఈ దినమున ఈ యెహోషువాతో దేవుడు ఈ విధంగా చెప్పియున్నాడు. అప్పుడు యెహోషువా వద్దకు దేవుడు వచ్చి చెప్పియున్నారు, ఈ యోర్ధాను దాటి మీరు వెళ్ళి, ముందుగా నేను మీకు చూపు దేశమునకు మీరు వెళ్లండి అని చెప్పియున్నాడు. యోర్ధాను దాటి దానిని మీరు స్వాస్థ్యముగా పొందండి అని అన్నాడు. తరువాత ఏమి చెప్పాడంటే స్వాస్థముగా పొందండి అని చెప్పిన తర్వాత ఏమి చెప్పుచున్నాడంటే మీరు అడుగు పెట్టు ప్రతి స్థలమును మీకు ఇచ్చియున్నాను అని చెప్పియున్నారు..

56. కావున, యోర్ధానును దాటి క్రీస్తు బ్రెన్‌హామును కలుసుకొని, పరలోకమునకు వెళ్ళండి అని ఇప్పుడు నేను చెప్పుచున్నాను. కావున మీరు పరిశుద్ధముగా జీవించి, క్రీస్తు బ్రెన్‌హామును కలుసుకొని పరలోకములో ఉన్నటువంటి మీ యొక్క గృహమునకు వెళ్ళండి. ఇప్పటికే నేను మిమ్ములను మరణమైనటువంటి యోర్ధానును దాటించియున్నాను. మధ్యాకాశమునకు తీసుకుని వెళ్ళి క్రీస్తు బ్రెన్‌హామును కలుసుకొనునట్లు చేసి, పరలోకములో ఉన్నటువంటి గృహములో మిమ్ములను చేర్చేశాను. ఆమేన్! దేవునికి మహిమ!

57. అక్కడ యెహోషువా, అక్కడ ఉన్నవారు అక్కడికి వెళ్ళుటకు ప్రయత్నము చేయు సమయములో దేవుడు అప్పటికే దానిని వారికి ఇచ్చియున్నారు. కావున వారు మానవరీతిగా దానిని స్వతంత్రించుకొనలేదు. దేవుని యొక్క చూపులో వారు దానిని స్వతంత్రించుకున్నారు, వారు దానిని పొందియున్నారు. కావున మానవుని యొక్క చూపులో నీవు పరలోకానికి వెళ్ళలేదు. కానీ క్రీస్తు బ్రెన్‌హాము చూపులోనూ, నా యొక్క చూపులోనూ మీరు యోర్ధాను నదిని దాటి మధ్యాకాశములో క్రీస్తు బెన్‌హామును కలుసుకొని పరలోకములో ఉన్న మీ యొక్క గృహమునకు వెళ్ళిపోయియున్నారు.

58. ఓ.. సహోదరుడా, సహోదరీ! దేవుడు మనము పరలోకమునకు వెళ్ళడము.. ఇవన్నీ ఒక వీడియో తీసియున్నారు. మనము మధ్యాకాశమునకు వెళ్ళడము అక్కడి నుండి క్రీస్తు బ్రెన్‌హామును కలుసుకుని పరలోకమునకు వెళ్ళడము దేవుడు ఇప్పటికే వీడియో తీసియున్నారు. కానీ ప్రతి దినము అది జరుగుటను మనకు ఇప్పుడు చూపించుచూ వచ్చుచున్నారు.

59. ఒక్కసారి ఆ వీడియో క్యాసెట్‌ను చూచిన తరువాత ఏమి చేస్తాము? అంటే అది ఎవరైనా చూడకపోతే కూడా ఏమి చేస్తారంటే అది జరుగుటకు ముందే ఇది ఈ విధముగా జరుగబోతుంది... మీరందరూ బైబిల్ క్యాసెట్‌ను చూచియున్నారు. మోషే యొక్క సేవ ముగించబడిన తరువాత.. ఆ క్యాసెట్ చూచిన వారు ఏమి చేస్తారంటే  మీరు  చూస్తూనే  ఉండండి,  ఇప్పుడు మోషే వచ్చి తన పైన ఉన్న శాలువాను ఆ కర్రను యెహోషువాకు ఇచ్చివేస్తాడు. ఆ విధముగా ఇచ్చి,  కొండ మీదకు వెళ్లిపోవును అని చెబుతారు. అంటే వీడు ఇక్కడ చెప్పుచున్నాడు ఆ రీతిగా అక్కడ జరుగుతూ ఉందా?

60. ఆ బైబిల్ సినిమా  ఇప్పుడు  జరుగుచూ ఉన్నది అనుకొనండి నేను ఆ సినిమాను ముందుగానే చూచియున్నాను. సహో॥జాషువా ఇంకనూ ఆ సినిమా చూడలేదు, నేను చెప్పుచున్నాను. మీరు చూస్తూ ఉండండి, వారు యొర్ధానుకు దగ్గరగా వచ్చేసియున్నారు. మోషే యొక్క సేవ ముగించబడినది. మోషే యెహోషువాను పిలిచి, తాను వేసుకున్నటువంటి ఆ దుప్పటిని తీసి యోవాషువా పై వేసి, తన చేతిలో ఉన్నటువంటి ఆ కర్రను యెహోషువా చేతికి ఇచ్చి, మోషే కొండ మీదకు తిరిగి వెళ్ళిపోతాడు. అప్పుడు యెహోషువా మోషే యొక్క శాలువాను, కర్రను తీసుకుని నడుచుకుంటూ వెళ్ళిపోతాడు.

61. తరువాత ఏమి చేస్తాడు. ఆయన చెప్పిన రీతిగానే అక్కడ ఆ సినిమాలో జరుగుచూ ఉన్నది. నేను చెప్పుచున్నది మీకు అర్థము అవుతున్నదా? కావున నేను  ఈ  విధముగా చెప్పుచున్నాను కాబట్టి అక్కడ ఆ విధముగా జరుగుచూ

ఉన్నదా? నేను చెప్పే ప్రకారమే అక్కడ జరుగుచూ ఉన్నది. అది నేను చెప్పడము వలన జరగడము లేదు. ఎందుకంటే ఆయన చూడకముందే నేను ఆ సినిమాను చూచియున్నాను. కాబట్టి ఏమి జరుగబోతుంది అని నేను వివరించి చెప్పుచున్నాను.

62. కాబట్టి దేవుడు అదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు ఒక వీడియోను తీసి ప్రభువు యొక్క సేవకుడైన నాకు (థామస్) ముందుగా చూపించియున్నాడు. ఈ బైబిల్ క్యాసెట్‌ను నేను ముందుగా చూచియున్నాను కాబట్టి అక్కడ మోషే యెహోషువాను పిలువడము, తన యొక్క శాలువాను తీసి ఆయనమీద కప్పడము, ఆ చేతి కర్రను ఆయనకు ఇవ్వడము, మోషే కొండమీద ఎక్కి వెళ్ళడము ఇవన్నీ నాకు జరిగిపోయినటువంటి కార్యములు. ఎందుకంటే దానిని ముందే నేను చూచియున్నాను కాబట్టి. ఈయన దానిని ముందే చూడలేదు కాబట్టి ఆయనకు ఇది జరుగబోవు విషయము.

63. కావున "పది ఆజ్ఞలు" అను ఆ సినిమా కూడా.. ఈ లోకములో జరుగు చిన్న చిన్న కార్యములు కూడా ఆత్మ సంబంధమగు కార్యములకు ఛాయగా ఉన్నవి. ఆ పది ఆజ్ఞలు అను సినిమా తీసిన సిసిల్ బి. డిమెల్ల్ అను అతను క్రీస్తు బ్రెన్‌హామ్‌ుకు ఒక స్నేహితుడు. ఆ పది ఆజ్ఞలు సినిమా పూర్తిగా చేసిన తరువాత ఆ సినిమా రిలీజ్ చేయుటకు ముందు అక్కడ దైవ సేవకులైన క్రీస్తు బ్రెన్‌హాము, ఓరల్ రాబర్ట్స్, బ్రదర్ అస్మాన్ వీరందరినీ అక్కడికి రమ్మని పిలిచియున్నారు. ఆ సినిమా ఇంకా రిలీజు కాలేదు. వారందరినీ పిలిచి ముందుగానే వారికి దానిని చూపించియున్నాడు. ఆ సినిమా రిలీజు అగుటకు ముందే వారికి చూపించుటకు ఆయన పిలిచియున్నాడు.

64. అదే విధముగా ఈ ఎత్తబడుట అనే సినిమా మీరు చూచుటకు ముందుగా నాకు చూపించుటకు దేవుడు పిలిచియున్నాడు. ఇప్పుడు మీరు అర్థము చేసుకున్నారా? దేవునికి మహిమ! కావున ఆ సినిమా ప్రివ్యూలో నేను

మిమ్ములను చూచున్నాను, నన్ను కూడా చూచుచున్నాను. ఆ సినిమాలో నేను మిమ్ములను చూచున్నాను, నన్ను చూచుచున్నాను అంటే నన్ను గూర్చి గొప్పగా చెప్పుచున్నాను అనుకొనవద్దండీ. ఆమేన్! హల్లేలూయా.

65. అందువలన ప్రియులారా! మనము త్వరగా ముగించెదము. అది యోర్ధాను నది, అది కానాను దేశము ఇశ్రాయేలు జనాంగమును యెహోషువా నడిపించుకొని వచ్చినప్పుడు.. ఆ విధంగా నడిపించుకుంటూ వెళ్ళుచున్నాడు. వారు తూర్పు దిశ నుండి పశ్చిమ దిశకు వెళ్ళుచున్నారు. యోర్ధానును దాటి వారు పశ్చిమ దిశకు వెళ్ళుచున్నారు. మీరు ఇప్పటికే పరలోకమునకు వెళ్ళి వచ్చియున్నారు. దీన్ని నిరూపించుటకు ఇది మరొక ఉదాహారణగా ఉన్నది. కావున దాని కొరకు ఎన్ని ఆధారములున్నవి. ప్రభువు నామమునకు స్తోత్రం కలుగును గాక!

66. ఈ దినమున ఇచ్చు ఈ యొక్క సందేశము యొక్క శీర్షిక ఏమిటంటే *"తెరువబడినటువంటి పరిశుద్ధ గ్రంథము"* (ఓపెన్ బైబిల్) నాలుగు, అయిదు సంవత్సరములకు ముందు ఈ ఓపేన్ బైబిల్ ను ప్రచురించవలెను అనుకున్నాము. ఈ ఓపెన్ బైబిల్‌ను నేను ప్రచురించవలెను అనుకున్నాను. దానిలో ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు అది ఏ విధముగా జరిగినది దానిని వివరించుటకు ప్రచురించవలెను అనుకున్నాను.

67. ఆదికాండములో దేవుడు 6వ దినము నందు ఆదామును సృష్టించియున్నాడు. ఇక్కడ పరిశుద్ధ గ్రంథము ఉన్నది. 6వ దినము నందు దేవుడు మానవుని ఎందు కొరకు సృష్టించియున్నారంటే, ఈ యొక్క 6 వేల సంవత్సరముల యొక్క ఆఖరులో మనలను దేవుని యొక్క పోలికగా చేయుచున్నాడు అనుటకు అది ఒక నిదర్శనం.

68. కొంచెము సమయము నేను ఈ విధముగా నడుము మీద చేయి పెట్టుకుని నిలబడుతున్నాను. దానిని చూచి నేను స్టైల్‌గా నిలబడుతున్నాను

అని అనుకొనవద్దండీ. నేను నా యొక్క బలహీనతలో ఆ విధముగా నిలబడుతున్నాను. నేను బలహీనతతోనూ, కష్టముతోనూ ఇక్కడ నిలబడి సందేశమును ఇచ్చుచున్నాను. అది నా దేవునికి తెలుసును.

69. కావున ప్రకటన గ్రంథములో 19వ అధ్యాయములో అక్కడ రాజులకు రాజు ప్రభువులకు ప్రభువుగా వచ్చుచున్నాడు. ఆ రక్తములో ముంచబడిన వస్త్రము ధరించుకొని యుండెను అని పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడియున్నది. క్రీస్తు బ్రెన్‌హాము చెప్పుచున్నారు, పరిశుద్ధ గ్రంథము మూయబడిన పుస్తకము అని. కానీ క్రీస్తు బ్రెన్‌హాము ముద్రలు విప్పుట వలన ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు దానిలో ఉన్నటువంటి ముఖ్యమయిన విషయములను దేవుడు మనకు బయలు పరచియున్నారు.

**70. కాబట్టి, ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు దేవుడు ఇచ్చినటువంటి వాక్యము ప్రకారము ముఖ్య అంశములను మాత్రము తీసుకుని ఒక తెరువబడినటువంటి పరిశుద్ధ గ్రంథముగా వ్రాయవలెనని అనుకొనియున్నాను. కాని నేను దానిని ప్రచురించలేక పోయాను. అన్నియు సామాన్యమైన రీతిలో జరుగవలెనని ప్రభువు అనుకొనుచున్నారు.**

71. కావున ఇక్కడ మోషే మరణించిన తరువాత యెహోషువా ఇశ్రాయేలు జనాంగమును తీసుకుని వెళ్ళుచున్నాడు. ఇశ్రాయేలీయులు రెండున్నర గోత్రముల వారికి ఎక్కువగా మేకలు, పశువులు ఉన్నవి. వారు రూబేను, గాదు, మనష్షే అర్ధ గోత్రము వారు. వారి గొర్రెలు, పశువులు ఎక్కువగా ఉన్నందువలన, అక్కడ ఎక్కువ గడ్డి ఉన్నది కాబట్టి యోర్ధాను నదికి ఇవతల వారి యొక్క స్వాస్థ్యమును ఇవ్వమని అడిగియున్నారు. మోషే వారికి అది ఇచ్చెదనని చెప్పియున్నాడు.

72. మోషే మరణించిన తరువాత యెహోషువా నడిపించుకొని వెళ్ళు సమయము నందు ఈ రెండున్నర గోత్రముల వారు రూబేను, గాదు, మనష్షే గొత్రముల వారు వచ్చి యెహోషువాను అడిగియున్నారు. అది రెండున్నర

గోత్రముల వారు మోషే ఇచ్చెదనని చెప్పియున్నాడు. కావున మోషే యెహోషువాతో నేను ఇచ్చెదనని చెప్పియున్నాను, కాబట్టి నీవు వారికి ఇచ్చివేయుము అని చెబుతాడు. దానికి యెహోషువా సరి అని అంగీకరించియున్నాడు.

73. "సరి నేను ఇచ్చివేస్తాను కానీ మీరు ఒక కార్యము చేయవలెను. మీ భార్య, బిడ్డలు, మీ గొర్రెలు, మీ పశువులు ఇక్కడనే ఉండిపోనివ్వండి. యుద్ధవీరులు మాత్రము ఆ రెండున్నర గోత్రములలో ఉన్నటువంటి యుద్ధ వీరులు మాత్రము మిగిలిన గొత్రముల లోని సహోదరులకు ముందు మీరు వెళ్ళవలెను. మీరు ముందుగా వెళ్ళి వారి కొరకు యుద్ధము చేసి వారి యొక్క స్వాస్థ్యము పొందునట్లు చేయవలెను."

74. అర్ధము అవుచున్నదా? ఈ ప్రక్కన ఉండు రెండున్నర గోత్రములవారు ఆ ప్రక్కన ఉండు వారు తొమ్మిదిన్నర గోత్రములవారు. ఎవరికి సైన్యము ఎక్కువగా ఉంటుంది. రెండున్నర గోత్రముల వారికా? తొమ్మిదిన్నర గోత్రముల వారికా? లోకములో ఉండే వారు ఏమనుకుంటారు, ముందుగా ఆ తొమ్మిదిన్నర గోత్రముల వారిని వెళ్ళనివ్వండి, వారితో మీరు కూడా వెళ్ళమని చెప్పియుండేవారు. తొమ్మిదిన్నర గోత్రముల వారి సైన్యము రాదు. ముందుగా ఆ రెండున్నర గోత్రముల సైన్యం మీరే ముందుగా వెళ్ళవలెను అని చెప్పియున్నాడు. శత్రువులను నిర్మూలన చేసి, మీ యొక్క సహోదరులు దానిని స్వాస్థ్యముగా పొందిన తరువాత, దానికి తరువాత మీరు వచ్చి దానిని అనుభవించండి.

75. కావున ఎందుకు? మీరు ఎత్తబడుటలో వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నారు. మీకు ఎత్తబడుటకు కావలసిన విశ్వాసము ఉన్నది. పరలోకమునకు వెళ్ళుటకు మీరు సిద్ధముగా ఉన్నారు. కాని ఎత్తబడుట ఎందుకు ఇంకా జరుగలేదు? ఇంకొక కార్యము జరుగవలసి ఉన్నది. మరణించిన పరిశుద్ధులు ఇంకా వారి యొక్క స్వాస్థ్యమును పొందలేదు. కావున వారు వారి యొక్క

స్వాస్థ్యమును ముందుగానే పొందియున్నారు. యొర్ధానుకు ఇవతల వైపున వారికి స్వాస్థ్యము ఇవ్వబడినది. రెండు వేల సం॥లుగా మరణించిన పరిశుద్ధులు పరలోకమునకు ఏ విధముగా వెళ్ళియున్నారు? వారు మరణించి వెళ్ళియున్నారు. మీరు సజీవులై ఇక్కడ కూర్చునియున్నారు. కానీ నేను మిమ్ములను పరలోకమునకు తీసుకుని వచ్చియున్నాను. ఇది ఏమిటి? ఇది గొప్ప అద్భుతము! ఒక గుడ్డివాడు చూచుచున్నాడు. మృతులు ప్రాణముతో లేచుచున్నారు.

76. ఇదే దేవుడు చేయు గొప్ప ఉజ్జీవము. కావున, ఇది గొప్ప కార్యము కనుక క్రీస్తు బ్రెన్‌హామ్ గొప్ప ఉజ్జీవము రాబోవుచున్నదని చెప్పియున్నారు. ఇది గొప్ప అద్భుతము. అందువలననే దీనిని క్రీస్తు బ్రెన్‌హామ్ గొప్ప ఉజ్జీవమని చెప్పియున్నారు. అక్కడ మోషే వచ్చి ఎఱ్ఱ సముద్రమును రెండుగా చేసెను. ఆ ఈజిప్టు జనముల మీద అనేకమైన ఆపదలు తీసుకుని వచ్చెను కాని మరణించియున్నాడు. నోవహు అతని కుటుంబము కాపాడబడ్డారు కాని తిరిగి మరణించియున్నారు. అదే విధముగా యెహోషువా సూర్య చంద్రులను నిలిపియున్నాడు, ఎరికో పట్టణమును నాశనము చేసియున్నాడు, ఇశ్రాయేలు జనాంగమును నడిపించియున్నాడు కాని అతను కూడా మరణించియున్నాడు.

77. యేసు క్రీస్తు ఈ లోకములో ఉన్నప్పుడు అది గొప్ప సమయము. చనిపోయినటువంటి లాజరును ప్రాణముతో లేపియున్నాడు, ఆ విధవరాలి యొక్క కుమారుని ప్రాణముతో లేపియున్నాడు కాని వారు తిరిగి మరణించియున్నారు. స్త్రీలకు జన్మించిన వారు అందరిలో గొప్పవాడయిన బాప్తిస్మమిచ్చు యోహాను ఈ లోకమునకు వచ్చియున్నాడు. కాని చివరికి అతను కూడా మరణించియున్నాడు. అదే విధముగా ప్రతి సంఘపు కాలములో వచ్చిన వారందరూ మరణించియున్నారు.

78. క్రీస్తు బ్రెన్‌హామ్ కాలములో దేవుడు ఈ లోకములో ఉండి. గొప్ప అద్భుతములు చేసియున్నారు. క్రీస్తు బ్రెన్‌హామ్ ద్వారా రక్షింపబడిన వారు

ఎంతో మంది మరణించియున్నారు. సిస్టర్ హోప్, సిస్టర్ మిడా వీరందరూ కూడా మరణించియున్నారు.

79. సహో॥రాయ్ బోడర్స్ అతను కూడా మరణించియున్నాడు ఆయన గొప్ప ధనవంతుడు. క్రీస్తు బ్రెన్‌హాము యొక్క సేవను చూచిన తరువాత ఆయన ధనమంతటినీ విడిచిపెట్టి, తన ధనమంతటినీ ఈ పలుకబడిన వాక్యము కొరకు ఖర్చు పెట్టియున్నారు. క్రీస్తు బ్రెన్‌హాము యొక్క సేవను చూచిన వెంటనే ఆయన పెట్టుకున్నటువంటి చెంబును తీసి పారవేసియున్నాడు.

80. సహో॥ లహరీ యొక్క సేవలో ఎంత మంది.. సహో॥ షన్ముగం కు తెలుసును. కెనడా నుండి వచ్చిన సహో॥ మెక్కే గొప్ప ధనవంతుడు. ఆయనకు నూరు ఎకరముల నారెంజి తోట ఉన్నది. సహో॥వైట్ అదే విధముగా అనేకులు జర్మనీ నుండి గుంటర్ సిస్టర్స్ వచ్చియున్నారు. వారికి అక్కడ ఫైవ్ స్టార్ హోటల్స్ కలవు. వారు సహో॥లహరి యొక్క సేవను చూచి క్రీస్తు బ్రెన్‌హాము యొక్క సేవ తరువాత ఈయనదే అని నమ్మి వచ్చియున్నారు.

81. ఈ జనులందరూ ఏమి చేసియున్నారు? అప్పుడు వారికున్న చెంబును తీసి అక్కడ పారవేసి ఇక్కడికి వచ్చియున్నారు. కొంత మంది ఆ చెంబును తీసుకుని వచ్చి సహో॥ లహరీ పాదము క్రింద పెట్టియున్నారు. సహో॥షన్ముగం నిజమా కాదా? అది నిజము వలె కనబడినది, కాని చివరికి అది అబద్ధముగా మారినది. సహో॥షన్ముగం కూడా తన యొక్క చెంబును తీసి పారవేసి మాతో కూడా వచ్చియున్నాడు. ఎందుకు? నిజమయిన కార్యము జరుగబోవుచున్నది.

82. అందువలన సహోదరీ! సహోదరుడా! ఆత్మ ప్రకారముగా నేను మిమ్ములను పరలోకమునకు తీసుకుని వెళ్ళియున్నాను కాని శరీర ప్రకారముగా మీరు పరలోకము వెళ్ళుట అది మీకు సంబంధించిన కార్యము. మీరు ఆ దుమ్మును దులుపుకొని వచ్చెదరో లేక చెత్త అంతా పైన వేసుకుని వచ్చెదరో, ఆ చెంబును తీసి పారవేయుదురో లేక ఆ చెంబుకు ఒక దారము కట్టి మీ నడుముకు

కట్టుకొనెదరేమో..

83. సీయోను కుమారీ! లెమ్ము లెమ్ము. సీయెను కుమారీ! తు.. తు.. తు.. తూ.. ఓ.. సీయెను కుమారీ! లెమ్ము లెమ్ము. నీ యొక్క పరిశుద్ధ వస్త్రమును ధరించుకొనుము, నీ యొక్క సామర్ధ్యమును ధరించుకొనుము, దులుపుకొని లేచి నిలబడుము. ఆకాశమును, భూమిని కదిలించుటకు పరలోకమునకు వెళ్ళుటకు. తు.. తు.. తు.. తూ... ఇదే జూబిలీ బూర ధ్వనించుటకు ఆ యొక్క ఉద్దేశ్యము. ప్రభువు అన్నీ ముగించియున్నారు. క్రీస్తు బ్రెన్‌హామ యొక్క అనుగ్రహము వలన నేను అన్నీ చేసి ముగించియున్నాను. నేను అన్ని కార్యముల నుండి విడుదల పొందియున్నాను.

84. ఆ దినమున అపోస్తలుడైన పౌలు చెప్పిన విధముగా మంచి పోరాటమును పోరాడియున్నాను. నా యొక్క విశ్వాసమును నేను కాపాడుకునియున్నాను. నేను నా యొక్క పరుగును ముగించియున్నాను. నా కొరకు ఉంచబడిన ఆ యొక్క కిరీటమును నేను పొందుకుంటాను. నాకు ఒక్కడికి మాత్రము కాదు, నా హృదయముతో పాటుగా ఉత్తమముగా ఉన్న మీకందరికీ కూడా దానిని ఇచ్చుచున్నాను. మీ యొక్క హృదయము ప్రభువు యొక్క సేవకుని హృదయముతో కూడా ఉత్తమముగా ఉండవలెనని దేవుడు ఎదురుచూచుచున్నాడు. మీ యొక్క హృదయము ప్రభువు యొక్క సేవకుడయిన నాతో కూడా ఉత్తమముగా ఉండవలెను.

85. మీరు నాలో ఏదైనా చూచిన యెడల, నాలో ఏదయినా కొరత ఉన్న యెడల, నేను మీ యొక్క సహోదరుడిని నా వద్దకు మీరు ఒంటరిగా రండి. కూర్చుందాము, మాట్లాడుకుందాము వాక్యమును ముందు ఉంచుదాము. వాక్యము ప్రకారము నేను సరిదిద్దుకొనవలెను, మీరు సరిదిద్దుకొనవలెను. మీ హృదయములో ఎటువంటి చేదును ఉంచుకొనవద్దండీ. నేను దేవుని యొక్క ప్రేమ చేతను, వినయము చేతను మిమ్ములనందరినీ కోరుకొనుచున్నాను.

86. కాబట్టి, మనము ఇప్పుడు ఆ యొక్క ఆఖరి ఘట్టమునకు వచ్చియున్నాము. ప్రభువు మిమ్ములను అందరినీ ఆశీర్వదించునుగాక! ఇక్కడ యెహోషువా ఏమి చెప్పియున్నాడు అంటే అక్కడ తొమ్మిదిన్నర గోత్రముల వారు ముందు వెళ్ళరు, ఆ రెండున్నర గోత్రముల వారి యొక్క భార్యబిడ్డలు, వారి యొక్క గొర్రెలు పశువులను ఇక్కడే ఉండనివ్వండి. వారికి ముందుగా మీరు వెళ్ళి ఆ యొక్క యుద్ధము చేసి శత్రువును జయించి మీ యొక్క సహోదరులకు దానిని స్వాస్థ్యముగా ఇచ్చిన తరువాత మీరు తిరిగి వచ్చి మీ యొక్క స్వాస్థ్యమును పొందండి అని అన్నారు.

87. అదే విధముగా ఆ రెండున్నర గోత్రముల వారు వారి యొక్క భార్య బిడ్డలను విడచి యుద్ధమునకు వెళ్ళియున్నారు. వీరు ఆ యోర్ధాను నది దాటి వెళ్ళి, అక్కడి శత్రువులను అందరినీ నిర్మూలము చేసి, ఆ దేశమును ఖాళీ చేసి, వారి సహోదరులకు ఆ దేశమును స్వాస్థ్యముగా ఇచ్చిన తరువాత వీరు మరలా యోర్ధాను దాటి వారి యొక్క స్వాస్థ్యమును అనుభవించియున్నారు.

88. కావున 2000 సం॥ల క్రితము జరిగిన సంఘటన ఏమిటి? యేసు క్రీస్తు మరణించుటకు ముందు అక్కడ పాత నిబంధనలో ఉన్న పరిశుద్ధులు మరణించిన తర్వాత వారందరూ సాతాను యొక్క ఆధీనములో ఉండిరి. సాతాను వారిని పాతాళ లోకములో ఉంచియున్నాడు. అదే లోకము అనుకొనండి అది పాతాళము. అక్కడ ఆ పాతాళములో మరణించిన పరిశుద్ధులను సాతాను తన యొక్క ఆధీనములో పెట్టుకొనియున్నాడు. అప్పుడు యేసు క్రీస్తు మరణించిన తరువాత పాతాళ లోకమునకు వెళ్ళి అక్కడ చెరసాలలో ఉన్న మరణించిన పరిశుద్ధులను తీసుకుని తిరిగి పరలోకమునకు వెళ్ళిపోయెను.

89. అప్పుడు యేసు క్రీస్తు మరణించిన తరువాత పాతాళములోనికి వెళ్ళి శత్రువు యొక్క గవినిని స్వాధీన పరచుకొని చెరలో ఉన్న మరణించిన పరిశుద్ధులను తీసుకుని పరలోకమునకు వెళ్ళిపోయెను. ఆయన వెళ్ళు సమయము

నందు ఆయన వారి ఆత్మలకు రక్షణను కలుగచేసి ఆత్మను, జీవమును ఆత్మ యొక్క రూపమును తీసుకుని పరలోకమునకు వెళ్ళియున్నాడు, అదే విధముగా 2000 సం॥లుగా మరణించిన పరిశుద్ధులు వారు ఆత్మ యొక్క శరీరములో పరలోకమునకు వెళ్ళియున్నారు.

90. కాని సాతాను ఏమి చేసియున్నాడు? లోక సంబంధమైన శరీరమును తన యొక్క స్వాధీనములో ఉంచుకొనియున్నాడు. ఇప్పుడు సాతాను ఎక్కడ ఉన్నాడు? జాగ్రత్తగా గమనించండి. అది పరలోకము, క్రింద ఉండునది భూలోకము, మధ్యలో ఉండునది మధ్య ఆకాశము.

91. 2000 సం॥లుగా మరణించిన పరిశుద్ధులు వారి ఆత్మ శరీరము పరలోకములో ఉన్నది. వారి యొక్క భూలోక సంబంధమైన శరీరము భూమిలో ఉన్నది. అర్ధమగుచున్నదా?.. వారి భూలోక సంబంధమైన శరీరము భూమిలో దుమ్ముగానూ, ధూళిగానూ అయిపోయినది. కావున భూలోక సంబంధమైన శరీరమును సాతాను తన ఆధీనములో పెట్టుకొనియున్నాడు. ఎందుకనగా ఈ లోకము సాతాను యొక్క స్వాధీనములో ఉన్నది. ఈ పరిశుద్ధుల యొక్క బూడిదంతా ఈ లోకములో ఉన్నది. కానీ సాతాను దానికి తాళము వేసి ఎక్కడ కూర్చునియున్నాడు? సాతాను మధ్య ఆకాశములో కూర్చుని ఉన్నాడు.

92. కావున మరణించిన పరిశుద్ధుల శరీరము వచ్చుటకు అది సాతాను ఆధీనములో మధ్యాకాశములో ఉన్నది. మరణించిన పరిశుద్ధులు జీవముతో లేపబడవలెనంటే వారి యొక్క భూలోక సంబంధమైన శరీరము రావలెను. మరణించిన పరిశుద్ధుల భూలోక సంబంధమైన శరీరము సాతాను యొక్క ఆధీనములో ఉన్నది. సాతాను దానికి తాళము వేసుకుని మధ్యాకాశములో కూర్చునియున్నాడు. కావున, మరణించిన పరిశుద్ధులు తమ యొక్క ప్రాణముతో లేపబడవలెను అంటే భూలోక సంబంధమయిన శరీరము అవసరము.

93. ఆఖరి శత్రువు అయిన మరణము అక్కడ ఉన్నది. కాని ప్రభువైన

క్రీస్తు బ్రెన్‌హామ్ శత్రువును లోబడునట్లు చేయుట లేదు. ప్రభువు నా యొక్క ప్రభువును చూచి నీ యొక్క శత్రువును నీ యొక్క పాద పీఠము క్రింద ఉంచునంతవరకు నా ప్రక్కన కూర్చునియుండుము. కావున ఆఖరి శత్రువును నీ పాదముల క్రింద ఉంచడము దేవుడు ఈ అంత్యకాల సేవకుని వద్దనే ఇచ్చియున్నాడు.

94. కాబట్టి.. మనము వెళ్ళి మన యొక్క శత్రువు యొక్క గవిని స్వాధీనపరచుకొనవలెను. కాబట్టి క్రీస్తు బ్రెన్‌హామ్ చెప్పియున్నారు నేను నీ మీద, మీరు నా మీదను ఆధారపడియున్నాము అని. కాబట్టి దేవుడు నా మీదను మీ మీదను ఆధారపడి ఉన్నాడు. ఆయన ఎందుకొరకు మన మీద ఆధారపడియున్నాడు? శత్రువును క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క పాదముల క్రింద ఉంచుటకు. పరిశుద్ధులు మన మీదనే ఎందుకు ఎక్కువ ఆధారపడియున్నారు? వారు స్వాస్థ్యము పొందుటకు వారికి భూలోక సంబంధమైన శరీరము అవసరము. ఈ రెండు కార్యములు జరిగించుటకు దేవుడు మిమ్మల్ని, నన్ను ఎన్నుకొనెను. మరియు మనలను అందువలననే పిలిచెను.

95. కావున శత్రువు పరలోకము నుండి మధ్యాకాశమునకు త్రోయబడ్డాడు. పెండ్లి కుమార్తె భూమి మీద ఉన్నంత కాలము శత్రువు భూమి మీదకు రాలేడు. కావున మనము శత్రువును జయించుటకు దేవుడు భూమి మీదకు రానేరడు. అయితే ఒకే ఒక్క మార్గము అది ఏమిటనగా దేవుని కుమారులైన మనలను శత్రువు యొక్క గవిని ఎక్కడ ఉన్నదో అక్కడకు మనము వెళ్ళవలసి వచ్చినది. అందువలననే శత్రువు యొక్క గవినిని స్వాధీన పరచుకొనుటకు దేవుడు మనలను పరలోకమునకు తీసుకుని వెళ్ళుటకు వచ్చియున్నాడు.

96. కావున ఈ విధముగా బయలుపరచుట ద్వారా మనము పరలోకమునకు వెళ్ళినప్పుడు మన మీద ఉన్న గాలి శత్రువుకు తగిలిన వెంటనే వాని యొక్క గవినిని మనము స్వాధీనపరచుకున్నాము. అందువలననే ఆఖరి

శత్రువు అయిన మరణమును మనము జయించియున్నాము. ఆ దినము దేవుడు అబ్రహాముకు ఇచ్చిన వాగ్ధానము ప్రకారము నీ యొక్క సంతతి ఆకాశపు నక్షత్రముల వలెను వారు శత్రువు యొక్క గవినిని స్వాధీన పరచుకొనెదరని చెప్పి, అక్కడ రిబ్కాకు ఇచ్చిన వాగ్ధానము ప్రకారము నీ యొక్క సంతతి అభివృద్ధి చెందుతుంది, వారు శత్రువు యొక్క గవినిని స్వాధీనపరచుకొనెదరని చెప్పిన ప్రకారముగా ఈ దినము అబ్రహాము యొక్క దేవుడు అబ్రహాము రాజ విత్తనములైన నా ద్వారాను మీ ద్వారాను ఆ యొక్క వాగ్ధానమును నెరవేర్చియున్నాడు. మీ సంతతి ఆకాశపు నక్షత్రముల వలె ఉండెదరు. ఆ కార్యము ఈ దినము నెరవేర్చబడినది.

97. కావున ఆఖరి శత్రువు అయిన మరణమును కూడా ఇప్పుడు మనము జయించియున్నాము. ఎందుకు? ఓ.. సాతానా.. మరణించిన పరిశుద్ధుల యొక్క శరీరమును ఇంకా నీ స్వాధీనములో ఉంచుకొనలేవు. వారి శరీర విమోచన కొరకు నా ప్రభువైన క్రీస్తు బ్రెన్‌హాము తన యొక్క రక్తమును చిందించియున్నారు. ఓ శత్రువా.. నీవు భూలోకమును నీ యొక్క ఆధీనములో ఉంచుకొనలేవు. ఎందుకనగా నా ప్రభువైన క్రీస్తు బ్రెన్‌హాము రక్తము చిందించి దానికి తగినంత వెలను చెల్లించియున్నారు.

98. ఈ దినము నుండి ఈ లోకమును దేవుడు మన హస్తములలో ఉంచియున్నాడు. ఎందుకొరకు.. ఏడవ దూత బూర ఊదినప్పుడు ఈ లోక రాజ్యములన్నియు ప్రభువుకును ఆయన క్రీస్తు యొక్క రాజ్యమును ఆయెను. తూ.. తూ.. తూ.. ఇదే ఏడవ దూత స్వరముతో.. హల్లెలూయా హల్లెలూయా.. ఇదే ఏడవ దూత యొక్క బూర. ఏమిటిది? ఈ బూర యొక్క శబ్ధము ఏమిటి? దేవుని యొక్క మర్మము ముగింపబడినది. దైవత్వమును దేవుడు క్రీస్తు బ్రెన్‌హాము లోనూ, మనలోనూ ఉంచియున్నాడు. ఈ ప్రవచనము ఈ దినమున మీ కనుల ఎదుట నెరవేర్చబడినది. ఇక ఎటువంటి ప్రవచనములు లేవు.

99.తరువాత  ఇక ఆలస్యము  ఉండదు. మనము నిత్యత్వము లోనికి ప్రవేశించియున్నాము. కావున ఏడవ దూత యొక్క బూర కార్యము ఇక ఆలస్యము ఉండదు దేవుని మర్మము సమాప్తమైనది ఈ లోక రాజ్యము ప్రభువు రాజ్యముగాను ఆయన క్రీస్తు రాజ్యముగాను మారినది. నేను పరలోకపు దేవుని నామములో చెప్పుచున్నాను. ఆమేన్! అది యోర్ధాను నది, అక్కడ రెండున్నర గోత్రపు వారు ఉన్నారు. అక్కడ వారు ఆ యోర్ధాను నది దాటక మునుపే వారి యొక్క స్వాస్థ్యమును పొందియున్నారు. వారు యోర్ధానును దాటిన తరువాత అక్కడ వాగ్ధాన దేశము కలదు.

100. ఇంకా కొంచెము సమయము ఓపికగా ఉండుడి, చెప్పవలసిన కార్యములు చెప్పి ముగించెదను. కావున ఈ దినమునందు, ప్రభువైన క్రీస్తు బ్రెన్‌హామ్, ఈ అంతిమ సమయము నందు కార్యములు త్వరగా జరుగునని చెప్పియున్నారు. మీరు వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అనేక ప్రవచనములు నెరవేర్చి ముగింపబడినవి. కావున మనము మన యొక్క శత్రువు యొక్క గవినిని స్వాధీనపరచుకున్నాము. మరణించిన పరిశుద్ధుల యొక్క శరీరము ప్రాణముతో లేపబడుటకు ఆ అధికారము మన చేతిలోనికి వచ్చియున్నది.

101. ఇప్పటి నుండి పెండ్లి కుమార్తె సర్వ సామర్ధ్యము కలిగియున్నది. కావున సామర్ధ్యము లేనటువంటి  గుణము సాతానుది. ఎందుకనగా సాతాను తన యొక్క  పేరును ప్రసిద్ధి చేయుటకు ఆ కార్యము చేయును. అదే ఈ మంత్రగాళ్ళు డబ్బు కొరకు, పేరు ప్రతిష్ఠల కొరకు చేసే పని.  ఇంకా తప్పుడు మార్గములో నడుచుట కొరకునూ, డబ్బు కొరకునూ, పేరు ప్రతిష్ఠల కొరకునూ, జారత్వము కొరకునూ, ఆ విధముగా  సాతాను నడుచుకుంటాడు. సామర్ధ్యమును వారు ఆ విధముగా గుణము లేకుండా ఉపయోగించుకుంటారు. ఆ గుణముతో పాటు ఆ సామర్ధ్యము జరుగుట వచ్చి అది దైవత్వము.

102. కావున యేసు క్రీస్తు కూడా బేతస్థ అను కోనేరు వద్దకు  వచ్చినప్పుడు,

అక్కడికి వెళ్ళి ఎన్నో సం॥లు ఎంతో మంది రోగులు అక్కడ ఉన్నారు. మనమయితే ఏమి చేసి ఉంటాము? మనము అక్కడికి వెళ్ళి నీవు స్వస్థత పొందుము.. నీవు స్వస్థత పొందుము అని అందరిని పంపించియుంటాము. అప్పుడు ఏమి జరిగి ఉండేది? అప్పుడు ఈ థామస్‌ను గొప్పగా చెప్పుకునేవారు అందరూ స్వస్థతను పొంది వెళ్ళిపోయి ఉండేవారు.

103. అయితే యేసు క్రీస్తు ఆ విధముగా చేయలేదు. ఆయన సృష్టి కర్త ఆయన ప్రశాంతముగా వెళ్ళియున్నారు. అక్కడ ఎంతో మంది ఎన్నో సంవత్సరములుగా కాచుకుని ఉన్నారు. అక్కడ ఒకని మాత్రము చూచి నీవు లేచి నీ పడక తీసుకుని వెళ్ళుము అన్నారు. తక్కిన వారి మీద ఆయనకు దయ లేదా? ఆ తండ్రి ఏమి చెప్పాడో దానినే చేశాడు... తండ్రి ఆ ఒక్కడినే స్వస్థపరచమని అనెను. అదే విధముగా ఆ ఒక్కడినే స్వస్థపరచి వానిని పంపించియున్నాడు.

104. అదే గొప్ప సామర్థ్యమును తన ఆధీనములో ఉంచుకొనుట ఇక్కడ దీనిని ఎందుకు చెప్పుచున్నానంటే మనలో సామర్థ్యము వచ్చినదని మనము మన శిరములు ఎత్తకూడదు. మీరు బలవంతముగా ప్రవర్తించవద్దండీ, దేవుని యొక్క సన్నిధికి వెళ్ళి దేవుని యొక్క చిత్తమును గ్రహించండి. దేవుని యొక్క చిత్తానుసారముగా చేయుడి. నీవు ఏమి చెబితే అది జరుగుతుందని దేవుడు చెప్పియున్నాడు. అట్లయితే నీవే నీ యొక్క శిరస్సుగా మారవద్దు. మన యొక్క శిరస్సు క్రీస్తు బ్రెన్‌హాము.

105. ఆయన మన యొక్క శిరస్సు మనము ఆయన యొక్క శరీరముగా ఉన్నాము. ఆయన పెండ్లి కుమారుడు, మనము పెండ్లి కుమార్తె. నీవు అడుగుము, తండ్రీ, నేను ఈ కార్యము చేయుటకు వెళ్ళుచున్నాను ఇది చేతునా అని దేవుని యొక్క సన్నిధిని వేచి యుండి చేయండి. కానా దేశపు వివాహమందు, ఆ విందులో అక్కడ ద్రాక్షారసము తగ్గినప్పుడు యేసు క్రీస్తు సర్వ సామర్థ్యము గల

దేవుడు. అక్కడ వారు మరియమ్మకు చెప్పియున్నారు. ఆమె యేసుకు ఈ విషయమును చెప్పెను. ఆయన వెంటనే ఆ నీటిని ద్రాక్షారసముగా మార్చి యుండవచ్చును. కాని ఆయన తండ్రి యొద్ద నుండి ఆజ్ఞ వచ్చు వరకు వేచియుండెను.

106. ఆ తల్లి చెప్పిన వెంటనే ఆ నీటిని ద్రాక్షారసముగా మార్చి ఇవ్వలేదు. అక్కడ దేవుని వద్ద నుండి ఆజ్ఞ వచ్చునంతవరకు కనిపెట్టుకునియుండెను. అనగా పూర్తి సామర్థ్యమును తన యొక్క ఆధీనములో ఉంచుకొనుట. ఓ స్త్రీ నీకు నాకు ఏమిటి? నా సమయము ఇంకా రాలేదు. అప్పుడు సమయము వచ్చినప్పుడు తండ్రి ఆ దర్శనములు ఇచ్చియున్నాడు. ఆ దర్శనము వచ్చిన వెంటనే ఆ నీటిని ఆ తొట్టెలో నింపమని చెప్పియున్నాడు.

107. కావున మనకు సర్వ అధికారము వచ్చిన తరువాత కూడా మనము దేవుని యొక్క కుమారులుగా, కుమార్తెలుగా ఉన్నాము. మీరు దేవుని సన్నిధి యందు కాచుకుని ఉండుడి. ఆయన వద్ద నుండి ఆజ్ఞ వచ్చిన తరువాత మీరు వెళ్ళి చేయుడి. క్రీస్తు బ్రెన్‌హామ్ కూడా అక్కడికి వెళ్ళి ఏ కార్యమును ఆ విధముగా చేయలేదు. మరణించిన వారి కొరకు, వ్యాధిగ్రస్తుల కొరకు, ఆయన పిలిచినప్పుడు వెంటనే ప్రార్థించలేదు. ఆయన దేవుని వద్ద కాచుకుని ఆ దర్శనము వచ్చు వరకు వేచి యుండేవారు. ఆ దర్శనము కలిగిన తరువాత వచ్చి ప్రార్థించే వారు వెంటనే వారు స్వస్థత పొందేవారు.

108. సమయము ఆలస్యమయితే మీ బిడ్డలను తీసుకుని వెళ్ళి ప్రశాంతముగా వారికి ఏదైనా తినిపించండి పెద్దవాళ్ళకు కూడా ఆకలిగా ఉంటే ప్రశాంతముగా వెళ్ళి ఏమైనా తిని రండి. సహో॥ఆల్ఫన్స్ రాజు, సహో॥సత్య, సహో॥చిత్తూరు శేఖర్ కు చెప్పినట్లయితే వారు ఏర్పాటు చేసెదరు.

109. కావున జీవపుత్ర అను ఒక సహోదరుడు ఉండెను. ఒక దినమున ఆయన తిరుచ్చి వెళ్ళియున్నాడు. అక్కడ కొంతమంది ఒక మృత దేహమును

దహనము చేయుట కొరకు మోసుకొని వెళ్ళుచున్నారు. ఆయన జీవ పుత్రుడు అను అతను నది ఒడ్డున ప్రార్థన చేసుకొనుచూ ఉండెను. ఆయన ఏమి చేశారంటే ఒక ఉద్రేకములో.. వారు హిందువులు, ఇది నిజముగా జరిగిన సంఘటన. ఈయన వెళ్ళి వారు మోసుకుని వెళుచున్న వారిని నిలిపియున్నారు. మీరు ఆ శరీరమును కాల్చవద్దు, ఇప్పుడు నేను ఇక్కడ ప్రార్థన చేయుదను. ఆ శరీరము ప్రాణముతో లేపబడుతుందని చెప్పెను.

110. అప్పుడు ఆయన అరుచుకుంటూ మోకాళ్ళ మీద ప్రార్థన చేయుచూ ఉండెను. "నా నామమున నీవు ఏమి అడిగితే అది ఇస్తాను" అని అన్నావు కదా! "యేసు క్రీస్తు నామములో ప్రార్థించుచున్నాను. దీనికి ప్రాణము వచ్చును గాక!" కాళ్ళు చేతులు కొట్టుకుంటున్నాడు, అరుస్తూ ఉన్నాడు. వారు ఆ యొక్క మృత దేహమును పెట్టుకుని వారు గంటల కొద్దిసేపు కాచుకునియున్నాడు. అక్కడ ఆ శరీరము ప్రాణముతో లేపబడలేదు. తరువాత చూసి ఏమో నా ప్రార్థన దేవునికి వినబడలేదు, దీనిని తీసుకుని వెళ్ళి కాల్చివేయండి అన్నాడు. ఈ శని పట్టిన వాడు ఎక్కడి నుండి వచ్చినాడో లేకుంటే ఎప్పుడో ఈ కార్యము చేసి ఉంటాము ఇంత ఆలస్యమైందో వారు అన్నారు. ఈ నింద క్రీస్తు బ్రెన్‌హాంకు రాకూడదు.

111. దేవుడు నీకు ఆ అధికారమును ఇచ్చియున్నాడు. ఆ నిజమైన గుణముతో దానిని ఉపయోగించండి. దేవుని యొక్క ఆధీనములో ఉండండి. సర్వ శక్తి యొక్క అధికారమును ఇచ్చియున్నాడు. నీవు చెప్పవచ్చు, ఎప్పుడు లేస్తారు? పరిశుద్ధుల యొక్క శరీరము ఎప్పుడు వస్తుంది? నాకు తెలియదు, నా సమయము ఇంకా రాలేదు.

112. క్రీస్తు బ్రెన్‌హామ్‌కు యేసు క్రీస్తుకు ప్రభువు దర్శనములు ఇచ్చియున్నారు కాని నాకు దర్శనములు ఇవ్వడము లేదు వాక్యము మాత్రము చూసి వెళ్ళుచున్నాను. ఎప్పుడు దీనిని నెరవేర్చవలెనో దేవుడు వాక్యమును

చూపును. అప్పుడు అన్నియు జరిగిపోవును.

113. సమయము అధికముగా లేదు, కావుననే మన యొక్క స్వాస్థ్యమును యోర్దానుకు ఇవతలి వైపునే పొందియున్నాము. యోర్దాను ఇవతలి వైపున ఉన్న సజీవులమైన మనము మన యొక్క స్వాస్థ్యమును ఇక్కడే పొందియున్నాము. తొమ్మిదిన్నర గోత్రముల వారి శరీరములు మధ్యాకాశములోనే ఉన్నవి. మనము మధ్యాకాశములోనికి వెళ్ళి శత్రువును జయించి వాని గవినిని స్వాధీనపరచుకొని తిరిగి ఈ లోకమునకు వచ్చియున్నాము. కావున మనకు ఇప్పటికే ఎత్తబడుటకు కావలసిన విశ్వాసము కలదు. మరణించిన పరిశుద్ధులు ఇంకా వారి యొక్క స్వాస్థ్యమును పొందలేదు. మనము శత్రువుల యొక్క గవినిని స్వాధీనపరచుకొనియున్నాము.

114. ఈ లోకమునకు సంబంధించిన మూల పత్రము మన చేతిలోనికి వచ్చియున్నది. యేసు క్రీస్తు చేతిలో ఉన్న ఆ మూల పత్రము క్రీస్తు బ్రెన్‌హాము చేతికి వచ్చియున్నది. ఆ మూల పత్రమును ఇప్పుడు నా (థామస్) చేతికి ఇచ్చియున్నారు. ఇప్పుడు మీ చేతికి కూడా ఇచ్చియున్నారు. ఇప్పుడు నా చేతిలో ఆ మూల పత్రము ఉన్నది! ఇప్పుడు నా చేతిలో ఆ మూల పత్రము ఉన్నది! పరలోకపు దేవుని యొక్క నామములో దీనిని నేను చెప్పుచున్నాను... ఆమేన్.. ఆమేన్.. ఆ అధికారమును మన చేతికి ఇచ్చియున్నారు. కావున ఆ యొక్క మూల పత్రము మీరు పొందియున్నారు.

115. ఆ యొక్క పత్రమే దేవుని యొక్క సర్వాయుధ కవచము ఆ మూల పత్రమే ఆ దేవుని యొక్క సర్వాయుధ కవచము, దేవుని యొక్క సర్వ రక్షణ కవచము ఏమిటి? అది సర్వ రక్షణ కవచము, ఏమిటి దేవుని యొక్క మూల పత్రము ఆ మూల పత్రమే సర్వాయుధ రక్షణకవచము ఆ సర్వ రక్షణ కవచము ఏమిటి? ఆ రెండింటికి అర్థము ఏమిటి? అది దేవుని యొక్క పరిపూర్ణత ఆ మూల పత్రము అది ఒక సర్వ రక్షణ కవచము అది పరిశుద్ధాత్మ యొక్క

పరిపూర్ణత.

116. మూల పత్రము మరియు దేవుని సర్వాయుధ రక్షణ కవచము అనునవి వేరు, వాక్యము వేరు. దేవుని వాక్యము వేరు దేవుని సర్వ రక్షణ కవచము వేరు. సర్వ రక్షణ కవచమే మూల పత్రము. యేసు క్రీస్తు వాక్యము, క్రీస్తు బ్రెన్‌హాము వాక్యము, పెండ్లి కుమార్తెలైన నేను మీరు వాక్యము. వాక్యము జీవింపచేయదు. వాక్యము వాక్యము వలన జీవింపచేయదు. వాక్యము ఒక పెద్ద వాహనము. దానిలో ఇంధనము వేయవలెను లేకుంటే అది పనిచేయదు. అది వెళ్ళుటకు కొంచెము శక్తి అవసరము. ఈ వాక్యము వాక్యముతో వెళ్ళదు. అది వెళ్ళుటకు దానికి కొంత శక్తి అవసరము. పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణతయే ఆ మూలపత్రము. పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణతయే ఆ సర్వ రక్షణ కవచము.

117. మీరు వాక్యముగా మారియున్నారు. మీరు పలుకబడిన వాక్యమును నమ్మియున్నారు. కాబట్టి దేవుడు మిమ్ములను జీవము గల వాక్యముగా మార్చాడు. పలుకబడిన వాక్యము అనగా క్రీస్తు బ్రెన్‌హాము చెప్పిన వాక్యము మాత్రమే కాదు ఇక్కడ చెప్పుచున్న ప్రతి వాక్యము కూడా పలుకబడిన వాక్యమే. ఈ పలుకబడిన వాక్యమును మీరు విశ్వసించునప్పుడు మీరు జీవింపగల వాక్యముగా మార్చబడుచున్నాడు. ఈ వాక్యమును ప్రేరేపించుటకు మీకు జీవమునిచ్చు ఆ సామర్ధ్యము కావాలసియుండెను.

118. మీరు దేవుని యొక్క మెకానిక్స్‌గా మార్చబడియున్నారు. కారు గాని విమానము గాని మరి ఏ ఇతర వాహనములు అయినా గాని అది మెకానిక్స్‌గా ఉన్నది. మెకానిక్స్ ముందుకు వెళ్ళుటకు డైనమిక్స్ అవసరము. కావున వాక్యము మెకానిక్స్‌గా ఉన్నది. వాక్యము ముందుకు వెళ్ళుటకు డైనమిక్స్ అవసరముగా ఉన్నది.

119. డైనమిక్స్ అనగా ఏమిటి? క్రీస్తు బ్రెన్‌హామే ఆ డైనమిక్స్. నీవు వాక్యముగా ఉన్నావు. నీవు జీవింపచేయుటకు, నీ ద్వారా క్రియ చేయుటకు

క్రీస్తు బ్రెన్‌హాము అను ఈ డైనమిక్స్ నీకు అవసరము. ఆ సామర్ధ్యము యేసు క్రీస్తు మరణించిన తరువాత మూడవ రోజు ప్రాణముతో లేపినది. అదే సామర్ధ్యము క్రీస్తు బ్రెన్‌హాము మరణించిన తరువాత మూడవ రోజు ప్రాణముతో లేచిన సామర్ధ్యము అది యేసు క్రీస్తును క్రీస్తు బ్రెన్‌హామును జీవింప చేసిన ఆ యొక్క సామర్ధ్యము ఈ రోజు మీ పై కుమ్మరింపబడినది. ప్రభువు నామమునకు స్తోత్రము కలుగునుగాక! హల్లెలూయా.. హల్లెలూయా... దేవుడు ఆ మృత్యువును జయించునట్లు చేసి మధ్యాకాశమునకు వెళ్ళి శతృవు గవినిని స్వాధీన పరచుకొని తరువాత మన యొక్క స్వాస్థ్యమును మనము పొందుటకు మనలను తిరిగి తీసుకుని వచ్చియున్నారు.

120. కావున ఈ కూటము ముగించబడిన తరువాత మీరు మీ యొక్క ఇంటికి వెళ్ళిపోతారు. మీ యొక్క జీవితము పవిత్రము పవిత్రముగా ఉండనీయండి. మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోయిత తరువాత మీ యొక్క జీవితము ప్రతి రోజు ప్రభువుకు పరిశుద్ధముగా పరిశుద్ధముగా పరిశుద్ధముగా ఉండనీయండి. ప్రతి దినము ఉదయమే లేచినప్పుడు ప్రార్ధన చేసేటప్పుడు ప్రభువుకు పరిశుద్ధము! ప్రభువుకు పరిశుద్ధము! ప్రభువుకు పరిశుద్ధము! అని చెప్పండి.

121. మీరు ఒక తప్పు చేయు పరిస్థితి ఏర్పడినప్పుడు మీరు ప్రభువుకు పరిశుద్ధము! ప్రభువుకు పరిశుద్ధము! ప్రభువుకు పరిశుద్ధము! అని చెప్పండి మీరు వెళ్ళిన తరువాత ప్రభువుకు పరిశుద్ధముగా జీవించి మరణించిన పరిశుద్ధులు ప్రాణముతో లేపబడి మీకు కనబడుటకు ఎదురుచూడుడి. మీరు కూడా కనురెప్ప పాటున రూపాంతరము చెంది వారితో కూడా మహిమలో ఎత్తబడుటలో వెళ్ళెదరు.

122. ఇది ఆఖరు కూటము మరియు నా యొక్క ఆఖరి సలహాను మీకు ఇచ్చుచున్నాను. అన్ని బహిరంగముగా చెప్పలేకపోవుచున్నాను. సమయము లేదు

కాబట్టి త్వరగా ముగించుటకు ప్రయత్నము చేయుచున్నాను. ఈ ఆఖరి సేవ యొక్క ఉద్దేశ్యము మూడు దర్శనములలో దాగియున్నది. యెహోషువా యొక్క సేవ మూడు దర్శనములలో దాగియున్నది.

123. ఈ దినము ఈ మూడు దర్శనములు నెరవేర్చి ముగించబడనవి. ఈ మూడు దర్శనములో అన్ని సేవలు దాగియున్నవి. అదే యెహోషువా యొక్క సేవ యెహోషువా యొక్క సేవలో ఏమి జరిగినది? అక్కడ రెండు భాగములు కలవు. అక్కడ జనులు వారి యొక్క స్వాస్థ్యమును పొందియున్నారు. ఇశ్రాయేలు జనులులో ఎన్నుకొనబడిన వారు వారి స్వాస్థ్యమును పొందియున్నారు.

124. అక్కడ యెహోషువా ఎన్నుకొనబడిన వారికి వారి యొక్క స్వాస్థ్యమును ఇచ్చియున్నారు. యెహోషువా ఎన్నుకొనబడిన వారికి వారి యొక్క స్వాస్థ్యమును పంచి ఇచ్చియున్నాడు. ఆ సమయము నందు ఇంకొక సేవ ఏమిటి? అక్కడ యెర్ధాను దాటిన తరువాత అక్కడ ఉన్న అమోరీయులందరినీ యెహోషువా నాశనము చేసియున్నాడు. మోషే సమయములో కూడా వారు యోర్ధాను నది వద్దకు వచ్చియున్నారు కాని దానిని స్వాస్థ్యముగా పొందలేకపోయారు అంటే అవిశ్వాసులు వారు మరణించవలెను. అక్కడ అమోరీయుల యొక్క అక్రమము ఇంకను సంపూర్ణము కాలేదు.

125. క్రీస్తు బ్రెన్‌హాము కాలములో పెండ్లి కుమార్తె తన స్వాస్థ్యమును పొందలేదు ఎందుకనగా అప్పుడు పెండ్లి కుమార్తె రూపించబడలేదు. అప్పుడు ముద్రల రహస్యము బయలుపరచబడలేదు. తీర్పు తీర్చబడలేదు. ఎందుకు? అక్కడ అమోరీయుల అక్రమము సంపూర్తి కావలెను. ఇప్పుడు చూడుడి, ఈ దినము పెండ్లి కుమార్తె ఎత్తబడుటకు వెళ్ళవలసిన విశ్వాసమును పొందుకొనియున్నది. పెండ్లి కుమార్తె ఎత్తబడుటకు సిద్ధముగా ఉన్నది ఎందుకనగా దేవుడు ఆ సామర్థ్యమును పెండ్లి కుమార్తెలో ఉంచియున్నాడు.

126. కాబట్టి ఈ లోకము కూడా నాశనమునకు తయారుగా ఉన్నది.

చెప్పుటకు సమయము లేదు. అక్టోబర్ నెలలో హిందూ పత్రికలో 26వ తేదీన ఒక అంశమును ప్రచురించియున్నారు. పోప్ డార్విన్ సిద్ధాంతము నిజమని చెప్పియున్నారు. అన్ని కాథలిక్ పాఠశాలల్లోనూ మరియు కళాశాలల్లోను డార్విన్ సిద్ధాంతమును భోదించమని చెప్పియున్నాడు. ఈ కూటములు ముగిసిన తరువాత మీరు చూడవచ్చు.

127. తరువాత, "విడుదల" అను పత్రికలో 1996వ సం॥లో 29వ తేదీన వచ్చినది. డార్విన్ సిద్ధాంతమును పోప్ అంగీకరించారు. పోప్ చెప్పడము వలన ఏమి జరిగిందంటే..అది విజ్ఞానమునకు వచ్చినటువంటి గొప్ప జయము. అది విశ్వాసమునకు జ్ఞానమునకు మధ్య ఉన్నది. ఆది జ్ఞ్యానమును ఎదుర్కొనే విశ్వాసము. జ్ఞానము విశ్వాసము మీద జయము సాధించినది కాబట్టి జ్ఞానమే గొప్పదని చెప్పుచున్నారు.

128. పోప్ ఎవరు? కాథలిక్ సంఘము యొక్క నేత. ఆయనకు నాకు ఎటువంటి శతృత్వము లేదు. ఇప్పుడు యుద్ధము ఆయనలో ఉన్న ఆత్మకు మరియు నాలో ఉన్న ఆత్మకు. ఆయన ఆ పత్రికలో చెప్పియున్నాడు. ఆయనకు జ్ఞానము ఉంటే ఆలోచించి ఉండవచ్చును. జంతువుకు వట్టి శరీరము, ప్రాణము మాత్రమే ఉన్నది. జంతువుకు ఆత్మ లేదు. మానవునికి మాత్రమే ఆత్మ, శరీరము, జీవము కలదు. కావున కోతి నుండి మానవుడు వచ్చియుంటే కోతిలో లేనటువంటి ఆ ఆత్మ మానవునికి ఏ విధముగా వచ్చినది? ఈ ప్రశ్న ఈ చిన్న గదిలో మీకు అడుగబడుచున్నది. ఈ ప్రశ్నకు పోప్ సమాధానము చెప్పి తీరవలెను. లేకపోయినట్లయితే పరలోకము నుండి తీర్పు తీర్చబడుతుంది. పోప్ కు.... (అందరూ ఆనందముతో హల్లెలూయా అని చప్పట్లు కొడుతూ ఉన్నారు).

129. ఇది నా యొక్క వ్యక్తిగత సవాలుగా తీసుకొనుచున్నాను. అక్కడ పోప్ వాక్యము ద్వారా చెప్పియున్నాడు, దీని ద్వారా పోపు దేవుడు మానవులను సృష్టించియున్నాడు అను దానిని నిరాకరించియున్నాడు. (థామస్ గారు దీనిని

ఘర్జనతో చెప్పుచున్నారు) పోప్ చేసినది తప్పు అని నేను నా యొక్క వాక్యము ద్వారా కాదు నా యొక్క సామర్థ్యము ద్వారా ఋజువు పరచబోవుచున్నాను. దేవుని యొుక్క సామర్థ్యము చేత పోప్ చెప్పునది తప్పు అని నిరూపించబోవుచున్నాను. ఇది నేను సర్వశక్తి గల దేవుని యొక్క నామములో చెప్పుచున్నాను. (సంఘములో అందరూ హల్లెలూయా అనుచూ ఉజ్జీవముతో అరచెను).

130. పోప్ కాథలిక్ సంఘమునకు పెద్ద నేత. ఈ ప్రపంచములో ఉన్న ధనమంతా ఆయనకు ఉండవచ్చు. ఆయనకు మంచి మద్దతు ఉండవచ్చు. కాని నేను పేదవాడిని. నాకు ఎవరి మద్దతు లేదు, కాని నా దగ్గర ఒకటి మాత్రమే ఉన్నది. నా దగ్గర దేవుని యొక్క వాక్యము కలదు. నా వద్ద దేవుని యొక్క వాక్యము ఉన్నది. పరలోకపు దేవుడు నా యొక్క హృదయములో ఉన్నాడు.

131. మోషే ఫరో యెద్దకు వెళ్ళినప్పుడు ఫరో వద్ద అనేక ఈటెలు పట్టుకొనిన వేల కొలది సైన్యము కలదు. కాని మోషే మాత్రము ఒక చేతి కర్ర సహాయముతో వెళ్ళియున్నాడు. ఫరో వద్ద గొప్ప సైన్యము ఉన్నది. మోషే వద్ద కర్రలో దేవుడు ఉన్నాడు, ఆయన యొక్క హృదయములో దేవుడు ఉన్నాడు. మోషే దేవుని హస్తములో ఉన్న ఒక మనుషునిగా ఉండెను. అప్పుడు అది ఏ విధముగా జరిగేనో, ఇప్పుడు అదే జరుగుచున్నది. ఆమేన్... లోకములో ఉ న్నది అంతయూ నా పాదముల క్రిందకు రావలసియున్నదని చెప్పుచున్నాను. (థామస్ గారు దీనిని ఘర్జనతో చెప్పుచున్నారు) దేవుడు ఒక మనుష్యుని ద్వారా ఐగుప్తు దేశమునే కదిలించియుంటే ఈ సామాన్య మనిషి అయిన థామస్ ద్వారా ఈ లోకమును కదిలించుట జరుగుతుంది.

132. మోషే ఒంటరి వ్యక్తి . అయితే నేను ఒక్కడిని కాను, దేవుడు నాకు ఒక చిన్న మందను ఇచ్చియున్నాడు. (సంఘము ఆమేన్ అనుచున్నది) వారు

వారి యొక్క జీవితమును త్యాగము చేసి నా వెనుక ఉన్నారు. మనము మరణించము. మనము మరణించలేము. ఇప్పటికే మనము మరణమును జయించాము. ఏమైనా రానీయుడి. విశ్వాసములో దృఢంగా ఉండండి. ఎందుకు చెప్పుచున్నానంటే, అన్నం ఉడికినదా అని చూడవలెనంటే ఒక మెతుకు తీసుకుంటే సరిపోతుంది. క్రీస్తే మన యొక్క (నాయకునిగా) నేతగా ఉన్నాడు. పోప్ ఆ విధముగా చెప్పియున్నట్లైతే వాని నిమిత్తము ఏ తప్పు చేయనటువంటి అనేకులైన కాథలిక్ సంఘములో ఉన్న వారు నాశనమునకు సిద్ధముగా ఉన్నారు.

133. ఇది అక్టోబరు నెలలో వచ్చిన సందేశము. అలాగునే డిసెంబరు 5వ తేదీన వచ్చిన వార్త ఏమిటి? ఇది కూడా హిందూ పత్రికలో వచ్చినది. కాంట్రబెరీ యొక్క ఆర్చ్ బిషప్ వాటికన్ నగరమునకు వెళ్ళి పోపును కలుసుకున్నాడు. ఈ ఆర్చ్ బిషప్ కాంట్రబెరీ ఎవరు? ఆయన యునైటెడ్ కింగ్ డమ్ యొక్క మొదటి ప్రతినిధి.

134.మన దేశమునకు మొట్టమొదటి ప్రతినిధి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ. ఆయన మన రాష్ట్రపతి. అమెరికా దేశపు మొదటి ప్రతినిధి క్లింటన్. ఇంగ్లాండు దేశము డెమోక్రటిక్ దేశము అయినప్పటికీ అక్కడ రాణి కాదు, ఆర్చ్ బిషప్ కాంట్రబెరీ మొదటి ప్రతినిధి. ఆర్చ్ బిషప్ కాంట్రబెరీ యే యునైటెడ్ కింగ్డమ్ యొక్క మొదటి ప్రతినిధి. ఆయన ఒక ఇంగ్లాండు దేశమునకు మాత్రమే మొట్టమెదటి ప్రతినిధి కాదు, పూర్తి ప్రొటెస్టెంట్ సంఘములన్నింటికీ ఆయన మొట్టమొదటి వ్యక్తి.

135.ఇది ఆ విధముగా ఉంటే, ఆర్చ్ బిషప్ కాంట్రబెరీ నిజమైన విశ్వాసిగా ఉండి ఉంటే, పోప్‌కు ఒక ఉత్తరము రాసి ఉండవచ్చు. ఒక సలహా ఇచ్చి ఉండవచ్చు. నీవు చెప్పిన కార్యము సృష్టికిని దేవుని యొక్క పరిశుద్ధ గ్రంథమునకు విరోధమైన కార్యమని. కానీ ఈయన వెళ్ళి దేవుని యొక్క సృష్టికి దేవుని యొక్క పరిశుద్ధ గ్రంథమునకు విరోధముగా చెప్పినటువంటి ఆ పోప్ దగ్గరకు వెళ్ళి

ఆయనతో పాటు ఇతనూ చేతులు కలిపెను . ఇదే మొట్టమొదటి సారిగా వాటికన్ సిటీలో ఇద్దరూ కలవడము. దీని వలన ఏమి జరిగినది అంటే ఆర్చి బిషప్ కాంట్రబెరీ పోప్ తో కూడా చేతులు కలిపియున్నాడు. దీని ద్వారా ప్రొటెస్టెంట్ సంఘములన్నియు కాథలిక్ సంఘములన్నియు ఒకటిగా కలిసి పాపములో పడ్డారు.

136. అది ఎందుకు ఇప్పుడు జరగవలెను? అది ఎందుకు ఇప్పుడు జరుగవలెను? అమోరీయుల యొక్క పాపము పూర్తి గావింపబడినది. కావున ఈ లోకము అంతా దేవుని యొక్క తీర్పుకు సిద్ధముగా ఉన్నది. పరలోకము నుండి దిగి వచ్చిన సామర్ధ్యము చేత అధికారము చేత దేవుడు ఈ యొక్క క్రైస్తవుల మీద తన యొక్క తీర్పును తీర్చును గాక!

137. ఈ సమయమున నేను చెప్పుచున్నాను, నేను చెప్పిన వాక్యము సత్యము అని, ఈ రోజులలో ఏదో ఒక రోజు జరిగి తీరుతుంది. వేలూరులో జరిగిన సంఘటన ఇది, వర్షము కురియుచున్నది, వర్షము ఆగిపోవునుగాక అనిన వెంటనే వర్షము నిలిచిపోయినది. వర్షము కురవకూడదు అని చెప్పిన వెంటనే నిలిపివేసిన దేవుడు క్రైస్తవుల మీద తీర్పు తీర్చబడుతుంది అని నేను చెప్పిన వెంటనే తప్పకుండా తీర్పు తీర్చును.

138. ఓ.. క్రీస్తు బ్రెన్‌హామ్, నీ కొరకు నా యొక్క జీవితమును త్యాగము చేసి నీ ముందు నిలబడియున్నాను. నీ వాక్యము కొరకు, నీ నామము యొక్క మహిమ కొరకు నేనును నాతో కూడా ఈ చిన్న మంద నీ ముందు నిలబడియున్నావు.

139. నీవు వాగ్ధానము చేసి ఉన్నావు నీవు ఏమి చెప్పెదవో అది జరిగి తీరుతుందని. ఇది చెప్పుము, ఇది జరుగును అని నీవు చెప్పియున్నావు. వాక్య ప్రకారముగా నడుచుకొను దేవుడవు నీవు. ఆకాశము భూమి గతించినా నీ మాట గతించదు. (మత్తయి 24:36) ఈ క్షణము వరకు నీ నామము కొరకు,

నీ వాక్యము కొరకు ఇక్కడ నిలబడియున్నాము. ఇప్పుడు ఇది నీ సమయము, నా కొరకు నా చిన్న మంద కొరకు నీవు నిలబడవలసియున్నది. ఆమేన్.... ఆమేన్... అన్ని ముగింపబడినవి.

140. ఈ దినము నుండి మీరు లాస్ ఏంజల్స్ పట్టణము సముద్రములోనికి వెళ్ళిపోవుట కొరకు మీరు ఎదురు చూడవచ్చు. (సంఘము హల్లెలూయా అనుచున్నది) దేవుని చిత్తము నెరవేర్చబడునుగాక! కేవలము క్రీస్తు బ్రెన్‌హామ నామము గొప్పగా హెచ్చింపబడుట కొరకు మాత్రమే. నా సహోదరి సహోదరుడా ఇక సమయము లేదు. ఈ లోకము అంతా నాశనము చేయబడుటకు సిద్ధముగా ఉన్నది. ఈ లోక కార్యములన్నియు విడిచిపెట్టి మీరు ఎత్తబడుటకు సిద్ధము కండి.

141. మీ కుటుంబములో ఎటువంటి మనస్పర్ధలు వద్దు. భార్య భర్తల మధ్య మంచి అవగాహన ఉండవలెను. తల్లిదండ్రులు బిడ్డల మధ్య మీరు ఏక మనస్సుతోను, ఐక్యముతోను ఉండుడి. ఎందుకు? మన తండ్రి అయిన బ్రెన్‌హామ ఇంటికి వచ్చియున్నాము. కాబట్టి పరలోకములో అక్కడ ఎటువంటి గొడవలు ఉండవు. అక్కడ పరలోకములో ఎటువంటి గందరగోళము లేదు. మీరు ఈ లోకము నుండి వచ్చినారు. ఇక్కడ పరలోకమునకు వెళ్ళుచున్నాము.

142. మీరు గృహమైన లోకము నుండి పరలోకమునకు వచ్చియున్నారు. ఈ పరలోకము నుండి తిరిగి మీరు లోకమునకు వెళ్ళెదరు, ఎందుకనగా లోకము నుండి పరలోకముకమునకు వెళ్ళుట కొరకు. ఈ లోక సంబంధమైన వ్యక్తులుగా వచ్చారు. కాని ఇక్కడ నుండి వెళ్ళునప్పుడు పరలోక సంబంధమైన వ్యక్తులుగా ఇక్కడి నుండి వెళ్ళబోవుచున్నారు.

143. సహోదరుల మధ్య ఎటువంటి చేదు లేకుండా ఉండునుగాక! భార్య భర్తల మధ్య ఉన్న చేదు తొలగిపోవునుగాక! తల్లిదండ్రుల మధ్య బిడ్డల మధ్య ఉన్న చేదు తొలగిపోవునుగాక! సంఘములో సేవకునికి విశ్వాసులకు

మధ్య ఉన్నటువంటి చేదు తొలగిపోవునుగాక! విడిపోయిన కుటుంబములు తిరిగి కలుసుకొనును గాక! విడిపోయిన సంఘములు తిరిగి మరలా ఒకటైపోవునుగాక! ఇదే పరలోకపు తండ్రి యొక్క చిత్తము... ఆమేన్..

144. ఒక్కటి మాత్రము గ్రహించండి. నీవు ఎవరైనా అయి ఉండవచ్చు మరియు నీవు ఎవరైనా అయి ఉండవచ్చు. ఈ దినము నుండి భార్య భర్తలు ఇద్దరూ సమాధానముగా లేకపోతే మీరు తండ్రియైన బ్రెన్‌హామ్ యొక్క ఇంటిలో లేనట్లు అర్ధము. తల్లి తండ్రులు బిడ్డల మధ్య సమాధానము లేదంటే మీరు తండ్రి బ్రెన్‌హామ్ గృహములో లేరు.

145. అక్కడ సేవకుడు విశ్వాసులు ఏక మనసుతో లేకపోతే తండ్రి బ్రెన్‌మామ యొక్క గృహములో లేరు. మీరు తండ్రి బ్రెన్‌హామ్ గృహములో ఉన్నారా? బయట ఉన్నారా? అది మీకు సంబంధించు విషయము. కాని ఒక కార్యము చెప్పుచున్నాను. నేను దీనిని మీకు పరలోకపు దేవుని నామమున చెప్పుచున్నాను. తండ్రి బ్రెన్‌హామ్ అయిన నావ లోనికి రాని వారి మీద దేవుని తీర్పు తీర్చబడుతుంది. మిమ్ములను మీరు తగ్గించుకుని సమాధానముగా జీవించుడి.

146. దేవుని వలన ఎన్నుకొనబడిన జనులైన మీరు మీ యొక్క స్వాస్థ్యమును పొందుటకు సిద్ధముకండి. ఈ లోకము నాశనమునకు సిద్ధముగా ఉంది. కావున ఇంకా అనేక కార్యములు కలవు. ఈ కార్యము జరిగినప్పుడు అక్కడ మలేషియా దేశములో ఒక కార్యము జరిగినది.

147. అక్కడ తైవన్ దేశములో ప్రభుత్వములో పనిచేయు ఒక అధికారి మరియు ఇంకొక వ్యక్తితో కలిసి, వాళ్ళిద్దరూ వివాహము చేసుకున్నారు. ఇద్దరు పురుషులు ఈ సొదొమ యొక్క పాపము కొరకు అక్కడ ఉన్న ఆ ప్రభుత్వము వారి యొక్క వివాహమునకు అన్ని ఖర్చులు భరించియున్నది. ఈ లోకము నాశనమునకు సిద్ధముగా ఉన్నది. అప్పుడు సొదొమ గొమొర్రా పట్టణమును

దేవుడు నాశనము చేసినప్పుడు, సొదొమ పాపము పూర్తి అయినది. ఇప్పుడు ఈ లోకమును నాశనము చేయుటకు ముందు అదే సొదొమ పాపము పూర్తి గావించబడినది.

148. కొన్ని దినములకు ముందు ఇక్కడ తమిళనాడులో జరిగినటువంటి ఆ కార్యము ఏమిటి? చిదంబరం అనే ప్రదేశములో జాన్ డేవిడ్ అను మెడికల్ విద్యార్థి చేసిన కార్యము ఏమిటి? అక్కడ మొదటి సంవత్సరము చదివే విద్యార్థి దగ్గరకు వచ్చి ఆ విద్యార్థి తన గదికి తీసుకుని వెళ్ళి ఆ విద్యార్థితో సొదొమ పాపము చేయుటకు ఆ విద్యార్థిని బలవంతము చేసియున్నాడు. ఆ మొదటి సంవత్సరము విద్యార్థి పాపమునకు ఒప్పుకొనకపోయినప్పుడు ఈ మూడవ సంవత్సరము చదివే విద్యార్థి (జాన్ డేవిడ్) కొట్టి చంపియున్నాడు. ఆ చనిపోయిన విద్యార్థి యొక్క శరీరమును అనేక ముక్కలుగా చేసి అక్కడక్కడ ఒక్కొక్క ముక్క పారవేశాడు. దాని గూర్చి మనకు ఏమి లేదు. ఒక క్రైస్తవ పిల్లవాడు సొదొమ పాపము చేయుటకు వెళ్ళియున్నట్లైతే చూడుడి, ఏ స్థితికి వచ్చియున్నదో!

149. ఈ సంఘటన ఒక బయటపడిన ఒక అన్నపు మెతుకు వంటిది. ఇది అంతా పాపముతో నిండిపోయి ఉన్నది. కావున ఇవన్నీ సూచనలు. ప్రభువు చెప్పియున్నారు, ఈ లోకములో ఏమైనా కార్యము జరుగుచున్నయెడల పరిశుద్ధ గ్రంథము ద్వారా అది దేనికి అని తెలుసుకొనుము. సొదొమ గొమొర్రా పట్టణము నాశనమగుటకు మునుపు అక్కడ సొదొమ పాపము నిండియున్నది. అప్పుడు దేవుడు మానవ శరీరమును ధరించి వచ్చియున్నాడు. ఇప్పుడు కూడా అదే జరుగుతూ ఉన్నది.

150. కావున ఇప్పుడు సొదొమ దినములయందు దేవుడు శరీరధారిగా వచ్చియున్నాడు. అప్పుడు అది జరిగిన యెడల ఇప్పడు ఈ అంతిమ సమయమునందు కూడా దేవుడు ఒక మానవ శరీరములో వచ్చియున్నాడు. ఇదే ఉపేక్షించబడినటువంటి ఒక సూచన.

151. ఇక్కడ దేవుని యొక్క బిడ్డలు వారి స్వాస్థ్యమును పొందుచున్నారు. అదే ఆ గుడారపు దర్శనము నెరవేర్చబడుట. ఈ లోకము ఏ విధముగా తీర్పు తీర్చబడుతుంది? తక్కిన రెండు దర్శనముల ద్వారా తీర్పు జరుగబోతుంది. గుడారపు దర్శనము మీకు తెలియును. దానిని ఇప్పుడు నేను చెప్పను. క్రీస్తు బ్రెన్‌హామ అక్కడ కూటములు ముగించారు. అందరూ అక్కడ నిలబడియున్నారు, క్రీస్తు బ్రెన్‌హామ గుడారము పై భాగమునకు తీసుకువెళ్ళబడియున్నారు, అక్కడ నుండి చూచినప్పుడు బలిపీఠము మీద ఒక తెల్లటి కంచె 4 అడుగుల ఎత్తుకు వేయబడియున్నది. దాని లోపల కలపతో చేయబడిన చిన్న గది ఉన్నది.

152. అప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ ఆకాశములో నిలబడియున్నాడు. ఆయన ప్రక్కన దేవుని యొక్క దూత నిలబడియున్నాడు. అక్కడ చూచినప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ తలపై ఉన్నటువంటి ఆ యొక్క అగ్ని స్తంభము ష్.. ష్..... అను శబ్ధముతో ఆయన తలపైనుండి ఆ కొయ్య కలపతో చెయ్యబడినటువంటి ఆ గదిలోనికి వచ్చియున్నది. అది చూచినప్పుడు అక్కడి జనులందరూ ప్రార్ధన కొరకు నిలబడియున్నాడు. అక్కడ ఆపైన క్రీస్తు బ్రెన్‌హామ నిలబడియున్నారు.

153. ఆ మొదట ఒక స్త్రీ ఒక స్ట్రెచ్చర్ మీద పడుకున్నది. అనేక (20) సంవత్సరములుగా ఆమె ఆ పడక పైనే పడుకుని ఉన్నది. వెనుక ఒక పురుషుడు వచ్చి అతని భుజములో రెండు కర్రలు పట్టుకుని నిలబడియున్నాడు. ఆ సమయమునందు అప్పుడు ఆ కూటమిలో ఒక బలమైన వ్యక్తి వచ్చి ఆ ద్వారమును తీసి ఆ కొయ్య పలకతో చెయ్యబడిన ఆ గది యొక్క తలుపును తీసి ఈ స్ట్రెచ్చర్ మీద ఉన్న స్త్రీని లోపల వేసి తలుపు వేసియున్నారు.

154. కొంచెము సమయము తరువాత ఆ స్ట్రెచ్చర్ పై పడుకుని లోపలికి వెళ్ళిన స్త్రీ ఆ స్ట్రెచ్చర్ మీద నుండి దిగి ఇన్ని సంవత్సరములు నన్ను సాతాను కట్టివేశాడు, నేను ఇప్పుడు విడుదల పొందియున్నానని ఆమె స్ట్రెచ్చర్ను తోసుకుంటూ వచ్చియున్నది. అప్పుడు నేను బంధింపబడి ఉన్నాను. ఇప్పుడు

విడిపింపబడ్డాను అన్నది. కావున నేను జూబిలీ బూర ఊదుచున్నాను. తూ... తూ... తూ... ఆ స్త్రీ అక్కడ జూబ్లీ బూర మ్రోగించుచూ వచ్చినది. నేను బంధీగా ఉన్నాను, నాలో అన్ని కొరతలు ఉన్నాయి, నేను పరిపూర్ణత పొందాను, నేను మనుష్యునిగా ఉన్నాను, నేను క్రీస్తుగా మార్చబడియున్నాను. నేను మట్టికి వెళ్ళవలసిన వాడిని నేను పరలోకమునకు సంబంధించిన వ్యక్తిగా మారితిని. నేను భూమిలో ఉన్నాను. ఏమ్మా! ఎలా జరిగినది? సాక్ష్యము చెప్పు, ఇది ఎలా జరిగినదో నాకు తెలియదు.

155. మరొక వ్యక్తి వచ్చుచున్నాడు తూ... తూ... తూ... ఆయన కర్రల సహాయముతో నడచుచు వచ్చుచున్నాడు. సాతాను ఇన్ని సంవ్సరములు నన్ను కుంటి వానిగా చేసియున్నాడు. ఇప్పుడు నేను విడుదల పొందియున్నాను అని జూబిలీ బూర మ్రోగించుచూ వచ్చెను. ఆ దర్శనమే ఈ రోజు మీ కళ్ళ ముందు నెరవేర్చబడినది. మీరు మీ యొక్క స్వాస్థ్యమును పొందారు.

156. సరే, ఇక్కడ ఆ నాలుగు అడుగుల తెల్లటి ఆ కంచె దేనిని సూచించుచున్నది అనగా నాలుగు ముద్రలను అది సూచించుచున్నది. ఆ నాలుగు ముద్రల లోపల ఏమి దాగి ఉన్నది? ఏడు సంఘకాలములు ఉన్నవి. ఆ తెరకు ఇవతలి వైపు నాలుగు ముద్రలు - ఏడు సంఘ కాలములు ఉన్నవి. ఏడు సంఘ కాలముల వరకే క్రీస్తు బ్రెన్హామ్ము మనలను నడిపించియున్నారు.

157. కావున ఆ కొయ్య పలకతో నిర్మింపబడిన గది దేనిని సూచిస్తుంది?. ఆ కొయ్యతో నిర్మింపబడిన గది పొడవు, వెడల్పు, ఎత్తు సమానముగా ఉన్నవి. అది మహా పరిశుద్ధ స్థలమును సూచించుచున్నది. అది అతి పరిశుద్ధ స్థలమును సూచించుచున్నది. ఆ తెరకు ఇవతలి వైపున ఏడు సంఘకాలములు ఉన్నవి. ఈ తెరకు ఇవతల వైపున ఉన్న కార్యములన్నీ యోహాను పత్మాసు ద్వీపములో చూచియున్నాడు. ఈ సంఘటనలన్నీ ఎక్కడ జరుగుచున్నాయి? యోహాను వాటిని పరలోకములో చూచియున్నాడు. ఆ కొయ్యపై ఉన్నటువంటి గది అతి పరిశుద్ధ

స్థలమును సూచించుచున్నది. దానిలోనే షకిన మహిమ ఉన్నది. లవొదకయ సంఘ కాలములో జీవించిన వారిని ఒక్కొక్కరిగా ఆ బలశాలియైన దూత ఆ కొయ్యి గదిలోనికి పంపియున్నాడు అనగా అతి పరిశుద్ధ స్థలములోనికి పంపియున్నాడు, అనగా పరలోకమునకు పంపియున్నాడని అర్థము.

158. క్రీస్తు బ్రెన్‌హాము కాలములో ఇది ప్రవచనముగా ఉన్నది. దానిని వారు అర్థము చేసుకొనలేకపోయిరి. కాని ఇప్పుడు ఇది చరిత్రగా మారిపోయినది. ఇది మీ యొక్క అనుభవముగా ఉన్నది. హల్లెలూయా... ఈ గుడార దర్శనములో ఆఖరి ఘట్టాన్ని ఇప్పుడే నేను తెలుసుకున్నాను. అది ఈ లోకములో నుండి పరలోకమునకు వెళ్ళుట.

159. బాప్తిస్మమిచ్చు యోహాను కాలములో అక్కడ పన్ను వసూలు చేసేవారు, వేశ్యలు దేవుని రాజ్యములో ప్రవేశించియున్నారు. కాని రాజ్యములో ప్రవేశించవలసిన వారు అపవిత్రులయిరి. కాని, ఈ (థామస్) యోహాను కాలములో మీరు పరలోక రాజ్యములో ప్రవేశించియున్నారు. రాజ్యములో ప్రవేశించుటకు యోగ్యులైన క్రైస్తవులను వదిలేసి దేవుడు మిమ్ములను ఎన్నుకున్నాడు. ఇన్ని దినములు చెప్పినటువంటి కార్యములు ఈ దర్శనముతో కూడా కలియుచున్నదా? లేదా?

160. ఈ దర్శనమును క్రీస్తు బ్రెన్‌హాముకు ఇచ్చినటువంటి దేవుడు క్రీస్తు బ్రెన్‌హాముతో కూడా ఉన్నాడు, క్రీస్తు బ్రెన్‌హాము లోపల కూడా ఉన్నాడు. కావున నేను మోషేతో ఉన్న విధముగా నీతో కూడా ఉంటాను. మోషేతో ఉన్న దేవుడే యెహొషువాతో కూడా ఉన్నాడు. అప్పుడు మోషే అయిన క్రీస్తు బ్రెన్‌హాములో ఉన్నటువంటి ఆ దేవుడే ఈ యెహొషువా అయిన ఈ యొక్క దూత (థామస్) లో ఉన్నాడు.

161. కావున ఇది దేవుని బిడ్డలకు సంబంధించిన సేవ. ఇప్పుడు మనము మన యొక్క స్వాస్థ్యమును పొందియున్నాము. ఇప్పుడు తీర్పు తీర్చుడము

ఉన్నది. ఇది కూడా యెహోషువా సేవనే. ఇప్పుడు గుడార దర్శనము ముగించబడినది, ఈ రెండు దర్శనములు క్రీస్తు బ్రెనాము పుస్తకములలో ఉన్నవి. ఆ కొటేషన్ను పుస్తకము లో చదివియున్నాను, నేను ముఖ్యమైన వాటిని చెబుతాను.

162. ఇప్పుడు యెహోషువా సేవను గూర్చిన దర్శనము. ఇప్పుడు గుడార దర్శనము ముగించబడినది, ఈ గుడార దర్శనము విశ్వాసులు కొరకు ఉన్నది కావున ఇది రెండు దశల్లో నెరవేర్చబడుతుంది. అదే మూడవ ఈడ్పు, దాని యొక్క ఉద్దేశ్యము ఏమిటనగా మానవుడు క్రీస్తుగా మార్చబడుట మరియు భూలోకములో ఉన్న మానవుడు పరలోకమునకు వెళ్ళుట. ఏడు సంఘకాలములు గూర్చి చెప్పునప్పుడు ప్రవక్తగా ఈ లోకములో మానవునిగా ఉన్నారు కాని మూడవ ఈడ్పు కాలములో ఆ ముద్రలు విప్పు సమయమునందు ఆయన క్రీస్తుగా మార్చబడి సూర్యునిలో నిలబడియున్నాడు.

163. ఇన్ని దినములుగా ఈ లోకములో ఉన్న మనము మానవులుగా ఉంటిమి, మనము మూడవ ఈడ్పు లోనికి రావడము వలన ఇప్పుడు పరలోకములో ఉన్నాము. మనము మట్టికి సంబంధించిన వారము ఇప్పుడు పరలోకమునకు సంబంధించిన వారిగా మారియున్నాము.

164. కావున... మానవుడు ఏ విధముగా క్రీస్తుగా మార్చబడతాడు? ఈ భూలోకము నుండి పరలోకమునకు ఏ విధముగా వెళ్ళగలడు? ఎవరు చెప్పలేరు. దేవుని యొక్క గొప్ప సాధన ఇది.

165. ఇక్కడ మీరు సీతాకోక చిలుకను చూడవచ్చు. దాని కంటే తక్కువ స్థితిలో ఉన్నప్పుడు గొంగళి పురుగు అనెదము. దానిని గొంగళిపురుగు అని చెబుతాము. అది మట్టి, ఆకులు అవన్నీ తిని దానిలోనే అతుక్కుని ఉంటుంది. అది తన చుట్టూ ఒక గూటిని నిర్మించుకుంటుంది. ఒక గూటిని నిర్మించుకుని దానిలోనికి వెళుతుంది. దానిని కకూన్ అంటారు. దాని తరువాత అది లోపలకు

వెళ్ళు సమయమునందు ఒక పురుగుగా వెళుతుంది. కాని కొన్ని దినముల తరువాత అది గూటిని చీల్చుకుని బయటకు వచ్చు సమయమునందు అది అందమైన సీతాకోక చిలుకగా మారుతుంది. అది మునుపు మట్టి, ఆకులు తింటుంది, చూచుటకు అసహ్యముగా ఉండినది. ఆ పురుగు వచ్చినట్లైతే చంపి బయట పారవేస్తారు. కానీ అది బయటకు వచ్చునప్పుడు సీతాకోక చిలుకగా మారుతుంది. అది మన ఇంటికి వచ్చినట్లైతే హాయ్ హాయ్ సీతాకోక చిలుక వచ్చినదని అనెదము. అది బయటకు వెళితే అయ్యో! బయటకు వెళ్లిపోయినదే అనెదము.

166. ఇది ఏ విధముగా జరిగినది? ఇది మట్టికి సంబంధించినది, అది పరలోకమునకు సంబంధించినదిగా మారినది. ఆ గూటి నుండి వెళ్ళిపోయిన తరువాత అది మారిపోయినది, మట్టిని తినదు, తేనెను మాత్రమే త్రాగుతుంది. అది తేనె మాత్రమే కాదు జీవించగల మకరందాన్ని కూడా తింటుంది.

167. ఎన్నో దినముల క్రితము నేను ఈ యొక్క మార్పు ఎలా జరుగుతుంది అని చదివాను. దానిని సైంటిస్టులు కనుక్కుని ఉండవచ్చు. విజ్ఞానము చెప్పునది పవిత్ర గ్రంథముతో సరిగ్గా ఉంటే ఆమేన్ అని చెప్పవచ్చు మనము... వీరు పరిశోధించి.. పరిశోధించి ఏమి కనుగొన్నారంటే, ఆ పురుగు యొక్క తలంపులో ఆ పురుగు యొక్క మెదడులో ఒక చిన్న మార్పు చెందుతుంది. ఆ విధముగా మార్పు చెంది.. చెంది చివరకు అది సీతాకోక చిలుకగా మారుతుంది.

168. మానవులైన మనము ఇప్పుడు ఎలా దేవుళ్ళుగా మార్చబడుతాము? మన యొక్క మనస్సును నూతన పరచుట వలన మనము రూపాంతరము పొందియున్నాము. సరే, మీరు ఈ గూటిలోనికి వచ్చునప్పుడు పురుగు వలె ప్రవేశించియున్నారు. కానీ మీరు బయటకు వెళ్ళునప్పుడు అందమైన సీతాకోక చిలుకగా బయటకు వెళ్ళుచున్నారు.

169. ఇంకొక దర్శనము ఉంది. ఇంకొక దర్శనములో, క్రీస్తు బ్రెన్‌హాము

చూచిన దర్శనములో ఆయన ఆకాశములో నిలబడియున్నారు. ఆయన తల మీద అగ్ని స్తంభము నిలబడియున్నది. ఎప్పుడూ ఆయన కుడి పార్శ్వమున నిలబడు దేవ దూత ఆయన ప్రక్కన నిలబడియున్నాడు . ఈ విధముగా చూచు సమయము నందు క్రీస్తు బ్రెన్‌హాముకు ఆ తూర్పు వైపు ఇంకొక దూత దిగి వచ్చుచున్నాడు. ఆ దూత వచ్చు సమయమునకు ఆ దూత చేతిలో ఒక పెద్ద లాంతరు పట్టుకుని వచ్చియున్నాడు. అది అన్ని వైపులకు వెలుగును ప్రకాశింపచేసినది. ఆ సమయము నందు దాని యొక్క ప్రకాశము కనుచూపు మేరకు వెళ్ళినది.

170. ఆ సమయమునందు అక్కడ ఇండియాలో కలకత్తా దేశములో ఎటువంటి దుస్తులు వేసుకొనెదరో ఆ విధముగా వేసుకుని నిలబడియున్నారు. అక్కడ క్రీస్తు బ్రెన్‌హాము ప్రక్కన నిలబడిన దూత వచ్చి క్రీస్తు బ్రెన్‌హామును ఆ వైపునకు తిప్పి చూపుచున్నాడు. ఆ తూర్పు వైపు నుండి ఆ దూత చేతిలో ఒక లైటు పెట్టుకుని వచ్చుచున్నాడు. ఆ లైట్‌ను తీసుకుని వచ్చునప్పుడు భయంకరమైన శబ్ధము వచ్చుచున్నది. అది ఏమి శబ్ధము? అక్కడ ఒక పెద్ద డైనమో తిరుగు శబ్ధము వినబడుచున్నది. ఎందుకు ఒక్క రోడ్డురోలరు వెళ్ళునప్పుడు వచ్చు శబ్ధము అని చెప్పకూడదు, అక్కడ ఆ పిండి వేసే మిషను కూడా ఒక రకమయిన శబ్ధము వస్తుంది. ఎందుకు ఆ డైనమో శబ్ధము? అది ఇప్పుడు వచ్చే సామర్ధ్యమునకు గురుతు, ఇప్పుడు ఆ డైనమో సామర్ధ్యము రాబోవుచున్నది. ఇప్పుడు బయలుపరచబోవు సామర్ధ్యమునకు విరోధముగా ఏ శక్తి నిలబడదు. (సహో॥ థామస్ గారు మరియు సంఘము పాట పాడుచున్నారు)

171. ఇప్పుడు మనలను జయించు శక్తి మరేదియు లేదు. సీయోను కుమారీ త్వరగా రమ్ము! సీయోను కుమారీ త్వరగా రమ్ము... నీ నేస్తం త్వరగా ఈ లోకమును విడిచి వెళ్ళిపోబోవుచున్నాడు. నీ నేస్తం వెళ్ళిపోవుచున్నాడు. తర్వాత నీ నేస్తమును తిరిగి చూడలేవు. ఈ లోకమును విడిచి త్వరగా రండి.. ఆమేన్...

172. ఈ విధముగా దూత వచ్చిన తరువాత ఆ లైట్ యొక్క ప్రకాశము కనుచూపు మేరకు వెళ్ళినది. ఇన్ని దినములుగా మీరు ఆ కొయ్యి పలకతో చేయబడినటువంటి ఆ గది లోపల ఉన్నారు. ఇంకా గదిలో చెప్పిన సందేశము సత్యము, ఇప్పుడు ఇది లోకమంతట ప్రకటింపబపడబోవుచున్నది.

173. ఒక క్లుప్త త్వరిత వర్తమానము రాబోవుచున్నది, అది దేశమునే కదిలించబోవుచున్నది. అది త్వరలో జరుగబోవుచున్నది. ఆ దూత దిగి వచ్చు సమయము నందు క్రీస్తు బ్రెన్‌హామ్ ఏమి చెప్పాయున్నారంటే క్రీస్తు బ్రెన్‌హాములో ఉన్న సామర్థ్యము అంతా బయటికి వెళ్ళిపోయినది. ఆయన క్రింద సాష్టాంగముగా పడిపోయాడు.

174. ఆయన కాసేపటికి లేచిన తరువాత అక్కడ పరిశుద్ధ గ్రంథము తెరువబడింది. అప్పుడు అక్కడ పౌలు కార్యము చెప్పబడినది. పౌలు అక్కడ రోమా దేశము వెళ్ళేటప్పుడు సముద్రములో ఆ ఓడ పగిలిపోయింది. దేవుడు చెప్పిన కార్యమే అక్కడ జరిగినది. అప్పుడు అక్కడ పౌలు చెప్పెను, అప్పుడు పౌలు చెప్పియున్నాడు. దేవుని దూత చెప్పిన ప్రకారముగా ఈ విధముగా ఇది జరుగుతుంది అని నాకు తెలుసు అన్నాడు.

175. ఈ విధముగా ఆయన చెప్పి ఈ విధముగా ఆ పరిశుద్ధ గ్రంథము అలా వెనక వైపునకు సాగిపోయినది పాత నిబంధన గ్రంథమునకు. యెహోషువ మొదటి అధ్యాయమునకు వచ్చిన తరువాత, యెహోషువ గ్రంథములో ఒక వేలు వచ్చి ఆయనకు ఒకటి చూపించింది ఒకటవ వచనము నుండి తొమ్మిదవ వచనము వరకు "నేను మోషేతో ఉన్న విధముగా నేను నీతో కూడా ఉంటాను." నీవు జీవించు దినములంతా నీ ముందు ఎవ్వడు నిలువలేడు.

176. అది మాత్రము కాదు, దేవుడు యెహోషువకు ఆ వాగ్ధానము మాత్రమే ఇవ్వలేదు. ఆ వాగ్ధానము అక్కడ ఉన్న జనులకు కూడా ఇవ్వబడినది. నీతో ఉన్న సైనికులు వారు మరణమును రుచి చూడరు, వారి మీద చిన్న

గాయముకూడా తగలదు అన్నాడు. అలా అయితే ఈ యెహోషువకు ఆ కార్యము జరుగదు. ఈ యెహోషువతో ఉన్న ఆ చిన్న మందకు కూడా అలాంటి కార్యము జరుగదు. క్రీస్తు బ్రెన్‌హామ్ సేవ ముగించబడిన తరువాత సేవ తూర్పు దేశములో ఉన్న దూతకు ఇవ్వబడుతుంది. కావున, ఆ గుడారపు దర్శనము వచ్చి అది పెండ్లి కుమార్తెకు. అక్కడ యెహోషువ చేతిలో ఉన్నటువంటి లైటు యొక్క ప్రకాశము ఈ లోకపు జనులకు. కావున ఆ గుడారపు దర్శనములో గదిలో ఉన్న మనము క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అని అంగీకరించియున్నాము . ఈ రోజు ఈ గుడారపు దర్శనము ముగించబడియున్నది. ఆ యొక్క దూత యొక్క సేవ మొదలైనది.

177. అప్పుడు ఈ లోకములో ఉన్న ప్రతివారి యొక్క మోకాళ్ళు మోకరించబడి ప్రతి ఒక్కరి నాలుక క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అని అంగీకరిస్తుంది. అలాగైతే అప్పుడు అక్కడున్న జనులు వచ్చి తమ హస్తములను పైకెత్తి క్రీస్తు బ్రెన్‌హామ్ నామమును స్తుతించుచున్నారు. ఎందుకు అక్కడ భారతీయులను చూపించుచున్నారు, క్రీస్తు బ్రెన్‌హామ్ ప్రభువని అంగీకరించు ఆ యొక్క సేవ భారత దేశములో ప్రారంభమవుతుంది కాబట్టి దేవుడు అక్కడ భారత దేశమును చూపించియున్నాడు .ఆమేన్.. ప్రభువునకు మహిమ.

178. ఇంకొక దర్శనము ఏమిటంటే ఆ దర్శనములో క్రీస్తు బ్రెన్‌హామ్ ఆయన పాలస్తీనా దేశములో ఉన్నట్లు కనబడెను. ఆ పాలస్తీనా యొక్క పటములో ఆ పాలస్తీనా దేశములో నిలబడినట్లు కనబడియున్నారు. అప్పుడు క్రీస్తు బ్రెన్‌హామ్ ఆయన యోర్ధాను నది వైపుకు వెళ్ళుచున్నాడు.

179. ఆ మ్యాప్‌ను చూచునప్పుడు ఆయన యోర్ధాను నది వైపుకు వెళు ళ్ళుచుండెను. ఆయన ఆ విధంగా వెళ్ళేటప్పుడు మూడు వంతులలో రెండు వంతులు బాగా దూరమును దాటియున్నారు. అక్కడ ఉంటే సమయములో అక్కడ పైకి చూచు సమయమునందు ఒక రహదారి వెళుతుంది. అక్కడ ఒక రహదారి

వెళ్ళుచున్నది ఆ రహదారి పైన వెళ్ళి కూర్చునియున్నాడు. రహదారిపై క్రీస్తు బ్రెన్‌హాం వెళ్ళి అక్కడ కూర్చునియున్నారు. అక్కడ కూర్చుని కొంత దూరము చూచునప్పుడు ఆయనకు కొంత దూరములో ఇంకొక సహోదరుడు అక్కడ కూర్చునియున్నాడు. ఆ సహోదరుడు ఎవరని క్రీస్తు బ్రెన్‌హాముకు తెలియదు.

180. ఆయనకు తెలియదు ఆ సహోదరుడు ఎవరని. కొంతసేపటికి అంతా ఆయన ఎదురుగా ఉన్నటువంటి ఆ పచ్చిక బయలంతా కదులుటకు ప్రారంభమైనది. ఎందుకు ఈ పచ్చిక బయలు అంతా కదులుచున్నది అని ఆయన చూచియున్నాడు. ఆయన చూచిన సమయము నందు అక్కడ నుండి ఒక పెద్ద సర్పము మాంబా అను సర్పము బయటికి వచ్చుచున్నది. క్రీస్తు బ్రెన్‌హాము మాంబా అను సర్పము ఎంతో భయంకరమైన విష సర్పము. కాటు వేసినట్లయితే వెంటనే మరణించెదరని చెప్పెను.

181. ఈ విధముగా చూచు సమయమునందు అది క్రీస్తు బ్రెన్‌హాము మీదికి కాటు వేయుటకు వచ్చినది. ఆయనను కాటు వేయుటకు దగ్గరకు వచ్చుచున్నది కానీ పట్టి లాగినట్లుగా వెనుకకు వెళ్ళుచున్నది. ఆ వెనుక వచ్చి మరలా ఇంకొక వైపునకు పరిగెత్తి ఆ వైపు నుండి ఆయనను కరుచుటకు వచ్చినది. కాని అది ఆయన వద్దకు రాలేదు. దాని తరువాత అక్కడ ప్రక్కన కూర్చున్న తన స్నేహితుడిని చూచింది. క్రీస్తు బ్రెన్‌హామ మాత్రము అక్కడనే కూర్చునియున్నారు. ఆ సర్పము ఆయన దగ్గరకు వచ్చినా కూడా ఆయన కదలలేదు. ఆయన స్నేహితుని వెనుక పాము వెళ్ళిన వెంటనే ఆయన భయపడి అరుస్తూ ఆకాశమునకు భూమికి ఎగురుతూ పరిగెత్తారు. అయినా ఆయనను కాటు వేయుటకు అతని వెనుకే పరిగెత్తియున్నది.

182. అప్పుడు క్రీస్తు బ్రెన్‌హాము చెప్పెను, ఆ సర్పము నా సహోదరుడను కాటు వేసింది అంటే నా స్నేహితుడు వెంటనే మరణిస్తాడు. వెంటనే క్రీస్తు బ్రెన్‌హాము ఏమి చేశారు, తన హస్తములు పైకెత్తి ఓ ప్రభువా.. నా యొక్క

సహోదరుని కాపాడుము అని ప్రార్థించియున్నారు. వానిని కాటు వేస్తే వెంటనే మరణిస్తాడు. ఈ విధముగా ప్రార్థించిన వెంటనే పాము తన స్నేహితుడిని విడిచిపెట్టి ఈయన వైపు తిరిగినది. ఈ విధముగా క్రీస్తు బ్రెన్‌హాము చేతులు ఎత్తి ప్రార్థన చేయుట వలన ఆయన స్నేహితుడు తప్పించుకునియున్నాడు.

183. ఓ.. క్రీస్తు బ్రెన్‌హాము ప్రభువు ఆ రోజు క్రీస్తు బ్రెన్‌హాము నా కొరకును నా భార్య బిడ్డల కొరకును నా వెనుక వచ్చిన చిన్నమంద అయిన మీ కొరకును ప్రార్థించియున్నారు. లేకుంటే సాతాను మిమ్ములను ముక్కలు ముక్కలుగా చేసియుండును. కావునా, దానికి ముందు ఒక కార్యము జరిగింది. ఆయన ఆ రహదారిపై కూర్చున్నప్పుడు అప్పుడు ఆ లోకములో ఉన్న జనులకు భయం కలిగినది. ఎందుకు ఈ ప్రజలు భయపడుచున్నారు, అప్పుడు చెబుతారు, ఇది ఎప్పుడూ గ్రహించియున్నారంటే తనను తన స్నేహితుడిని కాటు వేయుటకు వచ్చినప్పుడే గ్రహించియున్నారు. పరలోకము నుండి ఒక శబ్ధము వస్తున్నది.

184. ఈ దినమందు ఒక దినములో నీకు మరణము సంభవించునప్పుడు ఒక భయంకరమైన కార్యము సంభవిస్తుంది. పాము అతనిని తరుముకుని వెళ్ళినప్పుడే దానిని గ్రహించియున్నారు. కావునా.. ఈ రోజు క్రీస్తు బ్రెన్‌హాము మరణించలేదు, ఆయన జీవించియున్నాడు అని చెప్పుట ఇది ఒక సాధారణమయిన కార్యము కాదు. ఈ లోకములో ఉన్న క్రైస్తవులకు విరోధముగా చెప్పు ఒక సవాలిచ్చేటటువంటి సందేశముగా ఉన్నది.

185. ఆ రోజు క్రీస్తు బ్రెన్‌హాము తన యొక్క హస్తములు పైకెత్తి ప్రార్థించకపోతే మనమిచ్చు ఈ సందేశము క్రీస్తు బ్రెన్‌హాము మరణించలేదు ఆయన మూడవ దినమున ప్రాణముతో లేపబడియున్నాడని మనమిచ్చు ఈ సందేశము విని క్రైస్తవులే ఇప్పటికే మనల్ని చంపి ఉండేడివారు. క్రీస్తు బ్రెన్‌హాము యొక్క స్నేహితుడు తప్పించుకుని పారిపోయాడు ఆ పాము తిరిగి క్రీస్తు బ్రెన్‌హాము వైపు తిరిగినది. అప్పుడు పరలోకము నుండి ఒక శబ్ధము వచ్చినది. ఈ పామును

బంధించుటకు నీకు అధికారము ఉన్నది. ఈ యొక్క సర్పము పాపమును, మరణమును సూచించుచున్నది. దీనిని బంధించుటకు నీకు అధికారము కలదు అని చెప్పిన వెంటనే, యేసు క్రీస్తు నామమున నిన్ను బంధించుచున్నాను అని చెప్పియున్నారు. ఆయన చెప్పిన వెంటనే ఆ పాము యొక్క తోక దాని మెడను చుట్టుకుని ఆ పాము యొక్క తోక దాని మెడకు ఒక ఉచ్చు వలె బిగించుకున్నది. ఆ విధముగా బిగించుకున్న వెంటనే దానిలో నుండి ఒక (నీలిరంగు) పొగ బయటికి వచ్చినది. ఆ నీలిరంగు పొగ అనునది పాము యొక్క ప్రాణము. కొద్ది సేపటికి ఆ సర్పము మరణించిన తరువాత, ఒక జాడిని చేతిలో పట్టుకొనే ఆ హాండిల్లాగా తయారయినది. ఒక గ్లాసు హ్యాండిల్ లాగా తయారయినది. ఈయన వెళ్ళి దానిని కాళ్ళతో త్రోసెను.

186. అప్పుడు పరలోకము నుండి మరలా ఒక శబ్ధము (స్వరము) వచ్చెను. దీనిని బంధించుటకు నీకు అధికారము ఉన్నట్లే విడుదల చేయుటకు కూడా నీకు అధికారము కలదని వినబడినది. నీకు విడిపించుటకు కూడా నాకు అధికారము ఉన్నది అని చెప్పి నీకు విడుదల ఇస్తాను అని చెప్పిన వెంటనే ఆ హ్యాండిల్ వలె ఉన్నది మరలా పాముగా మారిపోయినది. తరువాత ఆయన నిన్ను మళ్ళీ బంధించుచున్నాను అని అనగానే మరలా అది తోక మెడ చుట్టూ చుట్టుకుని నీలిరంగు పొగ బయటికి వచ్చి మరణించినది.

187. ఈ దర్శనము ముగించబడిన వెంటనే ఆయనకు ఏమి జ్ఞాపకము వచ్చినది. అప్పుడు ఆయనకు ఆ లైటింగ్ తీసుకుని వచ్చిన దూత జ్ఞాపకము వచ్చెను. పరిశుద్ధ గ్రంథము అక్కడ యెహోషువాకు ఇవ్వబడినట్లు జ్ఞాపకము వచ్చినది. కావున దీని ద్వారా పరిశుద్ధాత్మ ఏమి చెప్పుచున్నాడంటే క్రీస్తు బ్రెన్హామ్ ప్రార్ధించినప్పుడు తన స్నేహితుడిని కాపాడియున్నాడు. ఆ స్నేహితుడే అక్కడ దూతగా ఆ లైట్ తీసుకుని వచ్చాడు. ఆ యొక్క వెలుగు మనుష్యకుమారుని బయలపరచు కార్యము. క్రీస్తు బ్రెన్హామే ప్రభువు ఆయన మరణించలేదు ఆయన

జీవముతో ఉన్నాడు, ఆయనే రాజులకు రాజు ప్రభువులకు ప్రభువుగా ఈ లోకమును పరిపాలించబోవుచున్నాడు. ఏడవ దూత బూర ఊదినప్పుడు ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము ఆయెను. కాబట్టి ఈ లోకములో ఉండు జనులారా! ఆయన ముందు సాగిలపడి ఆయనకు నమస్కరించండి.

188. ఇన్ని దినములు మనుష్య కుమారుని గురించి బయలుపరచిన సందేశము, ఇన్ని దినములు ఈ గదిలో ఒక సామాన్యమైన రీతిలో దేవుని యొక్క కృప చేత ఇవ్వబడినది. ఈ దినము నుండి ఈ సందేశము పరిశుద్ధాత్మ యొక్క సామర్థ్యము చేత ఈ లోకమునకు బయలుదేరబోవుతున్నది. కావున ఇంకా కొన్ని కార్యములు చెప్పి నేను ముగించెదను. యెషయా 25వ అధ్యాయము ఆరవ వచనము నుండి

*189. "ఈ పర్వతముల మీద సైన్యములకు అధిపతియగు యెహోవా సమస్త జనముల నిమిత్తమ క్రొవ్విన వాటితో విందు చేయును. మడ్డి మీద ఉన్న ద్రాక్షరసముతో విందు చేయును. మూలుగు గల క్రొవ్విన వాటితో విందు చేయును. మూలుగు గల క్రొవ్విన వాటితో విందు చేయును మడ్డి మీద నిర్మలమైన ద్రాక్షారసముతో విందు చేయును తొలగించబడిన తెరను ఈ పర్వతము మీద ఆయన తీసివేయును. మరణము ఉండకుండా మరణమును ఆయన మ్రింగివేయును. ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖము మీది భాష్పబిందువును తుడిచివేయును. భూమి మీద నుండి తన జనుల మీద ఉన్న నిందను తీసివేయును ఈలాగున జనులందురని యోహోవా సెలవిచ్చియున్నాడు. ఆ దినమున జనులు ఇలాగందురు ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనిన మన దేవుడు మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే. ఆయన రక్షణను బట్టి సంతోషించి ఉత్సహింతుము. యెహోవా హస్తము ఈపర్వతము మీద నిలుచును. పెంటకుప్పలో వరిగడ్డి త్రొక్కబడినట్లు మోయాబీయులు తమ చోటనే*

త్రొక్కబడుదురు”

190. కావున, విందును ఎక్కడ సిద్ధము చేయుచున్నారు? ఆ పర్వతము మీద, ఆ యొక్క పర్వతము మీద విందును సిద్ధము చేయుచున్నాడు. క్రొవ్విన పదార్ధములు మధురమైన ద్రాక్షారసము, ఇదే ముద్రల యొక్క రహస్యము బయలుపరచుట. కావున, దేవుడు మిమ్ములను ఈ పర్వతము మీదకు తీసుకుని వచ్చి అక్కడ విందును సిద్ధము చేసి మీపై ఉన్న ముసుగును తొలగించియున్నాడు. ఇప్పుడు, మీపై ఉన్నటువంటి ముసుగును దేవుడు తొలగించియున్నాడు. ఈ యొక్క వెలుగు ఈ లోకములోనికి పంపుట ద్వారా అందరి ముఖముపై ఉన్న ముసుగును తొలగించబోవుచున్నాడు.

191. ఈ విందు ఏమిటి? ఈ విందు ఎందు కొరకు? హల్లెలూయా... ఈ విందు ఎందుకొరకు? పర్వతము మీదే దేవుడు ఈ విందు సిద్ధము చేసియున్నాడు. ఆంప్లిఫైడ్ బైబిల్‌లో ఏమి వ్రాయబడియున్నదంటే అక్కడ ఉత్తమమైన పదార్ధములతో దేవుడు వారి కొరకు విందును సిద్ధము చేయును అని వ్రాయబడియున్నది. కావున, ఆ విందు దేని కొరకు? అక్కడ అభిషేకము చేయబడుటకు అది ఒక సూచన. అక్కడ పట్టాభిషేకము చేయుటకు ఒక సూచన. ఆ విందు దేనికొరకంటే అక్కడ పట్టాభిషేకము గావింపబడుటకు గాను ఈ లోకములో పరలోక రాజ్యము స్థాపించబడినది కాబట్టి ఆ విందు సిద్ధము చేయబడినది.

192. జాగ్రత్తగా గమనించండి. నేను త్వరగా ముగించెదను మనము మరలా కలిసికొనము కాబట్టి జాగ్రత్తగా వినండి, నేను త్వరగా ముగించెదను. మీకెవరికైనా కష్టముగా ఉన్నట్లయితే మీరు ప్రశాంతముగా లేచి బయటకు వెళ్ళి విశ్రాంతి తీసుకొనండి. మిమ్ములను కంప్రెస్ చేయడము లేదు. కూర్చునేవారు కూర్చొనండి. ఇప్పుడు కూర్చొనుటకు కష్టముగానే ఉంటుంది. కాసేపు బయటకు వెళ్ళి రావలెనంటే వెళ్ళి రండి. కూర్చున్నవారు ఇద్దరు ముగ్గురు ఉన్నప్పటికీ

నేను ముగించెదను. ప్రభువు మిమ్మల్ని ఆశీర్వదించునుగాక.

193. ఇప్పుడు చెప్పబోవునవి ఎంతో ముఖ్యమైన విషయములు. కావున ఈ విధముగా ఆ పర్వతము మీద అక్కడ లవొదికయ సంఘము సమాప్తమైనది. ఆ లవొదికయ సంఘము మీద మనలను తీసుకుని వచ్చి, విందును మనకు ఇచ్చియున్నారు. 1989వ సంవత్సరము నుండి ఈ విందును ఆరగించుచూ వచ్చుచున్నాము. ఈ విందును గురించి క్రీస్తు బ్రెన్‌హాము ఏమి చెప్పుచున్నారు, ముద్రలు(ఆంగ్లములో) 112వ పేజీ. నన్ను విశ్వసించువాడు నేను చేయు కార్యములు చేయును మరియు వీటికంటే  గొప్ప కార్యములు చేయును.

194. ఈ బయలుపాటు.. నన్ను విశ్వసించువాడు నేను చేయు క్రియలు చేయును ఇంత కన్నా గొప్ప క్రియలు చేయును అను సమయములో నివశించుచున్న మీరు వచ్చి విందును ఆరగించుడి. దానిని  పోగొట్టుకొనవద్దు అని చెప్పుచున్నాడు. విందు జరుగబోవుచున్నది ఓ.. సహోదరుడా.. దానిని కోల్పోవద్దు. కోట్ల కొలది జనము దానిని చదివియున్నారు కోట్లకొలది జనులకు అది తెలుసును. కాని వారు దానిని పొందుకొనలేకపోయారు.

195. పిలువబడినటువంటి వారు రాలేదు కాబట్టి, వీధులలోను అక్కడ అక్కడ తిరుగుచున్న మనలను దేవుడు తీసుకుని వచ్చి ఈ విందును ఆరగించునట్లు చేసియున్నాడు. 1980 సంవత్సరములోనే బయలుపరచబడినది. అప్పటి నుండి మనము విందును ఆరగించుచున్నాము. ఈ సంఘము పెరిగి పెరిగి ఇప్పుడు ఎక్కడకు వచ్చాము? లవొదికయ సంఘకాలములోని విందుకు వచ్చియున్నాము. ఇప్పుడు ఇంకొక ఎఫెసీ సంఘకాలములోనికి వచ్చేశాము. మనలను ప్రభువు కొద్ది కొద్దిగా పైకి తీసుకుని వచ్చి, ఈ లోకము నుండి మనలను పరలోకమునకు తీసుకుని వచ్చియున్నాడు.

196. ఈ విందు  ఈ లోకములో  ప్రారంభమై పరలోకములో ముగించబడుచున్నది. ఎందు కొరకు? పరలోకపురాజు ఇప్పుడు పట్టాభిషిక్తుడు

కాబోవుచున్నాడు. కాబట్టి అప్పుడు పరలోకపు రాజు పట్టాభిషిక్తుడు కాబోవుచున్నాడు. పరలోక రాజ్యము ఇప్పుడు భూలోకములో స్థాపించబడుచున్నది. ఆ సూచనే ఈ యొక్క విందు.

197. కావున ఇంగ్లాండు దేశములో ఒక రాజకు పట్టాభిషిక్తుడు కాబోవుచున్నాడంటే ఈ భారత దేశమునకు ఆ పిలుపు వచ్చినట్లయితే, ఆ విందును ఆరగించుటకు ఇంగ్లాండు దేశము నుండి భారత దేశమునకు రావలెనా ? లేక భారత దేశము నుండి ఇంగ్లాండు వెళ్లవలెనా? మనము ఇంగ్లాండుకే వెళ్లవలెను. ఇంగ్లాండులో పట్టాభిషేకము జరుగబోవుచున్నది. కావున మనము ఇంగ్లాండుకే వెళ్ళవలెను. ఇప్పుడు పరలోకపు రాజు ఈ భూలోకములో పట్టాభిషక్తుడు కాలేడు. కావున మనము పరలోకమునకు ఎప్పుడో వెళ్ళిపోయాము. కాని మనకు తెలియలేదు. ఇప్పటి వరకు పరలోక విందును ఆరగించుచూ వచ్చాము.

198. కావున పరలోక రాజ్యము ప్రారంభమైనదంటే పరలోకము ప్రారంభమవుతుంది. మనము 1991వ సం॥మే ఆ యొక్క బ్యానరును చేసియున్నాము. అది పరలోక రాజ్యము. పరలోక రాజ్యము 1991వ సం॥లో ఈ భూలోకములో ప్రారంభమైనదని చెప్పియున్నాము. 1991 వ సం॥మే ఆ యొక్క పట్టాభిషేకము మనము జరిపించియున్నాము. క్రీస్తు బ్రెన్‌హాముకు పట్టాభిషేకము. ప్రభువులకు ప్రభువు, రాజులకు రాజు. హల్లెలూయా... హల్లెలూయా.

199. 1991 వ సం॥లో ఆ దినమునే ఆ పట్టాభిషేకము భారతదేశములో ఈ చోటున జరిగినదంటే అది పరలోకములో నెరవేరినట్లే. **అది పరలోకములో జరిగితే కూడా ఆ కిరీటమును నా శిరస్సు మీద ఉంచినప్పటికీ కూడా, క్రీస్తు బ్రెన్‌హాము యొక్క శిరస్సు మీద ఉంచకపోయినప్పటికీ, మనము మధ్యాకాశములో క్రీస్తు బ్రెన్‌హామును ముఖాముఖిగా కలుసుకొనబోవునంత వరకు నీవు క్రీస్తు బ్రెన్‌హామును చూడవలెనంటే ఈ థామస్ ద్వారానే నీవు**

చూడగలుగుతావు. అంతవరకు నాలోనే ఉంటాడు. నేను మధ్యాకాశమునకు వెళ్ళినప్పుడు నాలో నుండి బయటకు వచ్చి క్రీస్తు బ్రెన్‌హామ్‌గా వెళ్ళిపోతాడు.

200. అలాఅంటే నేను రాజు కాదు. క్రీస్తు బ్రెన్‌హామే రాజు. మధ్యాకాశమునకు వెళ్ళేంతవరకు క్రీస్తు బ్రెన్‌హామును మీరు చూడరు. క్రీస్తు బ్రెన్‌హామును చూడవలెనంటే నా ద్వారానే నీవు చూడగలుగుతావు. అదే వాక్యము! అదే సత్యము! క్రీస్తు బ్రెన్‌హామే రాజులకు రాజు క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువులకు ప్రభువు. కావున ఈ లోక ప్రజలు పట్టాభిషేకము గావించబడినటువంటి క్రీస్తు బ్రెన్‌హామును చూడాలనుకున్నయెడల ఆయన వెయ్యేండ్ల పరిపాలనలో వచ్చేటప్పుడే ఆయనను ముఖాముఖిగా చూచెదరు. కాని పెండ్లి కుమార్తె అయిన మీరు మధ్యాకాశములో వెళ్ళినప్పుడు క్రీస్తు బ్రెన్‌హామును ముఖాముఖిగా చూచెదరు.

201. పరలోక రాజ్యము ఇప్పుడు ప్రారంభమైనది కావున రాజైనటువంటి క్రీస్తు బ్రెన్‌హామును చూడాలనుకుంటే ఆయన ప్రభువు, ఆయన ప్రభువైన క్రీస్తు బ్రెన్‌హాము ఆయన యొక్క క్రీస్తు ద్వారానే ప్రభువైన క్రీస్తు బ్రెన్‌హామును చూడగలుగుతారు. జాగ్రత్తగా అర్ధము చేసుకొనండి. క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువులకు ప్రభువు క్రీస్తు బ్రెన్‌హామే రాజులకు రాజు, ఆ రాజు ఇప్పుడు ఈలోకములో ఒక నల్లటి మానవుని రూపములో దాగివున్నారు.

202. అందువలనే ఈ ఏడవ దూత బూర ఊదినప్పుడు ఈలోక రాజ్యము ప్రభువు రాజ్యముగాను ఆయన క్రీస్తు రాజ్యముగాను మారెను. ఒకే రాజ్యము ఇద్దరు రాజులు కారు. మీరు దీనిని జాగ్రత్తగా అర్ధము చేసికొనవలెని చెప్పుచున్నాను. ఒకే ఒక రాజు. ఆయన క్రీస్తు బ్రెన్‌హాము ఆయనే ప్రభువు. ఆ యొక్క రాజును మీరు ఇప్పుడు చూడవలెనంటే ఈ నల్లటి వ్యక్తి ద్వారా

**మాత్రమే చూడగలిగెదరు. కావున దీనిని మరచిపోవద్దండి ఒకే రాజ్యము! ఒకే రాజు! అక్కడ రెండు బండ రాళ్ళు వున్నవి. అంటే రెండు దేవుళ్ళు కారు. ఒకే దేవుడు రెండు రాళ్ళ మీద నిలబడియున్నాడు. ఒక ప్రభువు యేసుక్రీస్తు, గాడిద మీదను, గాడిద పిల్ల మీదను స్వారీ చేసియున్నాడు. ఒకే ప్రభువు గాడిద మీదను గాడిద పిల్ల మీదను ఆశీనుడై వెళ్ళియుండెను.**

203. కావున రాజు ఆ విధముగా వచ్చును. సీయోను కుమార్తె సంతోషించు, యేరుషలేము కుమార్తెలారా ఉల్లాసముగా యుండుడి నీ రాజు గాడిద మీదను గాడిద పిల్ల మీదను ఆశీనుడై వచ్చుచున్నాడు. గాడిద మీద వచ్చిన రాజే గాడిద పిల్ల మీద వెళ్ళుచున్నాడు. ఒకే రాజు గాడిద మీద గాడిద పిల్ల మీద, ఒకే ప్రభువు రెండ బండరాళ్ళు. నేనే రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు అని మీరు నన్ను తప్పుగా అర్థము చేసుకొనవద్దండి. **ఆ ఒకే రాజు అప్పుడు తెల్ల గాడిద మీద వచ్చియున్నాడు. అదే రాజు ఇప్పుడు నల్ల గాడిద మీద వచ్చుచున్నాడు. కావున, అక్కడ ఒకే రాజు ఒక గాడిద మీద ఆసీనుడై వెళ్ళుచున్నాడు. అదే రాజు గాడిద పిల్ల మీద కూడా ఆసీనుడై వెళ్ళుచున్నాడు. ఆ గాడిదే ప్రభువుగా ఉన్నారు. ఆ గాడిద పిల్ల ప్రభువు యొక్క క్రీస్తు. ఆమేన్! దేవునికి స్తోత్రము.**

204. కావున గాడిద ఈ గాడిద పిల్ల మీద వెళ్ళు ఈ యొక్క సంభవములు నాలుగు సువార్తలలో వ్రాయబడియున్నది. మత్తయి సువార్తలో గాడిద, గాడిద పిల్ల అని వ్రాయబడియున్నది. మార్కు, లూకా, యోహాను తక్కిన సువార్తలలో గాడిద పిల్ల అని వ్రాయబడినది. గాడిద పిల్ల మీద ఆసీనుడై వెళ్ళు సమయము నందు మొట్ట మొదటిగా ఆయన గాడిద మీద ఆసీనుడై వెళ్ళుచున్నాడు. యెరూషలేము దగ్గరకు వచ్చినప్పుడు గాడిద పిల్ల మీద ప్రయాణిస్తారు. జాగ్రత్తగా గమనించండి. ప్రభువు యెరూషలేముకు వెళ్ళుచున్నారు. ఆయన యెరూషలేముకు వెళ్ళుచున్నారు. బేత్పగే బేతనియ అను చోటుకు వెళ్ళుచున్నాడు. అక్కడ గాడిద,

గాడిద పిల్ల మీద ఆసీనుడై వెళ్ళుచున్నారు. అక్కడ బేతనియా నుండి బెత్లెహేము వరకు గాడిద పిల్ల మీద ప్రయాణించియున్నారు. ఆయన యెరూషలేము వరకు గాడిద మీద ప్రయాణము చేసి యెరూషలేము నుండి ఆ కొంద వరకు గాడిద పిల్ల మీద ప్రయాణించియున్నారు.

205.కావున, అక్కడ బెత్పేగే బేతనియ నుండి గాడిద వెనుకే వచ్చిన జనులు వారు ప్రభువుకు హోసన్నా ప్రభువు పేరట వచ్చు రాజు స్తుతింపబడునుగాక! అని చెప్పుచూ వచ్చుచున్నారు. అక్కడ గాడిద వెనుక వచ్చువారు అదే విధముగా గాడిద పిల్ల వెనుక వెళ్ళుచున్నారు. కావున ఆ తెల్ల గాడిద వెనుక అనేక జనులు వచ్చియున్నారు. అనేకులు వచ్చియున్నారు! అదే ఆర్భటించుట, అదే బలిష్టుడైన దూత తన యొక్క ఎడమ పాదము వచ్చి భూమి మీద ఉంచడము. ఈ ఆర్భాటము లోకమందే జరిగినంది. అప్పుడు లోక జనులు ఆయన వెనుకే వెళ్ళియున్నారు. దానికి తర్వాత ఆయన గాడిద మీద నుండి మాయమయ్యి గాడిద పిల్ల మీద ఆశీనుడై ప్రయాణించియున్నారు. ఆయన గాడిద మీద వచ్చినప్పుడు ఈలోకముల ఉన్న జనుల కొరకు వచ్చియున్నారు.

206. కావున ఆయన గాడిద పిల్ల మీద వచ్చు సమయమందు ఎన్నుకొనబడిన వారి కొరకే వచ్చెదరు. ఆయన చెప్పెను, గాడిద మీద వచ్చునప్పుడు ఆయన ఈ విధముగా చెప్పెను. ***అయ్యలారా ఇదేనా ఆ సమయము*** అను సందేశములో క్రీస్తు బ్రెన్‌హాము ఈ విధంగా చెప్పియున్నారు. అక్కడ జూనియర్ జాక్సన్ యొక్క కలలో ఆయన చూసియున్నారు. అక్కడ ఒక రాయి మీదకు నీరు వస్తూ ఉన్నవి, అక్కడ ఒక వ్రాత వ్రాయబడియున్నది.

207. ఆలస్యమైనా కూడా వినండి, దేవుడు మీ కొరకు ఏమి చేసి ముగించియున్నారో తెలుసుకొనుడి. ఆ కొండ యొద్దకు క్రీస్తు బ్రెన్హాము వచ్చి ఆ వ్రాత గురించి చెప్పుచున్నారు. అక్కడ అనేక జనులు ఉన్నారు. ఆ కొండ

యొక్క శిఖరమునకు వెళ్ళిన తరువాత, ఆ శిఖరము పిరమిడ్ యొక్క తలరాయిగా వున్నది. అప్పుడు చేతిలో ఆయనకు ఆశ్చర్యముగా ఒక ఆయుధము వచ్చినది. దాని ద్వారా పైనున్న బండరాయి తలరాయిని తీసియున్నారు. అక్కడ తలరాయి తొలగించిన తరువాత అక్కడ ఒక తెల్ల రాయి కనబడినది. దాని మీద వెలుగు పడలేదు. దాని మీద ఎటువంటి వ్రాత లేదు. అప్పుడు అనేకులు ఆయన చుట్టూ నిలబడియున్నారు. అదే, ప్రభువు ఆ తెల్లని గాడిద మీద ప్రయాణం చేయుటకు సాదృశ్యముగా వున్నది. అక్కడ వ్రాయబడినటువంటి వాక్యము అది వ్రాయబడినటువంటి ఒక మర్మము.

208. కావున, ఆ తెల్లటి రాయి చూసి ఆయన ఈ జనులారా! మీరు ఎక్కడికి వెళ్ళవద్దండి ఈ రాయినే చూస్తూ వుండండి అని చెప్పారు. ఈ విధముగా ఆయన చెప్పిన తరువాత ఆయన పశ్చిమ దిశ వైపుకు పల్లముగా దిగుతూ మెట్ట ఎక్కుతూ వెళ్ళియున్నాడు. దీనిని జూనియర్ జాక్సన్ ఓరకంటితో చూస్తూ వున్నాడు, అప్పుడు తిరిగి వచ్చేవరకు దీనిని చూస్తూ ఉండండి అని చెప్పి వెళ్లి పోయారు. వారు గుంపులు గుంపులుగా తలా ఒక దిక్కుకు వెళ్లిపోయారు. ఈ మార్గము ద్వారా నేను మళ్లీ వస్తాను అని ఆయన చెప్పి వెళ్ళియున్నారు. అంతవరకు ఆయన వెంట వచ్చిన వారు ఆయనను విడిచి వెళ్లిపోయారు. కానీ చాలా స్వల్పమంది మాత్రమే.. కానీ కొంతమంది మాత్రమే వెళ్ళువారిని వెళ్ళనీయుడి మనము ఇక్కడే నిలబడి చూద్దాము అని అక్కడ నిలబడియున్నారు.

209. ఈ విధముగా వారు చూచు సమయమున క్రీస్తు బ్రెన్‌హామ్ నేను తిరిగి వచ్చెదనని ఆయన చెప్పిన విధముగా గాడిదపిల్ల మీద వచ్చిన దానిని వారు చూసియున్నారు. మీరే ఆ చిన్న మంద, ఇప్పుడు అదే క్రీస్తు బ్రెన్‌హామ్ ఒక చిన్న గాడిద పిల్ల మీద వెళ్ళుచున్నాడు. కావున కొట్లాది కోట్ల జనులకు ఇవ్వబడనటువంటి భాగ్యమును దేవుడు మీకు ఇచ్చి యున్నాడు. అక్కడ ఆ తెల్లరాతి మీద వ్రాయబడినటువంటి ఆ యొక్క

రహస్యమును దేవుడు మీకు బయలుపరచి ఇచ్చి యున్నాడు. ఆయన బెత్పగే బేతనియ ప్రాంతములో ఉన్నప్పుడు ఆయన వెంట అనేకులు వచ్చియున్నారు. కాని అక్కడ నుండి ఆయన గాడిద పిల్ల మీద యెరుషలేము వెళ్ళినప్పుడు చాలా కొంతమంది మాత్రమే ఆయనతో కూడా వచ్చియున్నారు..

210. కావునా గాడిద వెనుక వెళ్ళడము గొప్ప కార్యము కాదు గాడిద పిల్ల వెనుకాల వెళ్ళడమే గొప్ప కార్యము. ఎందుకు? ఆ గాడిద వెనుక వచ్చు వారికి గాడిద మీద ఎవరు వెళ్ళుచున్నారో తెలియలేదు, కానీ గాడిద పిల్ల వెనుక వచ్చే వాళ్లకు ఆ గాడిద మీద ఎవరు ఆశీనుడై ఉన్నాడో వాళ్లు దానిని కనుగొనియున్నారు. మత్తయి సువార్త లోనే గాడిద, గాడిద పిల్ల అని వ్రాయబడినది. మార్కు, లూకా, యోహాను లో గాడిద పిల్ల అని వ్రాయబడినది. కావున ఆ గాడిద పిల్ల వెనుకాల వచ్చేటప్పుడు దావీదు రాజుకు హోసన్నా ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక అని చెప్పిరి.

211. అప్పుడు ఆ ప్రదేశమునకు వచ్చినప్పుడు వాళ్ళు పరలోకములో సమాధానము సర్వోన్నతునికి మహిమ అని అరిచిరి. ఈ గాడిద పిల్ల యొద్దకు మీరు వచ్చియున్నారు కాబట్టి పరలోకములో ఉన్న సమాధానమును ఇప్పుడు మీరు పొందారు. మీరు యెరుషలేమునకు తీసుకొని రాబడియున్నారు. ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతింపబడును గాక! మీరు మత్తయి సువార్తని తీసుకొని చూచిన యెడల, మత్తయి 21:9 *"జనసమూహములో ఆయన ముందు వెళ్ళుచుండిన వారును వెనుక వెళ్ళుచున్నవారును దావీదు కుమారునికి జయము, ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక సర్వోన్నతమైన స్థలములలో జయము అని కేకలు వేయుచుండిరి."*

212. ఏసుక్రీస్తు ఉన్నప్పుడు ఈ కార్యము అక్కడ నెరవేర్చబడినది. మత్తయి 23:39 వ వచనములో, ఇది మొదలుకొని ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాకని మీరు చెప్పువరకు నన్ను చూడరని మీతో చెప్పుచున్నాను.

జాగ్రత్తగా గమనించండి, యేసు క్రీస్తు మనము మత్తయి 21:9వ అధ్యాయములో యేసుక్రీస్తు వచ్చినప్పుడు దావీదు కుమారునికి జయము ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతింపబడును గాక అని కేకలు వేసిచున్నారు. ఆ విధముగా మత్తయి 21వ అధ్యాయములో చెప్పారు..కానీ మత్తయి 23:39వ వచనములో ఏమి చెప్పుచున్నారంటే ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతింపబడును గాకని మీరు చెప్పు వరకు నన్ను చూడరని మీతో చెప్పుచున్నాను అని అనెను.

213. కావున  అక్కడ యేసుక్రీస్తు ఆ గాడిద మీద వచ్చినప్పుడు ఆ కార్యము నెరవేర్చబడినది. కాని అదే యేసుక్రీస్తు ఏమి చెప్పుచున్నారంటే ప్రభువు పేరట వచ్చు వాడు స్తుతింపబడును గాకని మీరు చెప్పు వరకు మీరు నన్ను చూడరని వారితో కూడా చెప్పెను.  ఆమేన్.. కావున.. ప్రభువు పేరట వచ్చిన వాడు స్తుతిపంబడును గాక అను కార్యము యేసుక్రీస్తు ఉన్నప్పుడు జరిగినా కూడా తిరిగి అదే కార్యము జరుగవలసి ఉన్నది. ఆ కార్యము తిరిగి జరిగే వరకు ఎవ్వరూ యేసు క్రీస్తును చూడలేరు

214. ఈ కార్యము ఎప్పుడు జరిగినది? అదే యేసుక్రీస్తు ఏమి చెప్పియున్నారంటే యోహాను 16వ అధ్యాయములో కొంత కాలము మీరు నన్ను చూస్తారు కొంత కాలము నన్ను చూడరు అని అన్నారు. కొంత కాలము నన్ను చూడరు కొంతకాలము తరువాత నన్ను చూస్తారని అన్నాడు. అక్కడ స్త్రీ కనిన ఆ నరుని గూర్చి దేవుడు చెప్పుచున్నాడు. కావున ఆయన మొదట ఏమి చెప్పుచునారంటే ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక అని మీరు చెప్పేంతవరకు నన్ను చూడరు అని చెప్పెను.

215. అక్కడ యోహాను 16వ అధ్యాయములో ఏమి చెప్పుచున్నాడంటే స్త్రీ కనిన కుమారుడుగా మాత్రమే ఆయనను చూస్తారు అంత వరకు చూడరు అన్నాడు. ఈ వచనములు ఏ విధముగా కలుసుకొనుచున్నవో చూడండి. కొంత కాలము తరువాత ఆయన స్త్రీ కనిన కుమారునిగా వచ్చును. అప్పుడే ఈ

లోకములో ఉండు వారు ఆయనను స్తుతించెదరు. కావున ఇది ఎలా జరిగినది? ఇది ఎప్పుడు జరిగినది? ఇది క్రీస్తు బ్రెన్‌హాము అని నీవు ఎలా చెప్పెదవు? పరిశుద్ధ గ్రంథము ద్వారా దీనిని నిరూపిస్తాను సరేనా! దేవుడు ఇక్కడ ఉన్నాడు కాబట్టే బలహీనమైన నేను ఇక్కడ ఇద్దరు సహోదరులు అరుస్తున్నారు. కీర్తనలు 118:18 వ వచనము నుండి కీర్తనలు 118వ అధ్యాయములో అక్కడ యెహోవా పేరిట వచ్చువాడు  ఆశీర్వాదము నొందును గాక! అని ప్రవచించబడి ఉన్నది.

216. కావున ఇది ఎవరు? ఇళ్లు కట్టువారు నిషేధించిన రాయి, అది నిషేధించబడిన రాయి. కావున ప్రభువు  పేరిట వచ్చు వాడు స్తుతింపబడును గాక! అని చెప్పునంతవరకు మీరు  నన్ను చూడరు అన్నారు. ఆయన ఏ విధముగా తిరిగి వచ్చుచున్నాడు? స్త్రీ కనిన కుమారునిగా ఈ లోకమునకు వచ్చుచున్నారు. ఆయనే కీర్తన 118లో చెప్పబడినటువంటి నిషేధించబడిన రాయి. ఈ నిషేధించబడిన రాయి ఏ విధముగా మారినది అంటే తలరాయిగా మారిపోయింది.

217. కావున, అక్కడ తమిళ్ బైబిల్‌లో మూలకు తలరాయి అని వ్రాయబడినది. కానీ ఆంగ్లములో తలరాయి అని మాత్రమే వ్రాయబడియున్నది. కావున ఇది నిషేధించబడినటువంటి రాయి. దాని అర్థము ఏమిటి? యేసుక్రీస్తు ఈ లోకములో ఉన్నప్పుడు ఆయన ప్రధాన మూలరాయిగా ఉన్నారు. ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక! అని చెప్పిన యేసు క్రీస్తు ఆ విధముగా చెప్పే వరకు మీకు కనబడనని చెప్పెను. మరలా అదే యేసుక్రీస్తు ఈ లోకమునకు ఏవిధముగా వచ్చియున్నారంటే, ఆయన తలరాయిగా ఈ లోకమునకు వచ్చియున్నారు. ఆ తలరాయి ఎవరు?ఆ తలరాయి స్త్రీ కనిన కుమారుడు.

218. కావున, ఇది ఏ విధముగా జరిగినది? ఇది ప్రభువు వలన జరిగినది ఇది మన కండ్లకు ఆశ్చర్యముగా నున్నది. ఈ రాయిని ప్రజలు నిషేధించియున్నారు. కొంత మంది ఈ రాయిని వద్దు అని నిషేధించియున్నారు.

కాని, అదే రాయి వచ్చి అక్కడ ఒక గవినిగా మారిపోయినది. ఈ లోకము నిషేధించిన అదే రాయి కొంత మందికి మాత్రము తలరాయిగా మార్చబడినది. ఓ.. అది దేవుని యొక్క గృహముగా ఉన్నది. దాని యొక్క గుమ్మము ద్వారా మనము వచ్చియున్నాము.

219. కాబట్టి, అది దేవుని యొక్క గుమ్మముగా ఉన్నది. ఇదే రాయిని ఆ దినమున యాకోబు తలగడగా తల క్రింద పెట్టుకున్నాడు. అదే రాయిని యాకోబు అభిషేకించెను అదే రాయి ప్రభువు యొక్క మందిరముగా మారినది.

220. కావున, కొంత మంది ఆ నిషేధించబడిన రాయిని చూచినప్పుడు అది వారికి తలరాయిగా మార్చబడియున్నది. హల్లెలూయా హల్లేలూయ. (సంఘమంతా హల్లేలూయా అనుచున్నారు) యాకోబు అక్కడ నిలబెట్టి అభిషింకించిన రాయి ఇదే. ఈ రాయియే ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి. కొంత మంది ఈ రాయిని త్రొక్కుకుంటూ వెళ్ళియున్నారు, కొంత మంది ఈ రాయిని తన్నుకుంటూ వెళ్ళియున్నారు. ఒకడు దానిని ఎత్తి పారవేసియున్నాడు.

221. అప్పుడు, అక్కడ ఆ ప్రజల వలన నిషేధించబడిన రాయిని అక్కడ సహో॥థామస్ చూసినప్పుడు దానిని దేవునిగా చూసియున్నాడు. ఆ రాయి చూట్టూ నేను తిరిగి వచ్చినప్పుడు ఆ రాయి లోపల నాకు దారి కనబడినది. ఆ దారిలో నేను లోపలికి వెళ్ళియున్నాను. ఆ దారి దగ్గరకు నేను వెళ్ళినప్పుడు నాకు ఒక నిచ్చెన కనబడినది. ఆ నిచ్చెన మీద ఎక్కి నేను పైకి వెళ్ళియున్నాను. ఆవిధముగా నేను నిచ్చెన పైకి వెళ్లినప్పుడు భూమి మీద నుండి ఆకాశమునకు వచ్చేశాను. అక్కడ నా యొక్క ప్రభువును చూచియున్నాను. హల్లేలూయా..

222. నా వెనుక వచ్చిన దేవుని బిడ్డలారా! మీకు కూడా ఇదే అనుభవము కలిగి ఉంటుంది. కావున నిషేధించబడిన రాయియే అక్కడ మందిరముగా మార్చబడినది. ఆ రాయియే క్రీస్తు బ్రెన్‌హాము. ఇది మెదలుకొని ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక! అని చెప్పునంత వరకు మీరు నన్ను చూడరు

అని యేసుక్రీస్తు చెప్పియున్నారు. **కాని ఈ రోజు ఆ యొక్క ప్రవచనము (మత్తయి 23:39) ఇక్కడ నేరవేర్చబడినది.** ఈ నిషేధించబడిన రాయిని మనము కనుగొనియున్నాము. కాబట్టి, కీర్తన 118 :18 వ వచనము “యెహోవా నన్ను కఠినముగా శిక్షించెను గాని ఆయన నన్ను మరణమునకు అప్పగించలేదు.”

223. కావున, ప్రభువు నన్ను మాత్రము కాదు, ఈ గాడిద పిల్ల వెనకాల వచ్చు మీకు కూడా మరణము లేదని చెప్పియున్నాడు. ఆ రాయి స్త్రీ కనిన మగ శిశువు అయిన క్రీస్తు బ్రెన్‌హామ్. ఆయనే సకల జనులను ఇనుపదండముతో పరిపాలించబోవు మగ శిశువు (ప్రకటన 12.5) **ఆయనే ప్రభువు నామమున వచ్చువాడు స్తుతించబడును గాక! (మత్తయి 23:39) అను ప్రవచనం ఇప్పుడు నేరవేర్చబడింది.**

224. అప్పుడు యోహాను 14 లో ఏమి చెప్పారంటే నేను వెళ్ళుచున్నాను. తండ్రి నా నామమున పంపించబోవు ఆదరణ కర్తను గూర్చి చెప్పియున్నాడు. నా నామమున పంపబోవు ఆదరణకర్త మిమ్ములను సర్వసత్యములోనికి నడిపించును అని చెప్పెను. ప్రభువు పేరట వచ్చువాడు స్తుతించబడును గాకని మీరు చెప్పు వరకు మీరు నన్ను చూడరు. తండ్రి యేసుక్రీస్తు నామములో పంపబడిన ఆదరణ కర్తగా క్రీస్తుబ్రెన్‌హామ్ ఉన్నారు. క్రీస్తుబ్రెన్‌హామే అక్కడ ప్రభువు నామమున పంపబడిన వాడు, ఆయనే దావీదు కుమారుడు ఆయనే ప్రభువులకు ప్రభువు. లోకములో ఉన్నవారి ద్వారా నిషేధించబడినవాడు. కాని చిన్నమందయైన మనకు ఆయన తలరాయిగా ఉన్నాడు.

225. ఆయన నిజమైన మందిరమైన బేతేలుగా ఉన్నారు. ఆయన నిజమైన పరలోకపు గవినిగా ఉన్నాడు. మనము క్రీస్తుబ్రెన్‌హామ్ ప్రభువు ఆయనలో నివాసం ఉంటున్నాడు, క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు యొక్క మందిరమని చెప్పుచున్నాము. యాకోబు అక్కడ ఏమి చెప్పియున్నాడంటే నేను వెళ్ళుచోటంతా తిరిగి నేను క్షేమముగా సమాధానముగా నేను ఇల్లు చేరినప్పుడు నేను నిలబెట్టిన

ఈ రాయి దేవుని మందిరముగా మర్చబడుతుంది అని అన్నాడు. యాకోబు ఎప్పుడు ఆ రాయిని దేవుని మందిరముగా మార్చియున్నాడు? **ఆ యాకోబు చేయలేదు. ఈ యాకోబు అయిన మనము దానిని చేశాము. యాకోబు అంటే ఎన్నుకొనబడినవాడు అని అర్థము.**

226. ఈ దినమునందు మీరు నేను ఎన్నుకొనబడినవారిగా ఉన్నాము. ఈ దినమునందు మనకు జీవితములో ఎన్ని కష్టములు వచ్చినా కూడా దేవుడు మనలను మరణమునకు అప్పగించకుండా తండ్రి యొక్క నివాస స్థలమైన పరలోకరాజ్యమునకు తీసుకొని వచ్చియున్నాడు. ఆ రాయి అయినటువంటి అన్యజాతి మనుష్యుడు అయిన క్రీస్తుబ్రెన్హామ మనకు దేవుని మందిరమై ఉన్నాడు. ఆ రాయియే ఈ రోజు దేవుని యొక్క మందిరముగా ఉన్నది. ఆ నిషేధించబడిన తలరాయిని మనము చూశాము. దానిలోపల ఒక దారి కనబడింది దాని ద్వారా మనము నడుచుకుంటూ వచ్చి పరలోకరాజ్యమును చేరుకున్నాము. షాలోమ్. మనకు సమాధానము హల్లేలూయా...

227. దాని లోపల చూశాము ఒక దారి కనబడింది దాని ద్వారా మనము నడిచి వచ్చి వచ్చి పరలోకరాజ్యమును చేరుకునియున్నాము. షాలోమ్ అనగా మనకు సమాధానము ఈ లోకమునకు ఇప్పుడు తీర్పు ఈ లోకము నాశనం అవ్వబోవుచున్నది. కాని గాడిద పిల్ల వెనుక వచ్చిన మీకు ఎల్లప్పుడు సమాధానము ఉంటుంది. (షాలోమ్) ప్రభువు నామమున దీనిని మీకు చెప్పుచున్నాను. మీరు శాపగ్రస్తమైన ఈ లోకము నుండి యెరికో నుండి వచ్చియున్నారు. ఇప్పుడు సమాధానము అను పట్టణమైన యెరుషలేమునకు వెళ్ళబోవుచున్నారు. హల్లేలూయా హల్లేలూయా (సంఘం అందరూ చెప్పుచున్నారు)

228. ఈ రాయి..... ఆదికాండము నుండి ప్రకటన వరకు ఈ రాయి వస్తూనే ఉన్నది. ఈ నిషేధించబడిన రాయి మత్తయి 21:42 అక్కడ కీర్తనలు 118: 18 చెప్పిన కార్యమే ఇక్కడ మత్తయి 21:42 లో ఇల్లు కట్టువారు

నిషేధించిన రాయి మూలకు తలరాయి అయినదని చెప్పుచున్నాడు. ఇది ప్రభువు వలన కలిగినది. ఇది మన కనులకు ఆశ్చర్యముగా కనబడినది. ఇది 2 థెస్సలోనియులకు మొదటి అధ్యాయములో చెప్పబడినది. 2 థెస్స 1;9 ఆశ్చర్యపడునట్లు, ఎందుకు ఆశ్చర్యము? నిషేధించబడినటువంటి ఒక మనుష్యుడు నిషేధించబడినటువంటి ఒక రాయి తలరాయిగా మార్చబడినది.

229. కావున మత్తయి 21:42 నిషేధించబడిన రాయి తలరాయిగా మార్చబడినది. ఇది మన కన్నులకు ఆశ్చర్యముగ ఉన్నది ఇది ప్రభువు వలన కలిగిన కార్యము. కాబట్టి దేవుని రాజ్యము మీ యొద్ద నుండి తొలగించబడి, ఫలమిచ్చు జనులకు ఇవ్వబడును అని చెప్పాడు. ప్రభువు ఈ రాయి గూర్చి చెప్పుచున్నాడు. కావునా ఈ రాయి ఎవ్వరు? దానికి ముందు చెప్పబడిన ఉపమానములను మీరు చదివియున్నారంటే ద్రాక్ష తోట వాడు పండ్లు ఇచ్చు సమయమునందు పంపబడిన కుమారుడు.

230. కావున ఫలమిచ్చు సమయము అనగా ఏమిటి? "కోత యుగ సమప్తి" ఫలమిచ్చు సమయమునందు పంపబడిన కుమారుడు ఎవరు? ఆ ద్రాక్ష తోటలో నిషేధించబడిన కుమారుడే క్రీస్తు బ్రెన్హాము. అక్కడ క్రైస్తవ సంఘం వారు రెండు పాపాలు చేశారు 1. వాళ్ళు ఫలము ఇవ్వలేదు. 2. అక్కడ పంపబడిన కుమారుని చంపేశారు. కాబట్టి దేవుడు ఏమి చేశాడు ఆ ద్రాక్ష తోటను క్రైస్తవుల యొద్ద నుండి తీసివేసి ఫలమిచ్చు మీకు దానిని ఇచ్చియున్నాడు. ఆ ఫలమిచ్చు ద్రాక్షతోట మీరే. కావున ఫలములను ఇవ్వండి, ఫలములు కనబడనియ్యుడి.

231. ఫలము ఏమిటి? ప్రేమ. ప్రేమ.. ప్రేమ.. ప్రేమ..నువ్వు ఫలము ఇవ్వు, ఆ తలరాయియే ప్రేమ. సంఘానికి తలరాయి క్రీస్తు బ్రెన్హాము. పరిపూర్ణమైన మానవునికి తల రాయి అనగా ప్రేమ. ఒకరికి విరోధముగా ఒకరు చేసిన పాపాలను క్షమించండి. ఆ ప్రేమ పాపాలను క్షమిస్తుంది. ప్రేమ ఎవ్వరి మీద

చేదుగా ఉండదు. ప్రేమ ఎవ్వరిని తక్కువగా అంచనా వేయదు. ప్రేమ ఎవరిని గూర్చి తప్పుగా చెప్పదు. ఇంకొక్కరి మీద తప్పుగా చెప్పడము అనునది హత్యతో సమానము. కావున.. మీరు ఇంత వరకు ఎలా ఉన్నారో నాకు తెలియదు గానీ ఇక నుంచి మీరు ప్రేమతో జీవించండి.

భర్త ఏమి తప్పుచేసిన దానిని మీరు క్షమించండి.

భార్య ఏమైన తప్పుచేస్తే దానిని క్షమించండి.

తల్లిదండ్రులు తప్పుచేస్తే దానిని క్షమించండి.

పిల్లలు ఏమైన తప్పుచేస్తే వాటిని క్షమించండి.

విశ్వాసులు ఏమైన తప్పుచేస్తే దానిని క్షమించండి.

సేవకుడు ఏమైనా తప్పుచేస్తే వాటిని క్షమించండి.

232. ఇది మానవుడు చేయలేడు కానీ దేవుని కూమరులైన మీరు చేయగలుగుతారు. మనుష్యుల దగ్గర ప్రేమ లేదు. మీరు దేవుని కుమారులుగా ఉన్నారు కాబట్టి మీలో ఆ యొక్క దేవుని ప్రేమ కలదు. ఓ..సహొాదరి, సహొాదరుడా ఫలములను ఇవ్వండి... దేవునికి మహిమ కలుగును గాక! పాపులమైన మనలను క్షమించి, నాశనమైపోతున్న మనలను రక్షించి, క్రీస్తుబ్రెన్‌హాం ద్వారా మలను విమోచించి మంటికి వెళ్ళవలసిన మనలను దేవుడు పరలోకమునకు తీసుకొని వచ్చాడు. పరలోకపు తండ్రి నీకు ఇంత గొప్పకార్యము చేసినప్పుడు నీ సహొదరుడు చేసిన ఈ పాపమును నీవు క్షమించలేవా!

233. కావునా మనుష్యునిగా ఇక్కడికి వచ్చారు పరిపూర్ణ క్రీస్తుగా మర్చబడి ఇక్కడి నుండి వెళ్ళండి. సమాధానము ఎల్లప్పుడు మీతో నుండును గాక! దీనికి ముందు ఉత్తరాలు వ్రాసే సమయంలో “ప్రభువును తెలుసుకొనిన జ్ఞానము ద్వారా కృప, సమాధానము, పరిశుద్ధాత్మ యొక్క సంతోషము మీకు పెరుగును గాక” అని వ్రాసేవాడిని. కొన్ని రోజుల ముందు పరిశుద్ధ గ్రంథము చదివేటప్పుడు కృప సమాధానము మిమ్మల్ని వదలి వెళ్ళిపోకుండ ఉండును గాక! అని ఉన్నది.

234. కావున.. ఇప్పుడు అందరికి ఉత్తరాలు వ్రాసేటప్పుడు నా బంధువులకు, నా తోబుట్టువులకు వ్రాసేటప్పుడు కూడా ప్రభువు యొక్క కృప ప్రభువు యొక్క సమాధానము మిమ్మల్ని వదిలిపోకుండా ఉండును గాక! అని వ్రాస్తాను. మీలో చాలామంది దానిని చూసి యుంటారు. దేవుని యొక్క కృప, దేవుని యొక్క సమాధానము మిమ్మల్ని వదిలిపోకుండా మీరు కాపాడుకొనండి. దేవుని యొక్క కృప దేవుని యొక్క సమాధానము మానవుడిని వదిలిపోతున్న సమయము ఇది. నేను అప్పుడే ముగించాలనుకున్నాను కానీ ఇప్పుడు ప్రభువు మనలను నడిపించుచున్నాడు. నేను త్వరగా ముగించుటకు ప్రయత్నించెదను. ఆమేన్. కృప, సమాధానము మిమ్మల్ని వదిలిపోకుండా మీరు కాపాడుకొనండి. కృప, సమాధానము ఇప్పుడు మనుష్యులు పోగొట్టుకొనుచున్నారు. నా ప్రియమైన చిన్న మందా కృప, సమాధానము మిమ్మల్ని వదిలిపోకుండా కాపాడుకొనుడి.

235. సరే, ఈ రాయి నిషేధించబడినరాయి ఇది తలరాయి. మత్తయి 21:44 వచనము ఇది ఎవరి మీద పడునో వాడు తునకలైపోతాడు. ఇది ఎవరి మీద పడునో వాడు నలిపివేయబడతాడు. కావున ఈ రాయి యేసుక్రీస్తు కాదు, వారు యేసుక్రీస్తు మీద పడ్డారు కాని వారు తునకలైపోలేదు. సాతాను అన్నారు, చెంపమీద కొట్టారు, ఆయన మీద ఉమ్మి వేశారు ఆయనను మరణానికి కూడా అప్పగించారు. కానీ ప్రభువు వారిని నాశనము చేయలేదు. ఆయనను మరణానికి అప్పగించినను వారిని క్షమించమని పరలోకానికి వెళ్ళడానికి అనుమతించాడు.

అలాగయితే ఈ రాయి ఎవరు? ఈ రాతి మీద పడువాడు తునకలై పోవును కానీ అది ఎవరి మీద పడునోవాడు నలిపివేయబడును. ఇదే మానవుల ద్వారా నిషేధించబడిన ఆదరణ కర్త అయిన క్రీస్తు బ్రెన్హాము. మనుష్య కుమారునికి వ్యతిరేకంగా విరోధముగా ఏమి చేసిన పాపము క్షమించబడుతుంది. కానీ పరిశుద్ధాత్మకు విరోధముగా చేసిన పాపము క్షమించబడదు.

236. ఇక్కడ మరియు పరలోకములో కూడా క్షమించబడదు. ఆదరణ

కర్తయైన క్రీస్తుబ్రెన్హాముకు విరోధముగా చెప్పినటువంటి వాక్యానికి క్షమాపణ ఈ లోకములో లేదు, పరలోకములో కూడా లేదు. కావునా.. ఇప్పుడు ఈ రాయి ఎవరి మీద పడునో వాడు తునకలైపోతాడు. ఈ రాయి ఎవరి మీద పడుతుందో వాడు నాశనమైపోతాడు. తునకలు చేయడానికి నాశనము చేయడానికి ప్రభువు నన్ను, మిమ్ములను పంపియున్నాడు. అదే అమ్మోరీయుల మీదకి తీసుకోని వచ్చిన తీర్పు, అది యెహోషువ యొక్క సేవ.

237. కావునా ఇదంతా ఏ విధముగా జరిగింది? ఇదంతా మనము ఏ విధముగా గ్రహించాము? ఇది దానియేలుకు మరియు యెహానుకు ముద్రింపబడిన పుస్తకముగా ఉన్నది. కానీ ఇది మనకు తెరువబడియున్నది. దేవుడు పర్వతము మీద ఒక విందును సిద్ధము చేసి ఈ లోకములో ఉండే కోట్లాది కొలది జనులను పిలచెను కానీ ఎవరూ రాలేకపోయారు. మీరు నేనే వచ్చి ఆ విందును ఆరగించాము.

238. కావున సకలజనుల మీద ఉన్న ముసుగును ఈ పర్వతము మీద తీసివేస్తానని చెప్పాడు. (యెషయా 25:6-8) యూదులు ముఖము మీద ముసుగు వేసుకుని యోహోవాయే దేవుడని చెప్పుచున్నారు. క్రైస్తవులు ముఖము మీద ముసుగు వేసుకుని యేసుక్రీస్తుయే ప్రభువు అని చెప్పుచున్నారు. నాస్తికులు ముఖము మీద ముసుగు వేసుకుని దేవుడే లేడు దేవుడే లేడు అని అనుచున్నారు. ఇంకా అనేక జనులు ముస్లిం మార్గములో హిందూ మార్గములో బుద్ధుని మార్గములో వెళ్ళుచున్నారు తమ ముఖము మీద ముసుగు వేసుకుని.. హల్లేలూయా.. హల్లేలూయా..

239. దేవుడు మిమ్ములను మరణానికి తెలుసుకోలేదు. మీరు దేవుని ద్వారా తెలుసుకొనబడినవారు. మీరు పరలోకములో విశేషమైన జనులుగా ఉన్నారు. అందువలనే ఇన్ని రోజులుగా ప్రభువు మీకు ఒక తల్లి చిన్నబిడ్డకు ఎలా తినిపిస్తుందో ఆ విధంగా తినిపించి మిమ్ములను పెద్ద వారిగా చేసి, ఒక

పరిపూర్ణ మానవునిగా చేసి ఇప్పుడు క్రీస్తులుగా మార్చేసియున్నాడు. దేవుడు నీకు కృప అనుగ్రహించినట్లు మీరు కూడా మీ యొక్క సహోదరుని కృపను, సమాధానమును అనుగ్రహించండి. మీ యొక్క నచ్చినవారి యొద్దకు వెళ్ళి వారి భుజము మీద చేతులు వేసుకుని దేవుని యొక్క ప్రేమను బయలుపరచండి. ఇదే అక్కడ పేతురు ముందు ఒక గూడు వచ్చి దిగినది దానిలో అపరిశుద్ధమైన జంతువులు అనేకములు ఉన్నాయి. దేవుడు పరిశుద్ధముగా ఎంచాడు కానీ మీరు దానిని అపరిశుద్ధముగా ఎంచవద్దండి. దేవుడు మీ యొక్క పాపాలన్ని, అక్రమాలన్ని క్షమించి తన యొక్క రక్తము ద్వారా శుద్ధీకరించాడు.

240. కాబట్టి మీరు కూడా ఇంకొకరి తప్పులను, పాపాలను చూడవద్దండి. నీ యొక్క పాపానికి నీ యొక్క అక్రమానికి యేసుక్రీస్తు రక్తము ఎలా సరిపోయిందో అదే విధముగా నీ యొక్క సహోదరుడకి కూడా యేసుక్రీస్తు రక్తము అతనికి కూడా ఉన్నది. మీరు మానవ స్థితి నుండి చూడవద్దండి, మీరు క్రీస్తు అనుకుని చూడండి. ఈ రోజు లోకములో జనులు మనలను చూసి అన్యాయము చేసేవారు, అక్రమము చేసేవారు, వారు తప్పుడు దారిలో వెళ్ళేవారు, వారు తీసుకున్నటువంటి డబ్బును తిరిగి ఇవ్వలేనటువంటి వారు అని వారు మన గూర్చి చాలా హేళనగా మాట్లాడుచున్నారు.

241. కానీ దేవుడు మిమ్మల్ని చూసేటప్పుడు దేవుడు అక్కడి నుండి తన రక్తము ద్వారా చూచినప్పుడు మీ యొక్క పాపాలు మీ యొక్క అక్రమాలు మీ యొక్క తప్పులు ఆయనకు కనబడలేదు. యేసుక్రీస్తు వలె పరిశుద్ధముగా ఉన్నట్లు ఆ యేసుక్రీస్తుకు మీరు కనబడుచున్నారు. కావున.. అక్కడ సమరయ స్త్రీ చూసినపుడు వాళ్ళందరూ ఆమెను గూర్చి తప్పుగా చెప్పారు. ఆమె వేశ్య అని ఆమెను ఆ విధంగా చూశారు.

242. కానీ హృదయాన్ని చూసే దేవుడు అపరిశుద్ధ స్త్రీ లోపల దేవుడు

తాను ఉంచినటువంటి ఆ యొక్క విత్తనాన్ని చూశాడు. ఎందుకు ఆమె యొక్క అపరిశుద్ధతను ఆయన చూడలేక పోయెను. ఈ విధముగా జనులతో మాట్లాడుచున్నాడు. ఆయన చిందించబోవు తన రక్తాన్ని అంతా చూసి వాళ్ళ యొక్క పరిశుద్ధతను చూశాడు. మీరు దేవుని యొక్క విత్తనములుగా ఉన్నారు. మనము మనుషులుగా ఉన్నాము మనము పాపము చేశాము, అక్రమము చేశాము కానీ దేవుని యొక్క విత్తనము మనలో ఉన్నది. మనలో ఉన్న దేవుని యొక్క విత్తనము ఉండటము వలన మనము మరణించలేదు, నాశనం కాలేదు. మనము ఎక్కడికి తప్పుద్రోవలో తిరిగితే కూడ దేవుడు తిరిగి ఇక్కడికి పిలుచుకుని వచ్చియున్నాడు.

243. కావున నా ప్రియమైన పరలోక నివాసులారా..పరలోకపు దేవుని విత్తనములారా..పరిశుద్ధమునకు పిలువబడిన పరిశుద్ధ జనులారా..ఈ అంతిమ సమయము నందు యేసుక్రీస్తు వాక్యమును నెరవేర్చుటకు వచ్చినటువంటి నిజమైన విత్తనములారా.. దేవుని యొక్క కృప దేవుని యొక్క అనుగ్రహము చేత దేవుని యొక్క రక్తము చేత మీరు శుద్ధీకరించబడియున్నారు. కాబట్టి మీరు వెళ్ళడానికి ముందు దేవునికి పరిశుద్ధముగా జీవిస్తామని వాగ్ధానము చేసుకోండి.

244. కావునా ఓ సహోదరుడా.. ఓ సహోదరీ మీరు దేనినైనా పోగొట్టుకొనండి. ఇల్లు పోగొట్టుకుంటావా? ఇల్లు పోగొట్టుకో, ఉద్యోగం పోతుందా? ఉద్యోగం పోని, డబ్బు పోయిందా?డబ్బు పోని, స్నేహితులు వెళ్లిపోయారా? స్నేహితులు వెళ్లిపోని, కుటుంబం త్రోసివేసినదా? త్రోసివేయని ఇవ్వన్నీ నీవు తిరిగి పొందవచ్చు. మానవుడు పోగొట్టుకున్నటువంటి ఆ కృపను మరల తిరిగి పొందలేడు. కావునా నేను మిమ్ములను ప్రేమించుచున్నాను..... దేవుని యొక్క ప్రేమచేత చెప్పుచున్నాను..కృపను సమాధానాన్ని పోగొట్టు కొనవద్దండి. ఆమెన్... ఆమెన్..

245. ఆ పర్వతము మీద మన ముసుగును తొలగించియున్నాడు. ఇప్పుడు

జాతుల మీద ఉన్నటువంటి ఆ ముసుగును తొలగించబోవుచున్నాడు. దేవుడు మీ ముందు ఉన్నటువంటి ఆ ముసుగును చాలా మెల్లగా తొలగించాడు. ఏదైనా దెబ్బ తగిలిందంటే దాని మీద దూది పెట్టామంటే అది అంతా అతుక్కుని ఉంటుంది. అప్పుడు తల్లి ఏమి చేస్తుంది అంటే ఆ దూదిని మెల్లగా తీస్తుంది. దానికి నూనె రాసి నీళ్ళు పోసి మెల్లగా తీస్తుంది ఆ బిడ్డకు నొప్పి పెట్టకుండా. ఈ విధంగానే దేవుడు కొంచెం కొంచెముగా ఈ యొక్క ముసుగును తొలగించాడు. ఇకపై ఆ విధంగా ఉండదు. ఆ దూదితో పాటు ఆ గాయంతో హాస్పిటల్‌కు వెళ్లండి. అక్కడ ఉండేవాడు ఏమి చేస్తాడంటే దానిని గట్టిగా పట్టి లాగుతాడు, నీవు అయ్యో అని అరిచినా కానీ వదలడు. రక్తము వచ్చినా కూడా వదలడు. దేవుడు కూడా ఈ లోకానికి ముసుగును అలాగే తొలగించబోతున్నాడు.

246. అప్పుడు దేశాన్ని పరిపాలించు రాజు మొదలుకొని ఒక సామాన్యమైన వ్యక్తి వరకు అందరూ భయముచేత వణికి క్రీస్తు బెన్హామే ప్రభువని అంగీకరించబోవుచున్నారు. ఆయన మరణాన్ని జయముగా మ్రింగి వేయును. యేసు క్రీస్తు, ఆయన మరణాన్ని జయించాడు. ముగింపు సమయములో ఉన్నాము జాగ్రత్తగా వినండి.. యేసుక్రీస్తు మరణించెను ఆయన ప్రభువు కాబట్టి మరలా ప్రాణంతో లేచియున్నాడు.

247. కానీ ఆయన మరణాన్ని మ్రింగివేయలేదు. ఆయన ఆ కార్యము చేయలేదని కాదు. ఆయన సర్వశక్తిగల దేవుడు. అప్పుడే ఆ మరణాన్ని మ్రింగివేసియుంటే 2000 సం॥లుగా పరిశుద్ధులు మరణించియుండరు. ఎందుకు ఆయన మరణాన్ని మ్రింగివేయలేదు? ఎందుకు ఆయన తన బిడ్డలకు మరణానికి ముగింపు తీసుకొని రాలేదు? ఆయన మన యొక్క ప్రభువు, ఈ లోకానికి ఒక మానవునిగా వచ్చెను. మరణము ఒక సృష్టించబడిన మానవుని వలన కలిగినది యేసుక్రీస్తు ప్రభువు ఆయన శరీరధారుడై బయలుపరచుకున్నాడు.

248. మానవుని వలననే మరణము సంభవించింది కాబట్టి, అదే

మానవుడు ఒక అన్య జాతి విమోచకుడిగా వచ్చి ఆ మరణానికి ఒక ముగింపు తీసుకోని రావలెను. యేసుక్రీస్తు వలన  మనము రక్షింపబడి మన పాపములు కడుగబడినప్పటికీ, కాని మానవునిలో పాపము ఉంటూ వచ్చినది.

249. ఆ పాపము యొక్క మరకను తొలగించాడు కాని, మానవునిలో ఉన్నటువంటి ఆ పాపమును తొలగించలేక పోయాడు. పాపము అక్కడ తొలగించబడలేదు కాబట్టి మరణము కూడా తొలగింపబడలేకపోయినది. కాబట్టి రక్షించబడిన మానవుడు ఈ విధంగా అనెను, నేను ఏది చేయాలని అనుకుంటున్నానో దానిని చేయలేకున్నాను. ఏది చేయలేకపోతున్నానో దానినే చేస్తున్నాను అన్నాడు.

250. ఎందుకనగా యేసుక్రీస్తు రక్తము ద్వారా శుద్దీకరించబడియున్నాను ఈరోజు చేయకూడని పనిని నేను చేశాను. ఎందుకనగా మానవుని లోపల పాపము యుండినది. యేసుక్రీస్తు యొక్క రక్తము పాపమును పూర్తిగా నివారించలేదు. మానవుని లోపల పాపము నివాసముగానే యున్నది.

251. కావుననే ఈ అంతిమ సమయమునందు పాప నివారణ కొరకు దేవుడు మన వలే తల్లిదండ్రులకు పుట్టినటువంటి క్రీస్తుబ్రెన్హామును తెలుసుకుని ఆయనను కోత యొక్క ప్రథమ ఫలముగా చేసి మన యొక్క అన్యజాతి విమోచకుడిగా చేసి, ఆయన యొక్క జీవితాన్ని నలిపి, ఆయన వేటినైతే ప్రేమించెనో అన్నింటిని దేవుడు తీసుకొనెను, తండ్రిని తీసుకున్నాడు, సహోదరుని తీసుకున్నాడు, వివాహము అయిన 2సం॥లకే తన భార్యని తీసుకున్నాడు, మరుసటి రోజే తన బిడ్డ అయిన షారోను ను తీసుకున్నాడు. బయటకు వెళ్ళి తిరిగి అలసటగా వచ్చినపుడు విశ్రాంతి తీసుకోవడానికి ఆయన ఈజిచైర్  ఒకటి ఇన్‌స్టాల్‌మెంట్ లో తీసుకుని వచ్చెను. దేవుడు ఆ కుర్చీని కూడా తీసుకున్నాడు.

252. ఆయన వేటినైతే ప్రేమించాడో వాటన్నింటిని దేవుడు తీసుకున్నాడు. ఆయన అన్నింటిని పోగొట్టుకున్నాడు.  చిరుప్రాయం అంతా కన్నీటితో నిండి

ఉండెను. ఆయన భార్యను బిడ్డను కోల్పోయినపుడు ఆయన తనను తాను ఓదార్చుకోలేకపోయాడు. అప్పుడు ఆయన నాకు ఈ జీవితమే వద్దు, జీవితమే వద్దు అంటే ఏమిటంటే ఈ సేవకుడిలా వద్దు అనుకొనెను.

253. ఆయన ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. అప్పుడు అక్కడ ఉన్న కరెంట్ తీగను పట్టుకున్నాడు. వేరే వాడు పట్టుకుంటే బుడిదై పోయేవాడు. ఆ పైనుంచి క్రిందికి వచ్చాడు. ఆయన ఎలా వచ్చాడో ఆయనకే తెలీదు. ఎలాంటి దెబ్బ కూడా తగలలేదు. ఒకసారి పిస్తోల్ తీసుకుని నుదిటి మీద పెట్టుకుని కాల్చుకోవాలని ప్రయత్నించాడు కానీ, కాల్చలేకపోయాడు. ఆ పిస్తోల్ క్రింద పారేసినపుడు పేలిపోయినది. ఆయన  ఈ జీవితము వద్దు ,ఈ సేవా వద్దు అని చెప్పాడు కానీ, తండ్రి అయిన దేవుడు ఆయనను వదలలేదు.

254. సతువాచారిలో అక్కడ మటన్ కొనడానికి వెళ్లాను. అక్కడ ఒక అతను  గొర్రెను తీసికొని వచ్చాడు నరకడానికి, అక్కడ షాప్ దగ్గరకు వచ్చినపుడు ఆ సైకిల్ నుండి ఆ గొర్రెను క్రిందికి దించాడు. ఆ గొర్రె తనను చంపుట కొరకు తీసుకువెళ్ళుచున్నారని తెలుసుకునియున్నది. అది అమ్మ అమ్మ అని అరుస్తోంది, చేతులు కాళ్ళు తన్నుకుంటుంది రాను అంటూ ఉంది. ఒక చేతితో ఒక కాలు ఇంకో చేతితో రెండో కాలు పట్టుకుని లాక్కుని పోతున్నాడు. ఆయన యొక్క హృదయము కఠినముగా మారిపోయింది. అతడు చాలా క్రూరముగా ప్రవర్తించాడు.

256. దేవుడు క్రీస్తుబ్రెన్హాముకు అదే కార్యము చేశాడు. జీవితము వద్దని వెళ్ళి పోయాడు కానీ, దేవుడు వదలలేదు. దేవుడు ఆయనను బలవంతముగా పిలుచుకుని వచ్చి పరిశుద్ధమైన ప్రభువు ఒక పాపియైన మనిషి వలే ఆ కారు యాక్సిడెంట్‌లో ఎముకలన్ని చితుకబడిపోయి అనేక గాయాలతో ఆ కారులోనే పడిపోయాడు.  దేని కొరకు? నాలో ఉన్నటువంటి పాపము మీలో ఉన్నటువంటి పాపాన్ని తొలగించడానికి. తీర్పు మన మీద పడకుండా ఆయన పాప పరిహారార్ధ

బలిగా మరణించాడు. యేసుక్రీస్తు పస్కాబలి కానీ క్రీస్తుబ్రెన్‌హాం పాప పరిహారార్థ బలిగా మరణించాడు. హల్లేలూయ హల్లేలూయ హల్లేలూయ.

257. యేసుక్రీస్తు రక్తము మన యొక్క పాపము మలినములన్నింటిని తొలగించి శుద్ధీకరించింది. క్రీస్తుబ్రెన్‌హాం రక్తము మన శరీరంలో ఉన్నటువంటి పాపములన్నింటిని తొలగించి మనలను పరిశుద్ధులుగా చేసి పాపము లేకుండా చేసి యున్నాడు (సహో॥ థామస్‌తో కలిసి సంఘము అంతా హల్లేలూయ అనుచున్నారు). పాపము మన నుండి తొలగిపోయినది కాబట్టి ఆ పాపము యొక్క జీతము మరణము కాబట్టి ఆ మరణము కూడా మనలను వదిలి తొలిగిపోయినది. యేసుక్రీస్తు రక్తము వలన పాపపు మరకలు తొలగించబడినది. క్రీస్తుబ్రెన్‌హాం రక్తము ద్వారా మన తలంపులో ఉన్నటువంటి ఆ యొక్క పాపము తొలగిపోయి ఆ తలంపు పరిశుద్ధముగా మార్చబడినది.

258. కావున పాపము తొలగిపోయినది కాబట్టి మరణము కూడా తొలగిపోయినది. 2000సం॥లుగా పాపము తొలగిపోలేదు, అది సంఘములో ఉంటూ వచ్చినది. కాబట్టి సంఘము పరలోకములోనికి వెళ్ళలేక పోయినది. ప్రియులారా! ఇది ఆలోచించి ఇచ్చు సందేశము కాదు. నేను మాట్లాడటానికి శక్తి లేక బలహీనముగా ఉన్నాను. ఇపుడు నేను కళ్ళు మూసుకుని మాట్లాడిన విధంగా నేను ఎప్పుడు మాట్లాడలేదు. నేను చాలా బలహీనముగా ఉన్నాను, కాని ఎవరో నన్ను బలపరిచి నన్ను మాట్లాడేటట్లు చేస్తున్నారు హల్లేలూయ (సంఘము అందరు చెప్పుచున్నారు)

259. అది పరలోకము ఇది భూలోకము. సంఘము పెరుగుతూ వచ్చింది. అక్కడ పైన రాయబడింది. అది లవోదికయ సంఘము అది దానితో అది సమాప్తము అయిపోయినది. అది ఆకాశము వరకు వెళ్ళినది దానికి పైకి సంఘము పెరగాలంటే యేసుక్రీస్తు రక్తము సరిపోలేదు. పాపములను శుద్ధీకరించినది. మానవుని యొక్క తలంపులో పాపము ఉండినది. అక్కడ తలంపు ఉంది, ఆ

శరీరసంబంధమైన తలంపుతో ఆ పాపముతో కూడా మనము లోనికి ప్రవేశింపలేకపోయాము. కావున ఆయన పాపపరిహార్ధబలిగా అర్పించి తన కోసము మీ కోసము ఆయన అతి పరిశుద్ధ స్థలములోనికి వెళ్ళియున్నాడు.

260. యేసుక్రీస్తు రక్తము మీకు ఆ పై వరకు తీసుకుని వచ్చినది కానీ, క్రీస్తు బ్రెన్‌హామ రక్తము చిందించడము వలన క్రీస్తు బ్రెన్‌హామ మనలను పాప పరిహార్ధ బలిగా అర్పించి పరిశుద్ధము పరిశుద్ధము అనుచు పరలోకము వెళ్ళినాము.

261. కావున... ప్రియులారా... క్రీస్తుబ్రెన్‌హామ మరణమును మ్రింగి వేశాడు, మరణము మ్రింగివేయబడినది. పరిశుద్ధ గ్రంథంలో దీని గూర్చి ఒక ఛాయ ఉండాలి. కావున గోల్యాతు యొక్క కథ మీకు తెలుసు. గోల్యాతు ఒక గొప్ప రాక్షసుడిగా ఉన్నాడు. ఇశ్రాయేలీయులు అక్కడ గోల్యాతును చూసి భయపడ్డారు. వారు ఒక లోయలో ఉన్నారు. అప్పుడు వారికి మరణము సంభవించవలసి వచ్చినది.

262. అప్పుడు దేవుడు దావీదును పిలుచుకుని వచ్చాడు. మీ అందరికి ఈ కథ తెలుసు. అక్కడ గోల్యాతు సర్వాంగ కవచముతో కత్తి తీసుకుని అక్కడికి వచ్చాడు. అప్పుడు దావీదు ఏమి చేశాడంటే, అక్కడ ఉన్న నది వద్దకు వెళ్ళి అక్కడ 5 నున్నని రాళ్ళు తీసుకుని వచ్చాడు. ఎందుకు ఆ నున్నటి రాళ్ళు? అక్కడక్కడ ఉండే 5 రాళ్ళు తీసుకోవచ్చు కదా! నున్నటి రాళ్ళు. ఆ నది ఒడ్డునే ఆ నున్నటి రాళ్ళు దొరికేది. ఆ నదిలో ఆ రాళ్ళు కొట్టుకుంటూ కొట్టుకుంటూ వచ్చి అది నున్నగా తయారవుతుంది. ఆ పరిపూర్ణంగా తయారవుతుంది.

263. దావీదు కత్తితోనో ఈటెతోనో వెళ్ళి అక్కడ గోల్యాతును చంపి ఉండవచ్చు. దూరము నుండి ఒక ఈటెను విసిరి ఉంటే అది పోతుందా లేదా? కత్తి తీసి కొట్టి ఉండవచ్చు కదా దూరం నుండి, గోల్యాతు యొక్క నుదిటి మీదికి రాయిని పంపించిన దేవుడు, దావీదు వేరేది విసిరి ఉంటే కూడా అది

తగిలివుంటుంది. ఎందుకు ఆ నున్నటి రాళ్ళను తీసుకున్నాడు?

264. ఇప్పుడు జరిగే కార్యములన్నింటికి దేవుడు అక్కడ ఛాయగా చూపించాడు. ఆ రాళ్ళు తీసుకుని వచ్చి చిక్కములో పెట్టి కొట్టి ఉండవచ్చు కదా! దావీదు ఏం చేశాడు... ఆ గుండ్రని రాళ్ళు తీసుకుని ఆ చిక్కములో ఉంచి దానిని నడుముకు కట్టుకున్నాడు. ఆ గోల్యాతును చంపిన ఆ రాయి దావీదు యొక్క నడుముకు ఉన్న చిక్కములోని ఉన్నరాయి.

265. ఆ చిక్కము అనే పదానికి ఇంగ్లీషులో పౌచ్ అని రాయబడి ఉంది. ఈ దినములలో మీరు చూడవచ్చు బెల్ట్‌లో ఆ విధంగా ఉంటుంది. కావునా గోల్యాతును చంపిన ఆ రాయి దావీదు యొక్క నడుముకు ఉన్న చిక్కములో ఉన్న రాయి. అబ్రహాము వచ్చి మెల్కిసెదకు కు దశమ భాగం ఇచ్చేటప్పుడు లేవీ కూడా అబ్రహాములో ఉండి దశమ భాగం ఇచ్చాడని చెప్పబడి ఉంది. ఎందుకు? ఆ నడుము నుండి తీయబడ్డాడు.

266. అబ్రహాము కుమారుడు ఇస్సాకు, ఇస్సాకు కుమారుడు యాకోబు, యాకోబు కుమారుడు లేవి. అబ్రహాము యొక్క నడుములో నుండి వచ్చిన వారు వారందరూ. దావీదు ఒక యూదుడు, ఆ శరీరం నుండి వచ్చినటువంటి ఆ రాయి, అన్యజాతి మనుష్యుడు చిరు ప్రాయం నుండి నలిపి వేయబడి తయారయిన ఒక రాయి. చిరు ప్రాయం నుండే ఆయనను నలిపి వేసి పీల్చి పిప్పి చేయబడినట్లు చేసి ఒక నున్నని రాయిగా తయారుచేసి యున్నాడు.

267. ఆయన దావీదు యొక్క కుమారుడు. దావీదు యొక్క నడుము నుంచి బయటికి వచ్చినటువంటి అన్యజాతి మనుష్యుడు ఆ రాయి. గోల్యాతును చంపిన అతను దావీదులో నడుము నుండి తీయబడినటువంటి ఒక రాయి. ఈ విధంగా దావీదు యొక్క నడుములో కట్టబడిన చిక్కము నుండి తీయబడిన రాయి ఆ శత్రువును నిర్మూలనం చేసినది.

268. కావున దావీదు అక్కడ మరణము నుండి విడిపించబడ్డాడు.

దావీదుతో పాటు ఇశ్రాయేలీయులు కూడా మరణము నుండి విడిపించబడియున్నారు. ఆ రాయే అక్కడ యాకోబు అభిషేకించినటువంటి రాయి. ఆ రాయే ఈ అంతిమ దినములందు ఫలమిచ్చు సమయమునందు పంపబడిన కుమారుడు. ఆ రాయియే ఇల్లు కట్టు వారు నిషేధించిన రాయి. ఆ రాయియే దేవుడు తలరాయిగా మార్చియున్నారు.

269. ఆ దావీదు నడుము నుండి తీయబడిన అన్యజాతి అయిన ఆ రాయి వచ్చి శత్రువును నిర్మూలనం చేసినది. ఆ దావీదు వెనుక వచ్చిన వారిని కూడా అది మరణము నుండి కాపాడినది. (హల్లేలూయా సంఘము అనుచున్నారు) కావున ఆ నున్నటి రాయి దావీదు కుమారుడైన క్రీస్తుబ్రెన్‌హాము ను సూచించుచున్నది. అది క్రీస్తును సూచించుచున్నది. అది బయలు పాటును కూడా సూచించుచున్నది. ఇంకొక బయలుపాటును చూస్తే ఆ నున్నటి రాయి పరిపూర్ణమైనటువంటి ప్రత్యక్షత. అది పరిపూర్ణమైన దేవుని యొక్క ప్రత్యక్షత.

270. క్రీస్తుబ్రెన్‌హాము ముద్రలు విప్పుట వలన ఆ రాయి పరిపూర్ణమైన రాయి బయలుదేరి అక్కడ శత్రువును నాశనము చేసెను. కావున అక్కడ గోల్యాతు మరణించడము వలన గోల్యాతుకు మరణము సంభవించింది. అక్కడ ఇశ్రాయేలీయులు మరణము నుండి విడుదల కాబడిరి. అదే విధంగా క్రీస్తుబ్రెన్‌హాము ముద్రలు విప్పుట వలన శత్రువుకు అది మరణపు దెబ్బ, కాని మనము మరణమును జయించాము.

271. కాబట్టి నిషేధించబడిన రాయే క్రీస్తుబ్రెన్‌హాము అని తెలుసుకున్న వారికి పాపము లేదు ఎటువంటి మరణము లేదు. ఆ నున్నటి రాయి అయిన క్రీస్తుబ్రెన్‌హాము శత్రువుకు ఒక ముగింపు తీసుకునివచ్చాడు. మనము కూడా మరణమును జయించునట్లు చేశాడు. దానియేలు ప్రవక్త దినమునందు అప్పుడు నెబుకద్నెజరు అను రాజు ఉన్నాడు. ఆయనకు ఒక కల వచ్చినది, ఆ కలను గూర్చి ఎవరికి వివరించి చెప్పలేదు. ఆ కల గురించి చెప్పవలెను ఆ కల యొక్క

వివరణ కావాలెను  లేదంటే అందరిని చంపెదనని చెప్పియునానడు. ఆ బబులోనులో ఉండు శాస్త్రులందరూ ఏ సమయములోనైనా చంపేవారు రావచ్చుని. అక్కడ ఏడ్చుచూ కూర్చునియున్నారు.

272. అప్పుడు ఆ జ్ఞానులు ఉండే తలుపు తట్టబడుతుంది. అప్పుడు ఆ కుటుంబవేు కలవరపడుతుంది ఎవరు వస్తున్నారో ఎవరు తలుపు తట్టుచున్నారోఅని. ఎందుకంటే ఏ సమయములో నైనా వారిని చంపడానికి వారు రావచ్చు అని. వారు భయముతోను వణుకుతోను తలుపు తెరిచిన తర్వాత అక్కడ దానియేలు నిలబడి స్నేహితులారా! మీరు  భయపడవద్దు మీకు  సమాధానము కలుగును  గాక అన్నాడు. మీకు మరణములేదు మీరు మరణించరు. ఎందుకంటే నెబుకద్నెజరుకు వచ్చినటువంటి  ఆ కల యొక్క అర్థమును దేవుడు నాకు అనుగ్రహించియున్నాడు. కాబట్టి ఆయనకు నేను వివరించి చెప్తాను మీకు మరణము లేదు మీరు భయపడవద్దు అనెను. అప్పుడు రాజు వచ్చి దానియేలును కూడా చంపడానికి పంపించాడు.

273. కాని రాజు నొద్దకు వెళ్ళి ఆ స్వప్నము దాని అర్ధము వివరించి చెప్పగానే, అప్పుడు దానియేలు చెప్పినది రాజు వినిన వెంటనే దానియేలు ముందు సాష్టాంగ పడి ఆయనకు ధూపము వేయడానికి ఆజ్ఞాపించాడు. దానియేలు అక్కడ దాగియున్న మర్మాన్ని బయలుపరిచాడు కాబట్టి అక్కడ జరగకుంటే మరణము తొలిగిపోయింది దావీదు కూడా అక్కడ ఒక ఆరాధించు స్థలానికి తీసుకునిపోబడ్డాడు. దానియేలు అంటే దేవుని యొక్క నీతిమంతుడు అని అర్థము. క్రీస్తుబ్రెన్హాము దేవుని యొక్క నీతి మంతుడు. ఆయన ముద్రలు విప్పాడు కాని ఆయన మరణించి, మూడవ దినమున ప్రాణముతో లేపబడి ఇప్పుడు అందరికి ఆయన ఆరాధించు స్థలముగా మార్చబడియున్నాడు...

274. కావున మరణము నుండి విడుదల పొంది ఆరాధన స్థలముగా గావించబడ్డాడు. వాళ్ళ యొక్క స్నేహితులకు కూడ మరణము నుండి విడుదల

కలుగజేసియున్నాడు. కావున “క్రీస్తు బ్రెన్‌హామే రాజులకు రాజు, క్రీస్తుబ్రెన్‌హామే ప్రభువులకు ప్రభువు, క్రీస్తు బ్రెన్‌హామే ఆరాధించు స్థలము” నెబుకద్నెజరుకు ఆ యొక్క మర్మాన్ని దానియేలు చెప్పేటపుడు దాగియున్నటువంటి అన్ని (రహస్యములను) మర్మములను బయలుపరచియున్నాడు. అప్పుడు రాజు, దానియేలును అక్కడ రెండవ అధిపతిగా నియమించాడు.

275. తరువాత బెల్షస్సరు కాలములో రాత్రి సమయము నందు అక్కడ గోడమీద ఒక చేతివ్రాత కనబడినది. దానిని వ్రాయడము చూచెదరు కాని దాని యొక్క అర్థమును గ్రహించలేకపోయారు. అదే వ్రాయబడినటువంటి మర్మము. నెబుకద్నెజరు కాలములో అది దాగియున్నటువంటి ఒక మర్మము, కానీ బెల్షస్సరు రాజు కాలములో అది వ్రాయబడినటువంటి మర్మము. నెబుకద్నెజరు కాలములో ఆ దాయబడినటువంటి ఆ మర్మమును బయలుపరిచిన దానియేలే బెల్షస్సరు యొక్క కాలములో వ్రాయబడినటువంటి ఆ యొక్క మర్మమును బయలుపరచియున్నాడు.

276. అక్కడ నెబుకద్నెజరు కాలములో ఆయన దాగియున్నటువంటి ఆ మర్మమును బయలుపరిచినపుడు అక్కడ రెండవ అధిపతి స్థానమునకు వచ్చియున్నాడు. అదే బెల్షస్సరు యొక్క కాలములో ఆ వ్రాయబడిన మర్మమును బయలుపరిచినప్పుడు ఆయన మూడవ స్థానమునకు అధిపతిగా నియమించబడ్డాడు.

277. కావున, ఆ దాగియున్న మర్మాన్ని బయలుపరచినటువంటి అదే క్రీస్తు బ్రెన్‌హాము ఇప్పుడు ఈ రాత్రి సమయములో నేను మరల ఈ రహదారి గుండా వచ్చెదనని చెప్పినటువంటి క్రీస్తు బ్రెన్‌హాము ఇప్పుడు వ్రాయబడినటువంటి ఈ యొక్క మర్మమును బయలుపరచుచున్నాడు. కావున, మొదటి దానియేలు ప్రభువు, రెండవ దానియేలు ప్రభువు యొక్క క్రీస్తు. మరణమైన గోల్యాతును తొలగించినది ఆ యొక్క నున్నటి రాయి.. మరణమును తొలగించినది కూడా

నున్నటి రాయి అయిన క్రీస్తు బ్రెన్‌హామే. క్రీస్తు బ్రెన్‌హామే శత్రువుకు ముగింపును తీసుకుని వచ్చియున్నారు. క్రీస్తు బ్రెన్‌హామే మరణమును మ్రింగివేసియున్నారు.

278. ఈ రాయియే అక్కడ యాకోబు చూసిన బెతేలు అను రాయి. అదే రాయి దావీదు యొక్క నడుము నుండి వచ్చిన నున్నటి రాయి. క్రీస్తుబ్రెన్‌హామే ఈ అంతిమ సమయమునందు ద్రాక్ష కాలములనందు పంపబడినటువంటి కుమారుడు. ఇల్లు కట్టు వారు నిషేధించిన రాయి ఆ రాయే. ఆ నిషేధించిన ఆ రాయే మూలకు తల రాయిగా మార్చాడు. అదే రాయి ఇప్పుడు చేతి సహాయము లేకుండా క్రిందికి దిగి వస్తున్న ఆ బండరాయి.

279. ఈలోక రాజ్యాలన్ని ఒక ముగింపులోనికి తీసుకుని వచ్చుచున్నాడు.చేతి సహాయము లేకుండా తీయబడిన ఆ పెద్ద రాయి క్రీస్తుబ్రెన్‌హాము.. నేను ముగించుచున్నాను, క్రొత్త నిబంధన గ్రంథములో 1కోరింథి 15:51 కడబూర, క్షయమైనది అక్షయతను ధరించుకుంటుంది. మర్త్యమైనది అమర్త్యతను ధరించుకుంటుంది. దాని తరువాత దేవుని బూర, అప్పుడు మరణించిన మరణించిన పరిశుద్ధులు జీవించియున్న పరిశుద్ధులకు కనబడెదరు.

280. అప్పుడు మరణించిన పరిశుద్ధులు ప్రాణముతో లేపబడతారు. వారు మరియు సజీవులు కూడ కలిసి వారిద్దరు పరలోకమునకు వెళ్ళిపోయెదరు. కాబట్టి దేవుని బూర వచ్చి ఆఖరి బూర. కడబూర వచ్చి ఏడవ దూత బూర ఎందుకు? ఏడవ దూత ఆఖరి దూత. కాబట్టి ఏడవ దూత బూర వచ్చి కడబూర, ఏడవ దూత బూర ఊదినపుడు దేవుని మర్మము సమాప్తమైపోయినది. కాబట్టి సమయము కూడ ముగించబడినది. ఏడవ దూత అక్కడ బూర ఊదినప్పుడు ఈ లోక రాజ్యము ప్రభువు రాజ్యముగాను ఆయన క్రీస్తు రాజ్యముగాను మార్చబడినది.

281. కాబట్టి ఈ నాలుగు బూరలు ఒకే సమయములో ధ్వనించబడుచున్నవి. పాత నిబంధనలో ఉన్న బూరలన్ని ఈ కొత్త నిబంధనకు ఛాయగా ఉన్నవి. ఆ

జూబిలి బూర కూడా జనులందరినీ ఒకటిగా చేర్చుటకు ఊదబడిన ఆ బూర, యుద్ధ సమయము నందు ఊదినటువంటి బూర, ఆ విజయము యొక్క బూర, గిద్యోను కాలమందు దేవుని యొక్క ఖడ్గమే గిద్యోను యొక్క ఖడ్గము అని చెప్పి వారు ఊదినటువంటి ఆ బూర, ఈ బూరలన్నీ ఈ కడబూరకు ఛాయగాను నీడ గాను ఉన్నవి. కావున కడబూరయే జూబిలి బూర తు... తు... తు... (సహో.థామస్ బూర వలే ఊదుచున్నారు)

282. బూర ముగించబడినది అన్ని సమాప్తమైనవి. నా యొక్క సేవ ముగించబడినది. ఈ కూటము కూడ దీనితో ముగించబడుచున్నది అందువలన ఈ రోజు మిమ్ములను చాలా సేపు కూర్చొనబెట్టియున్నాను. శరీర ప్రకారముగా ఏవిధమైన కష్టము మీకు ఏర్పడినా కూడా దయచేసి నన్ను క్షమించండి. ప్రభువు మిమ్ములు ఆశీర్వదించును గాక!! ఇంతసేపు ఏమి ఆహారము తీసుకొననప్పటికి, ఈ కూటమి నుంచి వదిలి మీరు వెళ్ళిపోవుటకు ముందు ఇవన్నియు తొలగిపోవలెనని క్రీస్తు బ్రెన్‌హాము నామమున ఆజ్ఞాపించుచున్నాను. ఆశీర్వదించబడిన వారుగా, నూతనమైన ఆశీర్వాదముతో, నూతనమైన బలముతో నూతనమైన ఉత్సాహముతో, నిశ్చయముగా మీరు ఇక్కడి నుండి వెళ్ళెదరు...ఎందుకు?